PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 45 సంచిక : 57 | విజయవాడ, శనివారం 27 సెప్టెంబర్ 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Saturday 27 September 2025 | Rs



లేహ్ ఉద్యమ నాయకుడు

వాంగ్‌చుక్ అరెస్ట్

7

ఆ చేదు జ్ఞాపకాలను

చెరిపేస్తాం

- ట్రోఫీ ఆవిష్కరణలో కెప్టెన్ హర్మన్
- 30నుంచి ఐసిసి మహిళల వన్డే ప్రపంచకప్

8

రాష్ట్రంలో

లాజిస్టిక్స్ యూనివర్సిటీ

- నియోజకవర్గాల అభివృద్ధిపై ఎమ్మెల్యేలు దృష్టి సారించాలి
- అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు



ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో లాజిస్టిక్స్ యూనివర్సిటీని ఏర్పాటుచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. లాజిస్టిక్స్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను కేటాయించేందుకు కేంద్రం అంగీకరించిందన్నారు. లాజిస్టిక్స్, పరిశ్రమలు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై శుక్రవారం శాసనసభలో జరిగిన చర్చలో సిఎం మాట్లాడారు. లాజిస్టిక్స్ కల్పనతో ఆర్థికాభివృద్ధి జరుగుతుందని వస్తు రవాణా, ప్రయాణికుల రవాణా వంటి వాటిని మరింత అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. పోర్టులు, ఎయిర్‌పోర్టులు, రహదారి మార్గాలు, రైల్వే రంగాలను విస్తృతం చేయాల్సి ఉందన్నారు. దేశంలో లాజిస్టిక్స్ వ్యయం రూ.24.01 లక్షలు కోట్లుగా ఉందని, జిడిపిలో లాజిస్టిక్స్ వాటా 7.97 శాతంగా ఉందని సిఎం వెల్లడించారు. రవాణా రంగంలో రహదారి ద్వారా జరిగే రవాణా 41 శాతం మేర వాటా కలిగి ఉందన్నారు. వస్తు రవాణా తూర్పు కోస్తా తీరంలోనే మన రాష్ట్రం కీలకంగా మారిందని, లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ ఎకో సిస్టమ్స్‌లో రైలు, రోడ్డు, జలరవాణాతోపాటు పైప్‌లైన్ మార్గం కూడా కీలకంగా మారిందన్నారు. మల్టీ మోడల్ ట్రాన్స్‌పోర్టు సిస్టమ్ ద్వారా కార్గో రవాణా చేస్తే వ్యయం తగ్గుతుందని ఆయన తెలిపారు. లాజిస్టిక్స్ ఎకో సిస్టమ్‌లో మౌలిక సదుపాయాలే ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని, ఇందుకోసం బ్లూప్రింట్ తయారుచేసి వ్యయం తగ్గించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు సిఎం పేర్కొన్నారు. లాజిస్టిక్స్ అంశంలో మెర్స్ అండ్ మార్క్స్ సంస్థ రాష్ట్రానికి సహకారం అందించేందుకు ముందుకొచ్చిందన్నారు. ప్రస్తుతం 3 లక్షల మంది ఎలాంటి శిక్షణ లేకుండానే లాజిస్టిక్స్ రంగంలో పనిచేస్తున్నారన్నారు.

15 నెలల కూటమి పాలనలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో కలిపి మొత్తం 4,71,574 మందికి ఉద్యోగాలు కల్పించామని సిఎం చంద్రబాబు శాసనసభ వేదికగా వెల్లడించారు. మెగా డిఎస్‌సి ద్వారా 15,941, వివిధ ప్రభుత్వ విభాగాల్లో 9,093, పోలీస్ శాఖలో 6,100, స్కిల్ డెవలప్‌మెంట్, జాబ్ మేళాల ద్వారా 92,149, వర్క్ ఫ్రమ్ హోమ్ ద్వారా 5,500 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు సిఎం తెలిపారు. ప్రైవేటు రంగంలో పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, టూరిజం, ఐటి, ఎంఎస్‌ఎంఇలు, పునరుత్పాదక విద్యుత్ రంగాల్లో కలిపి 3.48 లక్షల ఉద్యోగావకాశాలు కల్పించినట్లు సిఎం తెలిపారు. ఉద్యోగుల వివరాలన్నింటినీ త్వరలో పోర్టల్ ద్వారా కూడా వెల్లడిస్తామన్నారు.

విశాఖలో ఏవియేషన్ యూనివర్సిటీ

విశాఖపట్నంలో ఏవియేషన్ రంగంలోనూ ఒక యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని తాము భావిస్తున్నట్లు సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఏరోస్పేస్, డిఫెన్స్, ఆటోమొబైల్, ఎనర్జీ, ఆగ్రో ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్, ఐటి మిగతా 7లో

డిఎస్‌సిపై అభ్యంతరాలు

- 25లోగా తెలపాలన్న విద్యాశాఖ
- అభ్యర్థుల్లో ఆందోళన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మెగా డిఎస్‌సి-2025పై రాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరాలను ఆహ్వానించింది. నియామక పత్రాలు అందించిన తరువాత అభ్యంతరాలు కోరడం చర్చనీయాంశంగా మారింది. 16,347 ఉపాధ్యాయ పోస్టులకు పాఠశాల విద్యాశాఖ 15,941 మందిని ఎంపిక చేసిన విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు అభ్యంతరాలను పిలవడంతో అభ్యర్థుల్లో ఆందోళన నెలకొంది. డిఎస్‌సి పరీక్షల అనంతరం చేపట్టిన ప్రక్రియ అంతా గందరగోళంగా సాగింది. కేవలం మెరిట్ జాబితా ప్రకారం మాత్రమే సెలక్షన్ జాబితాను పాఠశాల విద్యాశాఖ ప్రకటించింది. చివరి జాబితాపై కనీసం అభ్యంతరాలను కూడా స్వీకరించలేదు. ఈ నేపథ్యంలో కొంతమంది అభ్యర్థులు కోర్టును ఆశ్రయించేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ఈ నెల 15న విడుదల చేసిన తుది ఎంపిక జాబితాపై అభ్యంతరాలను పరిష్కరించేందుకు జిల్లా, జోన్, రాష్ట్ర స్థాయిల్లో గ్రీవెన్స్ రీడ్రెసల్ కమిటీలు ఏర్పాటు చేశామని డిఎస్‌సి కన్వీనర్ ఎంవి కృష్ణారెడ్డి శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. జోనల్ కమిటీ నిర్ణయం సంతృప్తి చెందకపోతే రాష్ట్ర కమిటీకి వెళ్లాలని, అక్కడి నుంచి ఫైనల్ అప్పీలేట్ అథారిటీ (పాఠశాల విద్య సంచాలకులు) వద్ద అర్జీ పెట్టుకోవచ్చునని మిగతా 7లో

ఫార్మాపై పిడుగు

- బ్రాండెడ్ ఔషధాలపై వంద శాతం సుంకాలు
- అక్టోబర్ 1 నుంచి వర్తింపు
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్

న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సుంకాలతో విరుచుపడ్డారు. ఫార్మా డ్రగ్ దిగుమతులపై వంద శాతం టారిఫ్‌లు విధించి, ఆ పరిశ్రమను అనిశ్చితిలోకి నెట్టేశారు. గృహోపకరణాలు, ట్రక్కుల పైనా వేర్వేరు సుంకాలు వేశారు. పెంచిన టారిఫ్‌లు అక్టోబర్ 1 నుంచి అమలులోకి రానున్నాయి. "ఫార్మాస్యూటికల్ డ్రగ్స్‌పై వంద శాతం దిగుమతి సుంకాలు విధిస్తున్నాం. యుఎస్‌లో ప్లాంట్లను ఏర్పాటు చేసే కంపెనీలపై ఈ సుంకాలు ఉండవు. దీనినుంచి ఏ ఒక్కరికీ మినహాయింపు ఉండదు" అని తన ట్రూత్ సోషల్‌లో ట్రంప్ పోస్ట్ చేశారు.

జనరిక్ ఔషధాలపై టారిఫ్ విధిస్తే భారత్‌కు నష్టమే!

ట్రంప్ తాజా నిర్ణయం బ్రాండెడ్ ఔషధాలు, పేటెంట్ పొందిన ఔషధ ఉత్పత్తిపై తీవ్ర ప్రభావాన్ని చూపెడుతుంది. "భారత్ జనరిక్ ఔషధాల ఎగుమతిదారుగా ఉన్నది. కాబట్టి ట్రంప్ నిర్ణయం వెంటనే ప్రభావం చూపే అవకాశం లేదు. ఈ ప్రకటన ఔషధ స్టాక్‌లపై సెంటిమెంట్ ప్రభావాన్ని చూపవచ్చు. భవిష్యత్‌లో ట్రంప్ టారిఫ్ చర్యలు జనరిక్ ఔషధాలకూ విస్తరించే ప్రమాదం ఉన్నది. అదే జరిగితే.. అది మరింత గణనీయమైన ప్రభావాన్ని చూపవచ్చు" అని జియోజిత్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజిస్ట్ డాక్టర్ వికె విజయకుమార్ తెలిపారు. ఈ సుంకాలు ఎలా అమలు చేస్తారన్న విషయంలో మరింత స్పష్టత వచ్చేవరకు దాని ప్రభావాన్ని అంచనా వేయలేమని వెల్త్‌మిల్స్ సెక్యూరిటీస్‌లో ఈక్విటీ స్ట్రాటజీ డైరెక్టర్ క్రాంతి బత్తి అన్నారు. 2024 ఆర్థిక సంవత్సరంలో భారతదేశం 27.9 బిలియన్ డాలర్ల విలువైన ఫార్మా ఎగుమతుల్లో 31శాతం లేదా 8.7 బిలియన్ డాలర్లు (సుమారు రూ.77,138 కోట్లు) అమెరికాకు వెళ్లాయని ఫార్మాస్యూటికల్స్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అనే పరిశ్రమల సంస్థ పేర్కొన్నది. నివేదికల ప్రకారం.. అమెరికాలో వినియోగించే జనరిక్ ఔషధాలలో 45 శాతం, బయోసిమిలర్‌లలో 15శాతం భారత్ సరఫరా చేస్తోంది. డాక్టర్ రెడ్డీస్, అరబిందో ఫార్మా, జైడస్ లైఫ్‌సైన్సెస్, సన్ ఫార్మా, గ్లాండ్ ఫార్మా వంటి సంస్థలు తమ ఆదాయంలో 30 - 50శాతం వరకు అమెరికన్ మార్కెట్ నుంచి వస్తున్నట్లు సమాచారం.

ఎదుర్కొనేందుకు వ్యూహాలు : ఐపిఎ

ట్రంప్ విధించిన సుంకాల ప్రభావం భారత ఔషధ కంపెనీలపై పెద్దగా ఉండబోదని, జనరిక్ మెడిసిన్‌ను మాత్రమే ఎగుమతి చేస్తుండటమే ఇందుకు కారణమని ఇండియన్ ఫార్మాస్యూటికల్ అలయన్స్ (ఐపిఎ) అభిప్రాయపడింది. తక్కువ ధరలో నాణ్యమైన ఔషధాలను భారత ఫార్మా కంపెనీలు కొన్నేళ్లుగా విదేశాలకు ఎగుమతి చేస్తున్నాయని ఫార్మాసిల్ ఛైర్మన్ నమిత్ జోషి పేర్కొన్నారు. అమెరికాకు అవసరమయ్యే 47 శాతం ఔషధ అవసరాలను భారత కంపెనీలే తీరుస్తున్నాయని, ఇప్పటికే అవి అమెరికాలో తయారీ, రీప్యాకింగ్ యూనిట్లు నెలకొల్పాయని చెప్పారు. ప్రతికూల పరిస్థితులకు అనుగుణంగా వ్యూహాలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. విధాన నిర్ణయాల్లో మార్పులు జరిగితే ఆ తీవ్రత తగ్గించుకునేందుకు సన్నద్ధత అవసరమని అభిప్రాయపడ్డారు.

అమెరికాలో రెట్టింపు కానున్న ఔషధ ధరలు

సుంకాల పెంపుతో అమెరికన్ దిగుమతిదారులు, వినియోగదారులకు బ్రాండెడ్ ఔషధ ఉత్పత్తుల ధరలు రెట్టింపు కానున్నాయి. కొత్త సుంకాలు వాణిజ్య భాగస్వాములపై విధించిన జాతీయ సుంకాలకు అదనంగా వర్తింపజేస్తారా లేదా అన్నది ట్రంప్ వివరించలేదు.

వీటి పైనా సుంకాలు

ఫార్మా డ్రగ్స్‌తోపాటు గృహోపకరణాల పైనా ట్రంప్ టారిఫ్‌లు విధించారు.కిచెన్ క్యాబినెట్, బాత్‌రూమ్ పరికరాలపై 50 శాతం, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నీచర్‌పై 30 శాతం, భారీ ట్రక్కులపై 25 శాతం సుంకాలు పెంచారు.

స్తంభించిన మండలి

- ఛైర్మన్‌కు అవమానం జరిగిందని వైసిపి నిరసన
- పలుమార్లు సభ వాయిదా

బొత్స సత్యనారాయణ | మోషేన్ రాజు | అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

శాసనమండలి ఛైర్మన్ మోషేన్ రాజును ప్రభుత్వ ముఖ్యమైన కార్యక్రమాలకు పిలవకుండా అవమానపరుస్తున్నారంటూ శుక్రవారం మండలిలో వైసిపి సభ్యులు ఆందోళన నిర్వహించారు. అసెంబ్లీ ప్రాంగణంలో రెండు రోజుల క్రితం కొత్త భవనం ప్రారంభోత్సవానికి మండలి ఛైర్మన్‌ను ఆహ్వానించలేదని, శిలాఫలకం, ఆహ్వానపత్రంలో మోషేన్ రాజు పేరు లేదని మండలిలో ప్రతిపక్ష నాయకులు బొత్స సత్యనారాయణ తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఇటీవల తిరుపతిలో జరిగిన మహిళా పార్లమెంటరీ సదస్సుకు కూడా మండలి ఛైర్మన్‌ను ఆహ్వానించలేదన్నారు. ఆహ్వానపత్రంలో ఆయన పేరు కూడా లేదన్నారు. సిఎం చంద్రబాబు శాసనమండలికి వచ్చి జరిగిన పరిణామాలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆహ్వాన పత్రికలో మోషేన్ రాజు పేరు లేకపోవడానికి ముఖ్యమంత్రికి ఎలాంటి సంబంధం లేదని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. తాను శాసనసభ సెక్రటరీ జనరల్‌ను సంప్రదించగా మిమ్మల్ని (ఛైర్మన్) పిలిస్తే మీకు రావడం కుదరదని చెప్పినట్టు చెప్పారని మంత్రి... ఛైర్మన్‌కు వివరించారు. అయితే ఇందుకు ఛైర్మన్ మోషేన్ రాజు అభ్యంతరం వ్యక్తం చేశారు. 'ఇది చాలా తప్పు.. నన్ను ఎవరూ పిలవలేదు' అని ఛైర్మన్ పేర్కొన్నారు. సిఎం వచ్చి సమాధానం చెప్పాలని వైసిపి సభ్యులు డిమాండ్ చేశారు. సిఎం క్షమాపణలు చెప్పాలని వారు నినాదాలు చేశారు. దాదాపు మూడు గంటలపాటు ఈ అంశంపై సభ స్తంభించింది. శుక్రవారం టీ విరామం తరువాత సభ ప్రారంభం కాగానే ఈ అంశాన్ని వైసిపి సభ్యులు ప్రస్తావించారు. వెంటనే సభను 10 నిమిషాలు వాయిదా వేశారు. ఛైర్మన్ తన ఛాంబర్‌లోకి వెళ్లిపోయారు. తరువాత టిడిపి సభ్యులను మంత్రి నారా లోకేష్ టిడిపి శాసనపక్షం కార్యాలయంలోకి పిలిచి చర్చించారు. బొత్సతో సహా వైసిపి సభ్యులు దాదాపు గంట సేపు సభలో ఉండిపోయారు. తిరిగి గంట తరువాత సభ ప్రారంభం కాగా, వైసిపి సభ్యులు నేలపై బైఠాయించి ఎంత రాత్రయినా ఇక్కడే ఉంటామని, సిఎం వచ్చి సమాధానం చెప్పాలని ఆందోళన చేశారు. ప్రభుత్వం నుంచి వివరణ ఏమైనా ఉందా అని మంత్రి అచ్చెన్నాయుడును ఛైర్మన్ ప్రశ్నించగా ఆయన ఏమీ మాట్లాడకుండా ఏమీ లేదని చేయి ఊపడం కన్పించింది. మంత్రుల నుంచి వివరణ ఏమీ రాకపోవడంతో వైసిపి సభ్యుల ఆందోళన మధ్య వ్యవసాయంపై లఘు చర్చను, సభను శనివారం ఉదయం 10 గంటలకు వాయిదా వేస్తున్నట్లు ఛైర్మన్ మోషేన్ రాజు ప్రకటించారు. దీంతో అక్కడ్నుంచి వైసిపి సభ్యులు కూడా వెళ్లిపోయారు.

తిరుపతి ప్రసాదం వివాదంలో హైకోర్టు ఉత్తర్వులపై స్టే

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

తిరుమల తిరుపతి దేవస్థానంలో 'ప్రసాదం' తయారీకి 'కల్తీ నెయ్యి' వినియోగించారనే వివాదంపై దర్యాప్తులో సిబిఐ.. సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘించిందని పేర్కొంటూ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు శుక్రవారం సస్పెండ్ చేసింది. సిట్‌లో లేని అధికారి విచారణలో పాల్గొనడంపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీన్ని విచారించిన హైకోర్టు సిబిఐ డైరెక్టరు నేతృత్వంలో సిట్‌ను తప్పుపడుతూ ఉత్తర్వులిచ్చింది. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సిబిఐ సవాల్ చేసింది. ఈ పిటిషన్‌ను శుక్రవారం ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ నేతృత్వంలోని ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం విచారించింది. సిబిఐ డైరెక్టరుపై చర్య తీసుకుంటూ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కె వినోద్ చంద్రన్, ఎన్‌వి అంజరియాతో కూడిన ధర్మాసనం ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేసింది. 'మొత్తం దర్యాప్తును సిబిఐ డైరెక్టరు పర్యవేక్షిస్తున్నప్పుడు, సిట్ దర్యాప్తును మరొక అధికారికి అప్పగించడంలో తప్పు లేదని సుప్రీంకోర్టు పేర్కొంది. సిట్ ఒక నిర్దిష్ట అధికారిని నియమించాలనుకుంటే, దానిలో తప్పు ఏమిటి' అని ధర్మాసనం ప్రశ్నించింది. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సిబిఐ డైరెక్టరు, సిట్‌తో సమావేశం నిర్వహించి పరిస్థితిని సమీక్షించారని పేర్కొన్నారు. అనంతరం ప్రతివాదులు తమ కౌంటర్ దాఖలు చేయాలని ధర్మాసనం సూచించింది.

కన్వెన్షన్‌లో మాట్లాడుతున్న ఐషీ ఘోష్, వేదికపై పావని, పల్లవి తదితరులు

ప్రయివేటీకరణతో పేదలకు అందని విద్య

- ఎస్‌ఎఫ్‌ఐ ఆలిండియా సహాయ కార్యదర్శి ఐషీ ఘోష్
- భీమవరంలో రాష్ట్ర విద్యార్థినుల కన్వెన్షన్

ప్రజాశక్తి - భీమవరం (పశ్చిమగోదావరి)

ప్రయివేటీకరణతో పేద విద్యార్థులకు అందని ద్రాక్షలా విద్య మారిందని ఎస్‌ఎఫ్‌ఐ ఆలిండియా సహాయ కార్యదర్శి ఐషీ ఘోష్ అన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జరగనున్న రాష్ట్ర విద్యార్థినుల కన్వెన్షన్ పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని అంబేద్కర్ భవన్‌లో శుక్రవారం ప్రారంభమైంది. కన్వెన్షన్ ప్రారంభ సూచికగా ఎస్‌ఎఫ్‌ఐ పతాకాన్ని రాష్ట్ర సహాయ కార్యదర్శి పల్లవి ఆవిష్కరించారు. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ గర్ల్స్ కన్వీనర్ పావని అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి ఐషీ ఘోష్ మాట్లాడుతూ... విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని విమర్శించారు. నూతన విద్యా విధానం ఫలితంగా లక్షలాది మంది విద్యార్థినులు విద్యకు దూరమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలపై దాడులు, వివక్ష, అత్యాచారాలకు వ్యతిరేకంగా విద్యార్థినులు పోరాడాలని పిలుపునిచ్చారు. విద్యారంగంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలు పెను ప్రమాదాన్ని చూపుతున్నాయని, ప్రధానంగా మిగతా 7లో

'సోషల్ మీడియా పోస్టు' ఆధారంగా

పోలీసుల తప్పుపై తప్పు



- సిబిఐ దర్యాప్తునకు హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి

సోషల్ మీడియా పోస్టుల ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేయడాన్ని సవాల్ చేసిన పిటిషన్‌లో సిబిఐ దర్యాప్తునకు హైకోర్టు ఆదేశించింది. సోషల్ మీడియా యాక్టివిస్ట్ సౌందరరెడ్డి అరెస్టు అక్రమమనేందుకు ప్రాథమిక ఆధారాలున్నాయని చెప్పింది. గంజాయి కేసులో సౌందరరెడ్డిని పోలీసులు ఇరికించారని పేర్కొంది. పోలీసులు తమ తప్పును కప్పిపుచ్చుకునే క్రమంలో మరో తప్పు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారెంట్ లేకుండా అరెస్టు చేశారని ఆక్షేపించింది. సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్‌ను అమలు చేయలేదని తప్పుపట్టింది. అందుకే ఈ వ్యవహారంపై దర్యాప్తు చేయాలని సిబిఐకి ఆదేశాలు జారీ చేస్తున్నట్లు ప్రకటించింది. సౌందరరెడ్డిని ఈ నెల 22వ తేదీ రాత్రి 8:30 గంటల సమయంలో అరెస్టు చేశామని రిమాండ్ రిపోర్టులో ఉందని, అదే రిపోర్టులో 7:30 గంటలకు మధ్యవర్తుల నివేదిక సిద్ధం చేశామని ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. రెడ్డి ఫోన్ తాడేపల్లి ప్రాంతంలో సాయంత్రం 6:21 గంటలకు స్విచ్ఛాఫ్ అయినట్లుగా ఫోన్ కంపెనీ చెప్పిందని తెలిపింది. అంటే అప్పటికే రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారని అర్థమవుతోందని హైకోర్టు పేర్కొంది. అదేరోజు రాత్రి 7 గంటలకు ఆయన భార్య లక్ష్మీప్రసన్న తాడేపల్లి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి చేసిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేయకుండా జనరల్ డైరీలో రికార్డు చేశారని కూడా గుర్తించింది. సౌందరరెడ్డి స్వేచ్ఛకు విఘాతం కలిగించారని, పోలీసులు విశ్వసనీయతపై తమకు ప్రాథమిక అనుమానాలున్నాయని చెప్పింది. కావున ఈ కేసును సిబిఐతో దర్యాప్తు చేయించడం సముచితమని చెప్పింది.

ఇందులో ఎపి సిబిఐ విభాగాధిపతిని ప్రతివాదిగా చేర్చుతున్నట్లు ప్రకటించింది. దీనిపై దర్యాప్తు జరిపి ప్రాథమిక నివేదిక సమర్పించాలని సిబిఐని ఆదేశించింది. సిబిఐ నుంచి ప్రాథమిక నివేదిక ఇచ్చేంత వరకు సౌందరరెడ్డిని మెజిస్ట్రేట్ ఎదుట హాజరీని నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. విచారణను అక్టోబరు 13కు వాయిదా వేసింది. తన భర్త సౌందరరెడ్డిని పోలీసులు అక్రమంగా నిర్బంధించారంటూ కుంచాల లక్ష్మీప్రసన్న వేసిన హెబియస్ కార్పస్ పిటిషన్‌పై జస్టిస్ రఘునందన్‌రావు ఈ ఉత్తర్వులను జారీ చేశారు.

నేటి నుంచి బిఎస్‌ఎన్‌ఎల్ 4జి సేవలు

- విజయవాడలో పిఎంతో సిఎం వీడియో కాన్ఫరెన్సు ద్వారా ప్రారంభం

3

ఏజెన్సీలో నేవీ ఆయుధ డిపో వద్దు

- ఎంపి, ఎమ్మెల్యే, అధికార పార్టీ నేతల దిష్టిబొమ్మలు దహనం

3

భగ్గుమన్న ఎయు విద్యార్థులు

3

- సమస్యలపై విసి ఛాంబర్ ముట్టడి
- పరిష్కారానికి త్రిసభ్య కమిటీ ఏర్పాటుకు ప్రభుత్వం హామీ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ప్రజాప్రయోజన ప్రకటన

ఆహార పరిరక్షణ, ప్రమాణాల అమలు విభాగం

fssai

Eat Right India

బెల్లం తయారీలో హైడ్రోస్‌ను అధిక మోతాదులో వాడే వారికి చట్టపరమైన హెచ్చరిక

కమర్షియల్‌గా కృత్రిమ రంగులతో బెల్లం తయారుచేసే వారిలో కొందరు బెల్లం బంగారం రంగు రావడానికి హైడ్రోస్, రంగులను అధిక మోతాదులో వాడుతున్నారు. కొంతమంది బెల్లం తయారీలో పంచదారను కలిపి తయారు చేస్తున్నారు.

ఇలా చేయడం చట్టరీత్యా నేరం

నియమాలు పాటించకుండా ఆహార పదార్థాలు తయారు చేసిన వారికి ఆహార పరిరక్షణ, ప్రమాణాల చట్టం-2006, సెక్షన్ 59 ప్రకారం మూడేళ్ళ వరకు కఠిన కారాగార శిక్ష, రూ. లక్ష వరకు జరిమానా విధిస్తారు. యావత్తు బెల్లం తయారీదారులు, రైతులు, కమీషన్ ఏజెంట్‌లు, అమ్మకందారులు, నిల్వదారులు, రవాణాదారులు అంతా తప్పనిసరిగా ఫుడ్ లైసెన్స్‌లు పొందాలి. లేని పక్షంలో ఆహార పరిరక్షణ ప్రమాణాల చట్టం-2006, సెక్షన్ 63 ప్రకారం రూ.10 లక్షల వరకు జరిమానా విధిస్తారు

సలహాలు, ఫిర్యాదుల కోసం సంప్రదించండి

సంచాలకులు 08645 241 0295

జాయింట్ ఫుడ్ కంట్రోలర్ 94403 79755

జారీ చేసినవారు : ఆహారభద్రత కమీషనర్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

కోనసీమలో భూమి కుంగుతోంది

- అమృత్ పథకంలో పనులు ఎప్పుడు చేపడతారు
- 60 పంచాయతీల్లో 100 మంది డయాలసిస్ పేషెంట్లు
- తణుకులో మంచినీటి సమస్య
- అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో సభ్యులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్యాస్ తవ్వకం వల్ల కోనసీమ జిల్లాల్లో భూమి కుంగుతోందనే అనుమానాలు వున్నాయని, డ్రెయిన్లు సముద్రంలో కలవడం లేదని, రాజోలు నియోజకవర్గంలో 60 పంచాయతీల పరిధిలో 100 మంది డయాలసిస్ పేషెంట్లు ఉన్నారని జనసేన ఎమ్మెల్యే వరప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఏడోరోజు అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ప్రశ్నోత్తరాల్లో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధానాలిచ్చిన అనంతరం పలు వివరాలను సభ్యులు సభలో ప్రస్తావించారు. ఎమ్మెల్యే వరప్రసాద్ మాట్లాడుతూ.. రాజోలులో 60 గ్రామ పంచాయతీల్లో మంచినీరు లేదని, పంటలు లేవని, కొబ్బరి చెట్లు చచ్చిపోయాయని, 100 మంది డయాలసిస్ పేషెంట్లు ఉన్నారని అన్నారు. ఇదంతా ఒఎన్‌జిసి, గెయిల్ గ్యాస్ తవ్వకం వల్ల జరుగుతున్నాయని అన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టిపెట్టాలని, గ్యాస్ తవ్వకాలపై ఒక పాలసీ తయారుచేసి సూచన చేయాలని కోరారు. భూమి కుంగుతోందనే అంశంపై సాంకేతిక అధ్యయనం ఏమైనా చేశారా? లేనిపక్షంలో అధ్యయనం కోసం ఒక నిర్ణయం తీసుకోవాలని అన్నారు. పి.గన్నవరం జనసేన ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ.. గెయిల్, ఒఎన్‌జిసి గ్యాస్ లీకేజీ వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ కంపెనీల వల్ల స్థానిక ప్రజలకు ఎటువంటి ఉపయోగమూ లేదని, ప్రమాదాల్లో మాత్రం చనిపోతున్నారని అన్నారు. 2014లో గ్యాస్ ప్రమాదంలో చనిపోయిన కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇస్తామని గెయిల్ ప్రకటించిందని, ఇప్పటి వరకూ ఉద్యోగ అవకాశాలు ఇవ్వలేదని తెలిపారు. అలాగే స్థానికులకు ఉద్యోగాలివ్వాలని కోరారు. దీనిపై మంత్రి బిసి జనార్ధనరెడ్డి మాట్లాడుతూ.. పి.గన్నవరంలో తాటిపాక ఏడుగురు ఉద్యోగులుంటే

వారిలో ఆరుగురు రాష్ట్రానికి చెందిన వారేనన్నారు. కోనసీమ తాటిపాకలో 67 మంది అవుట్‌సోర్సింగ్ కార్మికులు ఉన్నారని, వారందరూ రాష్ట్రానికి చెందినవారేనని, స్థానికులకే ఉద్యోగాలు ఇస్తున్నారని పేర్కొన్నారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ.. గుంటూరు పట్టణంలో 18 గ్రామాలు కలిపారని, వాటిల్లో సదుపాయాల కల్పన లేదని వివరించారు. మంచినీరు సదుపాయం కల్పించాల్సి ఉందని చెప్పారు. ఇక్కడ సదుపాయాల కోసం అమృత్ ఫేజ్-1 కింద రూ.22 కోట్లు, ఫేజ్-2 కింద రూ.33 కోట్లు మొత్తం రూ.55 కోట్లతో ప్రాజెక్టు ప్రారంభించామని వివరించారు. దీనిపై మంత్రి నారాయణ మాట్లాడుతూ.. అమృత్‌లో రూ.33.50 కోట్లతో పనులు చేపడతామని అన్నారు. డిసెంబర్ 31 లోపల పూర్తి చేస్తామని చెప్పారు. తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ.. తణుకులో వేసవిలో మంచినీటి సమస్య ఉందని, అమృత్‌లో భాగంగా గోదావరి గ్రిడ్‌లో పనులు చేపట్టేందుకు రూ.118 కోట్లకు అనుమతి వచ్చిందని అన్నారు. దీనిపై టెండర్లు ఇప్పటి వరకూ పూర్తి కాలేదని పేర్కొన్నారు. గోదావరి గ్రిడ్ ప్రాజెక్టు పనులు ఒక ఏజెన్సీకి ఇస్తున్నారా? వేర్వేరు ఏజెన్సీలకు ఇస్తున్నారా? తెలపాలని కోరారు. ఈ పనుల వల్ల మున్సిపాలిటీ మీద ఎటువంటి భారం పడుతుందో కూడా చెప్పాలని కోరారు. మున్సిపాలిటీ నుండి ఏమైనా చెల్లించాల్సి ఉంటుందా అనే విషయాన్ని స్పష్టం చేయాలన్నారు.

దీనిపై మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణ మాట్లాడుతూ.. తణుకు, నిడదవోలు, నర్సాపురం, భీమవరం, ఆకివీడు మంచినీటి సరఫరా అమృత్-2లో పెట్టామని అన్నారు. తణుకులో రావాటర్‌కు రూ.38 కోట్లు, 65 కిలోమీటర్ల పైపులైన్లు, 4,009 ఇళ్లకు కనెక్షన్లకు రూ.80.11 కోట్లు ఖర్చవుతాయని తెలిపారు. దీనిపై కేబినెట్లో ఆమోదించి 2027 నాటికి పూర్తి చేస్తామని అన్నారు. పనుల అనంతరం రోడ్లను రిస్టోరేషన్ చేస్తామని అన్నారు. రాబోయే 30 ఏళ్లకు ప్రజల పెరుగుదలను అంచనా బట్టి ఎస్టిమేషన్లు వేస్తామని వివరించారు. అలాగే ప్రస్తుతం మనిషికి 75 లీటర్లు సరఫరా చేస్తున్నామని, భవిష్యత్‌లో 135 లీటర్ల నీటిని సరఫరా చేసేలా చూస్తామని తెలిపారు. మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ మాట్లాడుతూ.. తన నియోజకవర్గంలో నవోదయ స్కూలు నిర్మించాలని కోరారు. అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ.. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఐదు నియోజకవర్గాలు వెనుకబడి ఉన్నాయని, వాటిల్లో మూడు అసెంబ్లీలూ ఎస్‌సి రిజర్వుడు అన్నారు. అక్కడ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. మచిలీపట్నం, కెఆర్‌పురం, అనపర్తి పాలిటెక్నిక్‌కు అనుమతి వచ్చినా గత ప్రభుత్వం భూములు ఇవ్వలేదని, సొంత భవనాలూ లేవని తెలిపారు. బడ్జెట్, ఎంపిలాడ్స్, సిఎస్ఆర్ ద్వారా భవనాలు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. నవోదయ స్కూళ్ల అంశం కేంద్రం పరిధిలో ఉందని, దీనిపై కేంద్ర మంత్రితో మాట్లాడి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కోనసీమలోనూ డిగ్రీ కళాశాలను త్వరలోనే ఏర్పాటు చేస్తామన్నారు. పాలిటెక్నిక్ ఏర్పాటుపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అయితే పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశం 70 శాతం మాత్రమే ఉందని, మార్కెట్ అనుబంధం కోర్సులు తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటామని, దీనివల్ల ప్రవేశాలు పెరుగుతాయని తెలిపారు. పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మాట్లాడుతూ.. తన నియోజకవర్గంలో కోర్టులకు శాశ్వత భవనం లేదని, ఆర్అండ్‌బి భవనంలో నడుపుతున్నారని, అది కూడా శిథిలమైందని అన్నారు. రికార్డులు భద్రపరిచే చోట కూడా ఇబ్బందిగా ఉందని చెప్పారు. మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్‌రాజు మాట్లాడుతూ.. యూనివర్సిటీలను రాజకీయ పునరావాస కేంద్రాలుగా మార్చారని తెలిపారు. ఎస్‌వి యూనివర్సిటీ విసి రామకృష్ణారెడ్డి అరాచకాలతో బెదిరింపులకు దిగారని అన్నారు. కోట్ల రూపాయల అవినీతి, అక్రమాలు చేశారని అన్నారు. 100 కంప్యూటర్లు చోరీ అయితే ఫిర్యాదుపై ఎటువంటి చర్యలూ లేవని తెలిపారు. విసి వాహనాలను విహారయాత్రకు వాడుకున్నారని వివరించారు. దీనిపై మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. అన్ని అంశాలపై చర్యలు తీసుకుంటామని అన్నారు. తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ.. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ ద్వారా నేషనల్ లా స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నారని, అమరావతిలోనూ ఒక లా స్కూలు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ఆదోని బిజెపి ఎమ్మెల్యే పార్థసారధి తదితరులు పలు అంశాలను లేవనెత్తారు.

బాలకృష్ణ వ్యాఖ్యలపై గుంభనంగా కూటమి నేతలు

- ఎఫ్‌డిసి ఛైర్మన్ ఎంపికపై ప్రతిష్టంభన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ గురువారం శాసనసభలో కేంద్ర మాజీ మంత్రి చిరంజీవిపై చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. టిడిపి, జనసేనలో బాలకృష్ణ మాటలు కలకలం రేపాయి. అయితే ఈ అంశంపై ఎవరూ మాట్లాడవద్దని కూటమి పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఆ పార్టీ అధినేతలు అంతర్గత హెచ్చరికలు చేశారు. దీంతో శు క్రవారం అసెంబ్లీ లాబీల్లో ఈ అంశంపై ఎవరూ మాట్లాడేందుకు సుముఖత చూపలేదు. అందరూ గుంభనంగా ఉన్నారు. బాలకృష్ణ వ్యాఖ్యలపై తగిన వివరణ ఇచ్చేందుకు కూడా ఎవరూ ఆసక్తి చూపలేదు. చిరంజీవికి వ్యతిరేకంగా బాలకృష్ణ మాట్లాడినా.. జనసేన నేతలు కూడా స్పందించలేదు. చిరంజీవి గట్టిగా మాట్లాడితే జగన్ సినీనటులతో మాట్లాడేందుకు వచ్చారన్న ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ వ్యాఖ్యలను బాలకృష్ణ తప్పుబట్టారు. అప్పటి సిఎం జగన్.. సినీ ప్రముఖులతో జరిపిన చర్చలపై బాలకృష్ణ వ్యాఖ్యలను తప్పుబడుతూ చిరంజీవి అమెరికా నుంచి ప్రకటన విడుదల చేశారు. తమతో జగన్ జరిపిన చర్చల వల్ల సినీ పరిశ్రమకు మేలు జరిగిందని చిరంజీవి వ్యాఖ్యానించడం కూడా కూటమి నేతలను ఇరకాటంలో పడేసింది. అదే సమయంలో కూటమి ప్రభుత్వంలోనే సినీ ప్రముఖుల తరపున సిఎం చంద్రబాబును కలిసేందుకు రూపొందించిన జాబితాలో తన ప్రాధాన్యతను తగ్గించారని, ఎఫ్‌డిసి కమిటీలో తన పేరు 9వ స్థానంలో వేశారని అసెంబ్లీలోనే సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్‌పై బాలకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై కూడా అధికారికంగా ఎవరూ స్పందించ లేదు. అలాగే ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ (ఎఫ్‌డిసి) పదవి విషయంలో కూటమి నేతల మధ్య విబేధాలు పొడచూపాయి. ఈ వ్యవహారంలో డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ ఒకరి పేరును ప్రకటించారని, ఎమ్మెల్యే బాలకృష్ణ మరో సినీ నిర్మాత పేరు సూచించడం వల్లే గత కొన్ని నెలలుగా ఎఫ్‌డిసి ఛైర్మన్ పోస్టుకు ఎవరినీ నియమించలేదని టిడిపి వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. నిర్మాత ఎంఎం రత్నం పేరును పవన్‌కల్యాణ్ ప్రతిపాదించగా, మరో నిర్మాత డిఎల్ నారాయణ పేరును బాలకృష్ణ ప్రతిపాదించినట్లు సమాచారం. ఈ విషయంలో సిఎం చంద్రబాబు ఇప్పటి వరకు ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ ప్రతిష్టంభన నేపథ్యంలో బాలకృష్ణ వ్యాఖ్యలు కూటమిలో కలకలం రేపాయి.

సివిల్ సర్వీసెస్ పరీక్షలకు ఉచిత శిక్షణ

- మంత్రి సవిత

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

బిసి స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యాన త్వరలో సివిల్ సర్వీసెస్ పరీక్షలకు ఉచిత శిక్షణను ప్రారంభించనున్నట్లు బిసి సంక్షేమశాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. సచివాలయంలో మంత్రిని ఎపి బిసి స్టడీ సర్కిల్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ల నాయకులు శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమశాఖకు స్కోచ్ అవార్డు వచ్చినందుకు మంత్రికి అభినందనలు తెలిపారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో వివిధ పోటీ పరీక్షలకు బిసి స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యాన అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. అమరావతిలో ఐదెకరాల్లో బిసి స్టడీ సర్కిల్ భవన నిర్మాణం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం ఏటా డిఎస్‌సి నిర్వహించాలని నిర్ణయించినందున, బిసి స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యాన బిసి అభ్యర్థులకు డిఎస్‌సి ఉచిత కోచింగ్ అందజేసేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఇటీవల నిర్వహించిన మెగా డిఎస్‌సిలో 270 మంది బిసి అభ్యర్థులు ఉపాధ్యాయులుగా ఎంపిక కావడానికి కృషి చేసిన బిసి స్టడీ సర్కిల్ సిబ్బందిని మంత్రి అభినందించారు. అనంతరం పలు సమస్యలను మంత్రి దృష్టికి నాయకులు తెస్తూ.. వినతిపత్రాన్ని అందజేశారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో బిసి స్టడీ సర్కిల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు వై వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.



ట్రాక్టర్‌పై నిరసన తెలుపుతున్న షర్మిల, కాంగ్రెస్ నేతలు

నాలా చట్టం రద్దు

- బిల్లును ప్రవేశపెట్టిన మంత్రి అనగాని
- ఆమోదించిన సభ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

నాన్ అగ్రికల్చరల్ ల్యాండ్ అసెస్మెంట్ (నాలా) చట్టం రద్దు బిల్లుకు రాష్ట్ర అసెంబ్లీ ఆమోదం తెలిపింది. శుక్రవారం ఏడోరోజు అసెంబ్లీలో వ్యవసాయ భూమిని వ్యవసాయేతర మార్పుకు సంబంధించిన 1963 చట్టంలో సవరణలు చేస్తూ బిల్లును ప్రవేశపెట్టారు. దీనిపై మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ.. 1963 వ్యవసాయేతర భూముల అసెస్మెంట్ చట్టం ప్రకారం ప్రతి చదరపు అడుగుకు ప్రతి సంవత్సరం కొంత పన్ను వసూలు చేసేవారని అన్నారు. కాల క్రమేణా చట్టంలో సవరణలు వచ్చాయని, కొన్ని రద్దయ్యాయని అన్నారు. 2006లో తీసుకొచ్చిన చట్టంలో భూముల మార్పు నియంత్రించేందుకు కొన్ని విషయాలు చేర్చారని అన్నారు. దీనిలో గ్రామీణ ప్రాంతాల్లో పన్ను పదిశాతం, జివిఎంసి, విఎంసిలో ఐదు శాతం పెట్టారని, తరువాత మరలా సవరించి జివిఎంసి, విఎంసిలో రెండుశాతం పెట్టారని అన్నారు. 2021లో చట్టాన్ని మరోసారి సవరించి అన్ని ప్రాంతాల్లోనూ ఐదుశాతంగా నాలా పన్ను విధించారని తెలిపారు. దీంతో వ్యవసాయేతర భూములుగా మార్చుకోవడం పెద్ద సమస్యగా ఉందని అన్నారు. 2014-2019లో టిడిపి ప్రభుత్వం కొత్త చట్టాన్ని తెచ్చి రిజిస్ట్రేషన్ చేసుకున్న అనంతరం భూమి స్థితిమార్పుకు దరఖాస్తు చేసుకుంటే 22 రోజుల్లో ఆమోదం వచ్చేలా నిర్ణయించినా అధికారులు వేధించారని అన్నారు. దీనివల్ల రియల్ ఎస్టేట్, భవన నిర్మాణ రంగం కుంటుపడిందని తెలిపారు. ఈ నేపథ్యంలో నాలాను రద్దు చేస్తూ బిల్లును తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. బిల్లు ఆమోదం పొందినప్పటికీ ఇప్పటి వరకూ పెండింగ్‌లో ఉన్న 1,281 దరఖాస్తులను రెగ్యులరైజ్ చేయాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. ఈ బిల్లు ఇప్పటికే గెజిట్లో ప్రచురితమైందని అన్నారు.

దీనిపై ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ.. రాష్ట్రాభివృద్ధికి ఈ బిల్లు గ్రోత్ ఇంజిన్‌గా ఉపయోగ పడుతుందని అన్నారు. అనంతరం ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు వివాదాల క్రమబద్ధీకరణ సవరణ బిల్లును ప్రవేశపెట్టారు. దీనికి సభ ఆమోదం తెలిపింది. గత ప్రభుత్వంలో హత్యకు గురైన తోట చంద్రయ్య కుమారుడు రామాంజనేయులుకు జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇవ్వడంతోపాటు మైనేని సాకేత్‌కు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ హోదాతో ఉద్యోగం ఇచ్చే అంశానికి ఆమోదం తెలిపారు. అలాగే జిఎస్‌టి సవరణ బిల్లునూ ఆమోదించారు. దీనిపై యలమంచిలి జనసేన ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయాల సవరణ బిల్లును మంత్రి లోకేష్ అసెంబ్లీలో ప్రతిపాదించారు. దీన్ని సభ ఆమోదించింది.

మణికంఠ మృతికి నైతిక బాధ్యత ప్రభుత్వానిదే

- ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆంధ్రా యూనివర్సిటీ బిఇడి విద్యార్థి మణికంఠ ఆక్సిజన్ అందుబాటులో లేకపోవడంతో మృతి చెందాడని, ఇందుకు ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ పేర్కొంది. వందేళ్ల చరిత్ర కలిగిన ఆంధ్రా విశ్వవిద్యాలయంలో విద్యార్థులు అనారోగ్య సమస్యల బారిన పడితే వైద్యం అందుబాటులో లేకపోవడం దౌర్భాగ్యమని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పి రామ్మోహన్, కె ప్రసన్న కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విశ్వవిద్యాలయంలో బిఇడి చదువుతున్న మణికంఠ వర్సిటి డిస్పెన్సరీ అంబులెన్స్‌లో ఆక్సిజన్ లేక మరణించాడని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అసెంబ్లీ సాక్షిగా మృతికి కారణాలను కప్పిపుచ్చే ప్రసంగం చేశారన్నారు. విద్యార్థుల సమస్యలకు పరిష్కారం చూపకుండా విద్యార్థులు, విద్యార్థి సంఘాలు చేస్తున్న పోరాటాలకు రాజకీయాన్ని ఆపాదించడం సరికాదన్నారు. సమస్యలొస్తే ప్రభుత్వంతో చర్చించి పరిష్కరించుకోవాలని పేర్కొన్న మంత్రి, గత 16 నెలలుగా విద్యార్థి సంఘాలకు కనీసం అపాయింట్మెంట్ ఇవ్వని విషయం గురించి ఎందుకు ప్రస్తావించడం లేదన్నారు. మృతి చెందిన విద్యార్థి మణికంఠ కుటుంబాన్ని విశ్వవిద్యాలయం, రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. మరో విద్యార్థికి ఇటువంటి పరిస్థితి ఎదురుకాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయం ఉపకులపతిని రీకాల్ చేయాలన్నారు.

కాంగ్రెస్ 'చలో అసెంబ్లీ' భగ్నం

- షర్మిల సహా నాయకులను అడ్డుకున్న పోలీసులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రైతుల సమస్యలపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యాన చేపట్టిన 'చలో అసెంబ్లీ' కార్యక్రమాన్ని పోలీసులు భగ్నం చేశారు. ఎపి కిసాన్ కాంగ్రెస్ చేపట్టిన రైతన్నకు అండగా కాంగ్రెస్' కార్యక్రమంలో భాగంగా అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసేందుకు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల, పలువురు నాయకులతో కలిసి రెండు ట్రాక్టర్లపై విజయవాడలోని ఆంధ్రరత్న భవన్ నుంచి అసెంబ్లీకి వెళ్లేందుకు శుక్రవారం సిద్ధమవగా, పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు మధ్య తోపులాట జరిగింది. దీంతో స్వల్ప ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ట్రాక్టర్‌ను రోడ్డుపై నిలిపివేసి ఉల్లిపాయల దండ ధరించి అక్కడే షర్మిల కొద్దిసేపు నిరసన తెలిపారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక ప్రాణాలు తీసుకుంటున్నారని, రైతుల ఆత్మహత్యల్లో రాష్ట్రం 3వ స్థానంలో ఉందన్నారు. యూరియా వాడితే కేన్సర్ వస్తే, ప్రభుత్వం పోసే లిక్కర్‌తో కేన్సర్ రాదా? అని ప్రశ్నించారు. ఎన్నికల్లో అనేక హామీలిచ్చి రైతులను మోసం చేసిన చంద్రబాబు రైతు ద్రోహి అని పేర్కొన్నారు. సిఎంను కలిసి రైతు సమస్యలు విన్నవించాలని అనుకున్నామని, పోలీసులు అడ్డుకోవడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్ కామన ప్రభాకర్‌రావు, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలీ, ఎపిసిసి కార్యదర్శి కొలనుకొండ శివాజి తదితరులు పాల్గొన్నారు.

వైద్య పరీక్షల కోసం హైదరాబాద్‌కు డిప్యూటీ సిఎం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉప ముఖ్యమంత్రి కె పవన్‌కల్యాణ్ జ్వరం తీవ్రత తగ్గకపోవడంతో వైద్య పరీక్షల నిమిత్తం శుక్రవారం హైదరాబాద్‌కు వెళ్లారు. గత నాలుగు రోజులుగా జ్వరంతో బాధపడుతున్న ఆయన అసెంబ్లీ సమావేశాలకు హాజరవ్వకుండా విశ్రాంతి తీసుకుంటున్నారని క్యాంపు కార్యాలయ అధికారులు తెలిపారు. జ్వరం తీవ్రత తగ్గకపోవడం, దగ్గు ఎక్కువ కావడంతో హైదరాబాద్‌లో వైద్య పరీక్షలకు, వైద్యులు సూచించడంతో మంగళగిరి నుంచి హైదరాబాద్‌కు వెళ్లినట్లు వెల్లడించారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడు తున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే..
స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు
పంపవచ్చు.

జిఎస్‌టి సంస్కరణలపై ప్రజల్లో అవగాహన

- సిఎస్ విజయానంద్ ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వస్తుసేవల పన్ను (జిఎస్‌టి) తగ్గింపు ప్రయోజనాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిచేందుకు నెల రోజులపాటు ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్లను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ ఆదేశించారు. వివిధ అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌ను శుక్రవారం ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ.. దసరా నుంచి దీపావళి వరకూ నెల రోజుల పాటు జిఎస్‌టిపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక ప్రచారాన్ని నిర్వహించాలని సూచించారు. ఈ మేరకు తేదీల వారీ కార్యాచరణను వాణిజ్య పన్నులశాఖ కమిషనర్ బాబు.ఎ వివరించారు.

డయేరియా వ్యాప్తిపై చర్యలు

డయేరియా, జీర్ణశయాంతర (జిఐ) వ్యాధులు వ్యాప్తి కాకుండా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని సిఎస్ విజయానంద్ ఆదేశించారు. డయేరియా, జీర్ణశయాంతర వంటి కేసులు నమోదైన వెంటనే ఆయా ప్రాంతాలను పూర్తి కంటైన్మెంట్ చేసి, ఫుడ్ స్టాల్స్‌ను నిలిపివేయాలన్నారు. మంచినీటి పైపులైన్ల లీకేజీలను పూర్తిగా నియంత్రించాలని సూచించారు. ఇటీవల గుంటూరు, విజయవాడల్లో డయేరియా వ్యాప్తి చెంది స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు.

రాష్ట్ర యువతకు వాచ్‌మెన్, స్వీపర్ ఉద్యోగాలే

- పెద్ద పరిశ్రమల్లో స్థానికేతరులే ఎక్కువ
- టిడిపి ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్న భారీ పరిశ్రమల్లో వాచ్‌మెన్, స్వీపర్ ఉద్యోగాలు ఇవ్వడం తప్ప స్కిల్ ఉద్యోగాలు ఇవ్వడం లేదని టిడిపి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో మెగా ఇండస్ట్రియల్ పార్కుల అభివృద్ధికి ప్రతిపాదనలు చెప్పాలని రామగోపాల్ రెడ్డితో పాటు టిడిపి సభ్యులు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, బి తిరుమల నాయుడు శాసనమండలి ప్రశ్నోత్తరాల్లో శుక్రవారం కోరారు. ఈ సందర్భంగా రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. భారీ పరిశ్రమలకు రాష్ట్ర ప్రభుత్వం రాయితీలు ఇస్తున్నప్పటికీ అవి స్థానికులకు ఉపాధి అవకాశం కల్పించడం లేదని అన్నారు. అనంతపురం జిల్లాలోని కియా, శ్రీసిటీ పరిశ్రమల్లో స్కిల్ వర్కర్లు తమిళనాడు రాష్ట్రానికి చెందిన వారే ఉన్నారని చెప్పారు. స్థానిక యువతను వాచ్‌మెన్లుగా, స్వీపర్లుగా మాత్రమే నియమిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఇంజినీరింగ్, ఎంబిఎ, ఎంసిఎ చదివిన యువత ఉన్నా ఇతర రాష్ట్రాల నుంచి తెచ్చుకుంటున్నారని చెప్పారు.

దీనిపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాలకు లక్షల మంది యువత ఉపాధి కోసం వెళ్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్న పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలనే నిబంధనను కచ్చితంగా విధించి నిరుద్యోగ యువతకు అవకాశాలు కల్పించాలని కోరారు. ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. అనకాపల్లిలోని నక్కపల్లిలో ఏర్పాటు చేసే బల్క్‌డ్రగ్ పార్క్, తిరుపతిలో ఏర్పాటు చేసే కృష్ణపట్నం ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ, కర్నూలు జిల్లా ఓర్వకల్లులో ఏర్పాటు చేసే పారిశ్రామిక ప్రాంతాల్లో రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు అవకాశం కల్పిస్తారా? లేదా? అని ప్రశ్నించారు. పరిశ్రమలు, వాణిజ్యశాఖల మంత్రి టిజి భరత్ మాట్లాడుతూ.. పూర్తిగా స్థానికేతరులకు ఉద్యోగాలు ఇస్తున్నట్లు తన దృష్టికి రాలేదన్నారు. అలాంటివి ఉంటే స్థానికులను ప్రోత్సహించాలని పరిశ్రమలతో చెబుతామన్నారు. కొంత అనుభవం ఉన్నవారిని ఇతర రాష్ట్రాల నుంచి తెచ్చుకొని ఉంటారని చెప్పారు. పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లలో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు.

7 బిల్లులకు మండలి ఆమోదం

శాసనసభ ఆమోదం తెలిపిన 7 బిల్లులకు శాసనమండలి ఆమోదం తెలిపింది. రొయ్యలు, చేపల పెంపకం నమోదు చేసేందుకు అవసరమైన సరవణలకు సంబంధించిన ఎపి చేపల పెంపకం అభివృద్ధి ప్రాధికార సంస్థ (సవరణ) బిల్లుకు మండలి ఆమోదం తెలిపింది. పశు సంవర్ధక, పాడిపరిశ్రమలు, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రవేశపెట్టిన ఈ బిల్లుకు మండలి ఆమోదం తెలిపింది.

గ్రామ, వార్డు సచివాలయాల్లో ఎడ్యుకేషన్ డేటా ప్రాసెసింగ్ కార్యదర్శి పేరుకు బదులు ఎడ్యుకేషన్, సంక్షేమంగా మార్చే ఎపి గ్రామ, సచివాలయ, వార్డు సచివాలయాల సవరణ బిల్లుకు ఆమోదం తెలిపింది. గ్రామ, వార్డు సచివాలయ వలంటీర్ల శాఖ మంత్రికి బదులు పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రవేశపెట్టారు. ఎపి పురపాలక శాసనాల సవరణల ఐదు బిల్లులు-2025 పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి నారాయణ ప్రవేశపెట్టారు.

పరిశీలనలో ఆడబిడ్డ నిధి

- మంత్రి కొండపల్లి శ్రీనివాస్
- 'సూపర్ సిక్స్ సూపర్ హిట్' అన్న మంత్రులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సూపర్ సిక్స్‌లో ఇచ్చిన ఆడబిడ్డ నిధి హామీ అమలు పరిశీలనలో ఉందని ఎంఎస్ఎంఇ, ఎన్ఆర్ఐశాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. శాసనమండలిలో గురువారం ప్రారంభమైన 'సూపర్ సిక్స్' లఘుచర్చ శుక్రవారం కూడా కొనసాగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 18 నుంచి 59 ఏళ్ల మహిళలకు ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500 ఆర్థికసాయం చేస్తామని హామీ ఇచ్చామని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి లోటు బడ్జెట్‌లో ఉందని, ఈ పథకం అమలు చేసేందుకు పరిశీలన చేస్తున్నామని తెలిపారు. వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని చెప్పారు. అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేలు ఆర్థిక సహాయం 47 లక్షల మంది రైతులకు అందించామని చెప్పారు. మరో 3 లక్షల మంది కౌలు రైతులకు ఈ పథకం కింద డబ్బులు జమచేశామని తెలిపారు. ఢిల్లీలో రాష్ట్ర పరపతి పెరగడం వల్ల అనుకున్న సహాయం కంటే ఎక్కువ రాష్ట్రానికి అందుతోందని చెప్పారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. దీపం-2 పథకాన్ని ఇప్పటి వరకు 1.04 కోట్ల మంది లబ్ధిదారులు ఉపయోగించుకున్నారని, ఇప్పటి వరకు 2.55 కోట్లకు పైగా ఎల్‌పిజి సిలిండర్ రీఫిల్‌లు చేయబడ్డాయని తెలిపారు. ఈ పథకానికి రూ.1,704 కోట్ల సబ్సిడీ విడుదల చేశామని చెప్పారు. 5 కిలోల కనెక్షన్లను 14.2 కిలోలకు మార్చడం వల్ల 23,912 మంది కుటుంబాలు లబ్ధి పొందాయని చెప్పారు. మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. స్త్రీ శక్తి పథకం ద్వారా రోజుకు సగటున 22 లక్షల మంది మహిళలు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారని తెలిపారు. మంత్రి టిజి భరత్ మాట్లాడుతూ.. పారిశ్రామికరణ ద్వారా 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించిన ఎంఒయులు అయ్యాయని, వీటి ద్వారా 10 లక్షల ఉద్యోగాలు యువతకు లభిస్తాయని చెప్పారు. ఇప్పటి వరకు 5.5 లక్షల ఉద్యోగాలు కల్పించామని తెలిపారు.

అరకొరగా అమలు చేస్తే హిట్టా? : బొత్స సత్యనారాయణ

సూపర్ సిక్స్ హామీలను అరకొరగా అమలు చేస్తే సూపర్ హిట్ ఎలా అవుతుందని మండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. చర్చ జరుగుతున్న సమయంలో వైసిపి సభ్యులు బొమ్ము ఇజ్రాయిల్ మాట్లాడుతూ.. ఆడబిడ్డ నిధి అమలు చేయాలంటే రాష్ట్రాన్ని అమ్మాల్సిందేనని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారని తెలిపారు. ఈ వ్యాఖ్యలపై అచ్చెన్నాయుడు అభ్యంతరం వ్యక్తం చేశారు. తాను బయట జరిగిన బహిరంగ సభలోని మాటలను వక్రీకరించారని చెప్పారు. ఈ సమయంలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలో బొత్స జోక్యం చేసుకుని మాట్లాడుతూ.. 6 పథకాలను పూర్తిగా అమలు చేస్తేనే హిట్ అవుతుందన్నారు. అరొకరగా అమలు చేసి సంబరాలు చేసుకొని ప్రజలకు చెవిలో పూలు పెట్టాలని చూస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి అచ్చెన్న మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం పాలన విధానంతో పులివెందుల జడ్‌పిటిసి ఎన్నికల్లో విజయం సాధించిందన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు కుప్పం మున్సిపాల్టీ కైవసం చేసుకున్నామని బొత్స పేర్కొన్నారు. ఈ క్రమంలో వారి మధ్య కొంతసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. మరోసారి పింఛన్లపై ఇరువురి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. తమ హయాంలో జనవరి, జులైలో కొత్త పింఛన్లు మంజూరు చేశామని బొత్స చెప్పారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలో ఒక్కరికి కూడా కొత్త పింఛను మంజూరు చేయలేదన్నారు. మంత్రి అచ్చెన్నాయుడు అభ్యంతరం చెప్తూ.. వైసిపి హయాంలో 3.5 లక్షల పింఛన్లు తొలగించారని విమర్శించారు. పింఛను పొందుతున్న పురుషుడు చనిపోతే అతని భార్యకు ఇవ్వలేదని విమర్శించారు. తమ ప్రభుత్వంలో పింఛన్లు పొందుతున్న వారు లక్షమంది మృతిచెందగా వారి భార్యలకు అమలు చేస్తున్నామని చెప్పారు. మరో లక్ష మంది వితంతువులు పింఛను కోసం ఎదురుచూస్తున్నట్లు తమ ప్రభుత్వం దృష్టికి వచ్చిందన్నారు. త్వరలో వీరికి కూడా పింఛన్ ఇస్తామన్నారు. అంతకముందు వైసిపి సభ్యులు వరుదు కళ్యాణి మాట్లాడుతూ.. సూపర్ సిక్స్ పథకాలు ఫెయిలయ్యాయని విమర్శించారు. నిరుద్యోగ భృతిని ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు.

బంగాళాఖాతంలో వాయుగుండం

అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి : హోంమంత్రి అనిత

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

బంగాళాఖాతంలో కొనసాగుతోన్న అల్పపీడనం వాయుగుండంగా బలపడిందని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఎటువంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు క్షేత్రస్థాయిలో అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. వాయుగుండం నేపథ్యంలో శుక్రవారం ఆమె జిల్లాల కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని, అలాగే ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కోస్తాంధ్ర, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశమున్నట్లు వాతావరణశాఖ హెచ్చరించిన నేపథ్యంలో సహాయక చర్యల కోసం ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్, పోలీస్, ఫైర్ సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.

నేడు తీరం దాటే అవకాశం : విపత్తుల నిర్వహణ సంస్థ

అల్పపీడనం దక్షిణ ఒడిశా-ఉత్తరాంధ్ర తీరాలకు ఆనుకుని వాయువ్య పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారిందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎమ్‌డి ప్రఖర్‌జైన్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వాయుగుండం దాదాపు పశ్చిమ వైపు కదులుతూ ఈ నెల 27న గోపాల్‌పూర్‌కు దగ్గరగా దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర తీరాలను దాటే అవకాశం ఉందన్నారు. తీరం దాటనున్న నేపథ్యంలో కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, తీరం వెంబడి గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందన్నారు. అత్యవసర సహాయం కోసం విపత్తుల నిర్వహణ సంస్థలోని కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 1800 425 0101ను సంప్రదించాలన్నారు.

నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం శివపురం, లింగాపురం గ్రామాల మధ్య ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు

కొనసాగుతోన్న వరద ప్రవాహం

ఎగువ రాష్ట్రాల్లో పడుతున్న భారీ వర్షాలకు కృష్ణా, గోదావరి నదుల్లో వరద ప్రవాహం కొనసాగుతోందని ప్రఖర్ జైన్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం 6 గంటలకు ప్రకాశం బ్యారేజీ వద్ద 2.39 లక్షల క్యూసెక్కులు, గోదావరి వరద ప్రవాహం భద్రాచలం వద్ద 44.7 అడుగులు, ధవళేశ్వరం వద్ద 5.34 లక్షల క్యూసెక్కులు ఉందని పేర్కొన్నారు. వరద హెచ్చు తగ్గులను గమనిస్తూ నదీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నేడు, రేపు ఎగువ రాష్ట్రాల్లో పడుతున్న భారీ వర్షాలతో దాదాపు హెచ్చరిక స్థాయి వరకు వరద చేరే అవకాశముందని తెలిపారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం పలు ప్రాంతాల్లో వర్షాలు పడ్డాయి. విజయనగరంలో 58.7 మిల్లీమీటర్లు, శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలసలో 54, శ్రీకాకుళంలో 48.7, విజయనగరం జిల్లా నెల్లిమర్లలో 42.7, డెంకాడలో 42.7, ప్రకాశం జిల్లా పెద్దారవీడులో 42 మిల్లీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైందన్నారు.

ఇద్దరు విద్యార్థులు మృతి

ప్రజాశక్తి - పొదిలి (ప్రకాశం)

గురువిష్ణు, బ్రహ్మయ్య (ఫైల్)

ముందు వెళ్తున్న వాహనాన్ని ఓవర్ టేక్ చేసే సమయంలో ఎదురుగా వస్తున్న ప్రైవేటు స్కూల్ బస్సును ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో ఇద్దరు విద్యార్థులు అక్కడికక్కడే మృతిచెందారు. ఈ దుర్ఘటన ప్రకాశం జిల్లా పొదిలి మండలం పోతవరం-కంభాలపాడు గ్రామాల మధ్యలో శుక్రవారం చోటు చేసుకుంది. వెలిగండ్ల మండలం పూలికుంట్ల గ్రామానికి చెందిన బండ్లమూడి రాజా, రమణమ్మ దంపతుల కుమారుడు గురువిష్ణు (21) విజయవాడలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. హనుమంతునిపాడు గ్రామానికి రమణమ్మ చెల్లెలు తిరుపతమ్మ కుమారుడు బ్రహ్మయ్య (18) విజయవాడలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. దసరా పండుగ సందర్భంగా కళాశాలకు సెలవులు ఇవ్వడంతో ఇద్దరూ కలిసి స్నేహితుడి ద్విచక్ర వాహనంపై తమ స్వగ్రామాలకు బయలు దేరారు. ఘటనా స్థలం వద్దకు వచ్చే సరికి ముందు వెళ్తున్న వాహనాన్ని అధిగమించే ప్రయత్నంలో ఎదురుగా వస్తున్న ప్రైవేటు కళాశాలకు చెందిన బస్సును ఢీకొట్టడంతో విద్యార్థులు అక్కడికక్కడే మృతిచెందారు. పొదిలి ఎస్ఐ వేమన ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అంగన్వాడీలకు దసరా సెలవులు

- ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అంగన్వాడీ సెంటర్లకు దసరా సందర్భంగా సెలవులివ్వాలని ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు మహిళా, శిశు సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శికి యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సుబ్బరావమ్మ శుక్రవారం లేఖ రాశారు. దసరా ఉత్సవాల సందర్భంగా రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకూ దసరా సెలవులు ఇప్పటికే ప్రకటించారని తెలిపారు. పండగ కారణంగా అంగన్వాడీ సెంటర్ల ప్రీస్కూల్స్‌కు పిల్లల హాజరు శాతం తగ్గిందన్నారు. తెలంగాణలో కూడా అంగన్వాడీ సెంటర్లకు ఈ నెల 27వ తేదీ నుంచి వచ్చే నెల 4వ తేదీ వరకూ దసరా సెలవులు ప్రకటించారని, అదే సమయంలో లబ్ధిదారులకు టేక్ హోం రేషన్ (టిహెచ్ఆర్)ను పంపిణీ చేయాలని సర్క్యులర్ జారీ చేశారన్నారు. రాష్ట్రంలోనూ అదే విధంగా అంగన్వాడీ సెంటర్లకు దసరా సెలవులు వెంటనే ప్రకటించాలని కోరారు.

నేతల దిష్టి బొమ్మలు దహనం

ఏజెన్సీలో నేవీ ఆయుధ డిపో వద్దు

- ఎంపి, ఎమ్మెల్యే, అధికార పార్టీ నేతల దిష్టిబొమ్మలు దహనం

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

ఏజెన్సీ ప్రాంతంలో నేవీ ఆయుధ డిపోను పెట్టొద్దంటూ ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంలోని పలు గ్రామాల గిరిజనులు శుక్రవారం ఆందోళన బాటపట్టారు. ఆయుధ డిపో ఏర్పాటుతో గిరిజన ప్రాంతం అభివృద్ధి చెందుతుందని జీలుగుమిల్లిలో గురువారం జరిగిన బిజెపి సమావేశంలో ఏలూరు ఎంపి, పోలవరం ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేయడాన్ని నిరసిస్తూ ఆ మండలంలోని దాట్లవారిగూడెం, మడకంవారిగూడెం గ్రామాల్లో గిరిజనులు ప్రదర్శనలు నిర్వహించారు. ఎంపి, ఎమ్మెల్యేలతోపాటు టిడిపి, బిజెపి నాయకుల దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా గిరిజనులు మాట్లాడుతూ వంకావారిగూడెం పంచాయతీ పరిధిలో నేవీ ఆయుధ డిపో ఏర్పాటు కుదరదని మూడుసార్లు గ్రామ సభల్లో ఏకగ్రీవంగా తీర్మానం చేశారన్నారు. అయినా ఎంపి, ఎమ్మెల్యే దుందుడుకుగా ఈ ప్రాంతంలోనే నేవీ ఆయుధ డిపో ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించడం దారుణమన్నారు. ఈ ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కారం నాగ దుర్గ, పొట్ట వెంకటేశ్వరరావు, మడకం శేషగిరిరావు, సున్నం.రామారావు తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన గోదావరి

- భయం గుప్పెట్లో విలీన మండలాల ప్రజలు

ప్రజాశక్తి - విలేకరుల యంత్రాంగం

ఎగువున కురుస్తున్న వర్షాలతో గోదావరి మరోసారి పెరిగింది. శుక్రవారం మధ్యాహ్ననికి భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయిని దాటి, సాయంత్రానికి 45.10 అడుగుల నీటిమట్టానికి చేరుకుంది. మరింత పెరిగి రాత్రికి రెండో ప్రమాద హెచ్చరికకు చేరుకుంటుందని సిడబ్ల్యుసి అధికారులు అంచనా వేస్తున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. వరద పెరగడంతో విలీన మండలాల్లోని పోలవరం నిర్వాసితులు భయాందోళన చెందుతున్నారు. భద్రాచలం - కూనవరం ప్రధాన రహదారిపైకి మురుమూరు వద్ద వరద నీరు చేరింది. ఎటపాక మండలంలోని నెల్లిపాక - వీరయిగూడెం, కన్నయ్యగూడెం - గట్టుగూడెం మధ్య రహదారులపైనా నీరు చేరింది. ఈ మండలంలో మురుమూరు, నందిగామ, గౌరీదేవిపేట, గన్నవరం, తోటపల్లి, నెల్లిపాక తదితర గ్రామాల్లో లోతట్టు ప్రాంతాల్లోని మిరప తోటలు మునిగాయి. విఆర్ పురం మండలంలోని కన్నాయిగూడెం, చింతరేగుపల్లి, అడవి వెంకన్నగూడెం, రామవరం, తుష్టివారిగూడెం, శ్రీరామగిరి, ఇప్పూరు గ్రామాల చుట్టూ వరద నీరు చేరింది. చింతరేగుపల్లి, ప్రత్తిపాక గ్రామాల్లో పంటలు ముంపు బారినపడ్డాయి. మరోవైపు చింతూరు వద్ద శబరి నది నీటి మట్టం 36.36 అడుగులకు చేరుకుంది. సోకులేరు వాగు పొంగడంతో చింతూరు - విఆర్ పురం మండలాల మధ్య రాకపోకలు స్తంభించాయి.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై రేపు రౌండ్ టేబుల్ సమావేశం

- జన విజ్ఞాన వేదిక, ప్రజారోగ్య వేదిక

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ రంగంలోనే వైద్య విద్య, ప్రజారోగ్య వ్యవస్థను కొనసాగించాలని కోరుతూ.. జన విజ్ఞాన వేదిక, ప్రజా ఆరోగ్య వేదికల సంయుక్త ఆధ్వర్యాన రాష్ట్ర స్థాయి రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఈ నెల 28న నిర్వహించనున్నట్లు జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమెల్సీ కెఎస్ లక్ష్మణరావు తెలిపారు. విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బాలోత్సవ భవన్‌లో ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ రౌండ్‌టేబుల్ సమావేశానికి వైద్య రంగంలో నిపుణులు, వైద్యులు, మాజీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పివి రమేష్ తదితరులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ సమావేశంలో ప్రజారోగ్య వేదిక రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి జి విజయ ప్రకాష్, జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు కె శ్రీనివాస్, కోశాధికారి మురళీధర్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి రవి, సహాయ రిజిస్ట్రార్ కెఎస్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎయు విసి ఛాంబర్‌ను ముట్టడించిన విద్యార్థులు

భగ్గుమన్న ఎయు విద్యార్థులు

- సమస్యలపై విసి ఛాంబర్ ముట్టడి
- పరిష్కారానికి త్రిసభ్య కమిటీ ఏర్పాటుకు ప్రభుత్వం హామీ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

తమ సమస్యలు పరిష్కరించాలంటూ ఎయు విద్యార్థులు శుక్రవారం కదం తొక్కారు. వర్సిటీ నిర్లక్ష్యం వల్ల గురువారం ఉదయం ఎడ్‌సెట్ 2024లో స్టేట్ మొదటి ర్యాంక్ సాధించి ఎయులో బిఇడి కోర్సు అభ్యసిస్తున్న మణికంఠ అనారోగ్యంతో మృతిచెందాడంటూ వేలాది మంది విద్యార్థులు శుక్రవారం ఆందోళన బాటపట్టారు. విసి ఛాంబర్‌ను చుట్టుముట్టారు. సమస్యలు పరిష్కరించలేని విసి రాజశేఖర్ తక్షణమే రాజీనామా చేయాలని నినదించారు. పరిస్థితిని ఊహించిన వర్సిటీ యాజమాన్యం పోలీసులను రప్పించి పోరాటాన్ని అణిచివేయాలని చూసినా ఉప్పెనలా ఎగిసిన విద్యార్థుల పోరాటం ముందు ఆ ప్రయత్నం సాగలేదు. తుదకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిసిఒ ప్రవీణ ఆధ్వర్యంలోని అధికారుల బృందం ఎయుకు చేరుకుని విద్యార్థులతో చర్చలు జరిపింది. పది డిమాండ్లను విద్యార్థి సంఘాల నాయకులు ఆ బృందం ముందు ఉంచారు. మణికంఠ మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని, యూనివర్సిటీ డిస్పెన్సరీని మినీ హాస్పిటల్‌గా మార్చి 24 గంటలూ వైద్యులు అందుబాటులో ఉండేలా చూడాలని, నిపుణులైన డాక్టర్లను నియమించాలని, ఆసుపత్రిలో అన్ని సదుపాయాలూ ఉండాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. ఇతర ఆరోగ్య సంబంధిత సమస్యలనూ పరిష్కరించాలని కోరారు.

విద్యార్థులకు హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా అధికార యంత్రాంగం త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. డిఎంఅండ్‌హెచ్ఒ, కెజిహెచ్ సూపరింటెండెంట్, ఎయు డీన్ ఆఫ్ వెల్ఫేర్‌తో ఈ కమిటీ ఉంటుందని తెలిపింది. సమస్యలపై ఈ కమిటీ నివేదిక వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు శాంతించారు.

నేటి నుంచి బిఎస్ఎన్ఎల్ 4జి సేవలు

- విజయవాడలో పిఎంతో సిఎం వీడియో కాన్ఫరెన్సు ద్వారా ప్రారంభం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

దేశ వ్యాప్తంగా బిఎస్ఎన్ఎల్ 4జి నెట్‌వర్కు అధికారికంగా శనివారం నుంచి ప్రారంభం కానుంది. తద్వారా బిఎస్ఎన్ఎల్ సేవల్లో అంతరాయాలు తొలగనున్నాయి. దేశ వ్యాప్తంగా 4జి నెట్‌వర్కు సేవలను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించనుండగా, రాష్ట్రంలో ఈ సేవలను సిఎం చంద్రబాబు, కేంద్ర మంత్రులు కె రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి విజయవాడలో ప్రారంభించనున్నారు. ఈ మేరకు బిఎస్ఎన్ఎల్ రాష్ట్ర అధికారులు విజయవాడలో ఏర్పాట్లు చేస్తున్నారు. విజయవాడలోని ఎ కన్వెన్షన్ హాలులో శనివారం ఉదయం 9:30 గంటలకు ఢిల్లీ నుంచి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వీడియో కాన్ఫరెన్సు ద్వారా నిర్వహించే ప్రారంభోత్సవ సభలో సిఎం చంద్రబాబు పాల్గొంటారని టెలికాం రాష్ట్ర చీఫ్ జనరల్ మేనేజర్ ఎం శేషాచలం తెలిపారు.

ఈ మేరకు బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో 4జి నెట్‌వర్కు సేవలను రూపొందించామని తెలిపారు. దేశ వ్యాప్తంగా 92,600 సరికొత్త స్థలాల్లో రూ.37,000 కోట్ల వ్యయంతో టవర్లు ఏర్పాటు కానున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు 4జి సేవలను విస్తరించనున్నట్లు తెలిపారు. 100 గ్రామాల్లోని సేవలను ప్రధాన మంత్రి ఆన్‌లైన్ ద్వారా ప్రారంభించనున్నారని వివరించారు. రాష్ట్రంలో 5,985 ప్రాంతాల్లో టవర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల్లో 1,232 టవర్స్ ఏర్పాటు చేశారని వివరించారు. 2,641 మారుమూల గ్రామాలకు కూడా 4జి సేవలను విస్తరించినట్లు ఆయన తెలిపారు.

ఆర్‌డిటికి ఎఫ్‌సిఆర్ఎ రెన్యువల్ చేయాలి

- రాష్ట్ర ప్రభుత్వానిదే ఆ బాధ్యత : కెవిపిఎస్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఆర్‌డిటి సంస్థకు ఎఫ్‌సిఆర్ఎ రెన్యువల్‌ను పునరుద్ధరించే బాధ్యతను రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వమే తీసుకోవాలని కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు నల్లప్ప డిమాండ్ చేశారు. అనంతపురం ప్రెస్‌క్లబ్‌లో అఖిలపక్ష సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లప్ప మాట్లాడుతూ... గత 56 సంవత్సరాల నుంచి ఉమ్మడి అనంతపురం జిల్లాలో దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలు, వికలాంగులు, మహిళల అభివృద్ధి కోసం ఆర్‌డిటి పనిచేస్తోందన్నారు. విద్య, వైద్యం, క్రీడలు, పేదలకు మౌలిక సదుపాయాల కల్పనలో ఆర్‌డిటి చేసిన కృషి ఎనలేనిదన్నారు. ఇలాంటి సంస్థకు ఎఫ్‌సిఆర్ఎ రెన్యువల్ చేయకుండా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నిలుపుదల చేయడం అత్యంత దుర్మార్గమన్నారు. ఆర్‌డిటికి ఎఫ్‌సిఆర్ఎను రెన్యువల్ చేయాలని ఆందోళనలు చేస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించడం లేదన్నారు. ఉమ్మడి జిల్లా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆర్‌డిటి పరిరక్షణకు అసెంబ్లీలో జిల్లా ఎమ్మెల్యేలు గళం విప్పాలని కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యక్షంగా కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి ఎఫ్‌సిఆర్ఎ పునరుద్ధరణకు బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎఫ్‌సిఆర్ఎ పునరుద్ధరణ అయ్యేంతవరకు ఆర్‌డిటికి రాష్ట్ర ప్రభుత్వం నిధులను కేటాయించాలని కోరారు. ఆర్‌డిటిపై ప్రభుత్వాలు స్పందించకుంటే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

చికిత్స అందక చిన్నారి మృతి

ఉరవకొండ ప్రభుత్వాస్పత్రి ఎదుట తల్లిదండ్రుల ఆందోళన

ప్రజాశక్తి - ఉరవకొండ (అనంతపురం జిల్లా)

ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం కేంద్రమైన ఉరవకొండ ప్రభుత్వాస్పత్రిలో విషాద ఘటన చోటు చేసుకుంది. చికిత్స నిమిత్తం వచ్చిన నాలుగేళ్ల బాలుడు ఆసుపత్రిలోనే మరణించాడు. బాధిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... ఉరవకొండ నియోజకవర్గం పరిధిలోని వజ్రకరూరు మండలం చాబాలకు గ్రామానికి చెందిన రాజేష్, సరిత దంపతుల కుమారుడు అహరున్(5) మూడు రోజులుగా జ్వరంతో బాధపడుతున్నాడు. దీంతో, తల్లిదండ్రులు చికిత్స నిమిత్తం గురువారం రాత్రి 11 గంటలకు ఉరవకొండ ప్రభుత్వాస్పత్రికి తీసుకొచ్చారు. ఆ సమయంలో డాక్టర్ ఇస్మాయిల్ బాలుడిని కనీసం పరీక్షించలేదని తల్లిదండ్రులు ఆరోపించారు.

మరణించిన చిన్నారి అహరున్(ఫైల్ ఫొటో), వైద్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న బాధిత కుటుంబ సభ్యులు

డ్యూటీలో ఉన్న నర్సింగ్ స్టాఫ్ బాలుడిని పరీక్షించారు. శుక్రవారం ఉదయం వైద్యుడు ఇస్మాయిల్ వచ్చి బాలుడిని పరీక్షించగా అప్పటికే బాలుడు మృతిచెందాడు. వైద్యుల నిర్లక్ష్యం వల్లే తమ కుమారుడు మృతిచెందాడని ఆరోపిస్తూ ఆస్పత్రి వద్ద బాలుడి తల్లిదండ్రులు, కుటుంబీకులు ఆందోళనకు దిగారు. గురువారం రాత్రి విధుల్లో ఉన్న డాక్టర్ తన గదిలో నిద్రపోయి ఉదయం వరకు రాలేదని, తమ కుమారుడి మరణానికి కారణం అయిన డాక్టర్, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆస్పత్రి వద్దకు చేరుకుని న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. అనంతపురం జిల్లా ఇన్‌ఛార్జి డిసిహెచ్ఎస్ డేవిడ్ సెల్వరాజ్ ఆధ్వర్యాన ఉరవకొండ ఆస్పత్రిలో విచారణ చేపట్టారు. వైద్యుడు ఇస్మాయిల్, స్టాఫ్ నర్స్ ప్రియాంకను విచారించి రాత పూర్వకంగా వివరణ తీసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ బాలుడు మృతి ఘటన విచారకరమన్నారు. నివేదికను వైద్య ఆరోగ్య శాఖ రాష్ట్ర డైరెక్టర్, జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామని చెప్పారు. వారి ఉత్తర్వుల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నేడు మిట్టల్ స్టీల్‌ప్లాంట్‌పై ప్రజాభిప్రాయ సేకరణ

- నిర్వాసితుల సమస్యలు పరిష్కరించకుండానే ముందుకు
- చట్టాలు, న్యాయస్థానాల తీర్పుల ఉల్లంఘన

ప్రజాశక్తి - నక్కపల్లి (అనకాపల్లి)

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలో బుచ్చిరాజుపేట, చందనాడ, డిఎల్.పురం, రాజయ్యపేట, వేంపాడు గ్రామాల్లో ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా లిమిటెడ్‌కు కేటాయించిన 2200 ఎకరాల విస్తీర్ణంలో ప్రతిపాదించబడిన 8.2 ఎంటిపిఎ (సాలిన మిలియన్ టన్నులు) సామర్థ్యం కలిగిన గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ (ఐఎస్‌పి)పై ప్రభుత్వం ముందుకెళ్తోంది. ఈ ప్రాజెక్టులో భాగంగా రూ.67,345 కోట్ల వ్యయంతో స్థాపన, అభివద్ధి పనులు చేపట్టేందుకు ఎపి కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో శనివారం నక్కపల్లి మండలం చందనాడ గ్రామం (పాటిమీద) దగ్గర పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ సమావేశం నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. నిర్వాసితుల సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించకుండానే ప్రభుత్వం ఈ ప్రజాభిప్రాయ సేకరణకు దిగింది. 400 మందితో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసింది.

బుచ్చిరాజుపేట, చందనాడ, డిఎల్.పురం, రాజయ్యపేట, వేంపాడు రెవెన్యూ గ్రామాల్లో చేపట్టిన భూసేకరణలో భూములు, ఇళ్లు కోల్పోయిన రైతులు, మత్స్యకారులు, ఇతర వృత్తిదారులు, పేదలకు ఇప్పటికీ పూర్తిస్థాయిలో పరిహారం చెల్లించలేదు. డి.పట్టా భూముల్లోని చెట్లకు, సాగు భూములకు, అందులోని చెట్లకు పరిహారం జమ చేయలేదు. బాధితులకు నష్ట పరిహారం ఇవ్వకుండా మిట్టల్ స్టీల్‌ప్లాంట్‌కు పెద్ద మొత్తంలో భూములు కేటాయించి, పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం చట్ట విరుద్ధమని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు అన్నారు. ఇఐఎ రిపోర్టులో పేర్కొన్న అంశాలు వాస్తవికతకు దూరంగా, తప్పుల తడకగా ఉన్నాయి. పర్యావరణ అనుమతులకు సంబంధించిన విషయాలపై గ్రామసభలు నిర్వహించకుండా, సంప్రదింపుల కమిటీలు ఏర్పాటు చేయకుండా ఏకపక్షంగా వ్యవహరించడం 2013 భూసేకరణ చట్టాన్ని తుంగలో తొక్కడమే అవుతుంది. తీర ప్రాంతంలో ఈ ప్లాంట్ ఏర్పాటు చేస్తే ఎనిమిది గ్రామాల్లో సముద్ర వేటపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వేలాది మంది మత్స్యకారులు జీవనం కోల్పోతారు.

సింహ వాహనంపై శ్రీవారు

- ఆకట్టుకున్న కళారూపాలు

ప్రజాశక్తి - తిరుమల

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో మూడోరోజైన శుక్రవారం ఉదయం మలయప్పస్వామి సింహ వాహనంపై యోగనరసింహుడి రూపంలో శ్రీవారిని ఊరేగించారు. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా సాగింది రాత్రి ముత్యపు పందిరి వాహనంపై శ్రీవారిని ఊరేగించారు. వాహనసేవలో వివిధ రాష్ట్రాల కళాకారులు ప్రదర్శించిన కళారూపాలు ఆకట్టుకున్నాయి. మొత్తం తొమ్మిది రాష్ట్రాలకు చెందిన 20 బృందాలు, 557 మంది కళాకారులు పాల్గొని తమ కళను ప్రదర్శించారు. గుస్సడీ నృత్యం (తెలంగాణ), తిప్పని (గుజరాత్), లవణి (మహారాష్ట్ర), భరతనాట్యం, నవదుర్గ, కూచిపూడి (ఆంధ్రప్రదేశ్), బిహు నృత్యం (అస్సాం), సంపల్పురి నృత్యం (ఒడిశా), గౌరాసుర్ (ఝార్ఖండ్), శ్రీ వెంకటేశ్వర మహాత్మ్యం (కర్ణాటక), ఢాక్ నృత్యం (పశ్చిమ బెంగాల్) మొదలైన కళా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

శ్రీవారిని దర్శించుకున్న మాజీ సిజెఐ ఎన్‌వి రమణ

విఐపి విరామ సమయంలో సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్‌వి రమణ, మాజీ టిటిడి ఇఒ ఎల్‌వి సుబ్రమణ్యం వేర్వేరుగా శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం, తీర్థప్రసాదాలు అందజేశారు.

ఘాట్‌రోడ్డులో ద్విచక్ర వాహనాలు నిలిపివేత

తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం నిర్వహించే గరుడ సేవకు శనివారం ఉదయం నుంచి సోమవారం ఉదయం వరకు ఘాట్‌రోడ్డులో ద్విచక్ర వాహనాలను నిలిపివేస్తున్నట్లు టిటిడి పేర్కొంది. బ్రహ్మోత్సవాల్లో అత్యాధునిక డ్రోన్ కెమెరాలతో గరుడసర్కిల్, అలిపిరి టోల్‌గేటు, పార్కింగ్ ప్రదేశాలను డ్రోన్ కెమెరాలతో నిరంతర నిఘా ఉంచినట్లు పేర్కొంది.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

- ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆశా వర్కర్లకు కనీస వేతనాలు చెల్లించాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్‌ని ఆశా వర్కర్లుగా మార్పులు చేయాలని ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్‌కు, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి, ఇతర నాయకులు వినతి పత్రాన్ని శుక్రవారం అందజేశారు.

నాణ్యమైన యూనిఫాం అందజేయాలని, రూ.20 వేలు దహసన సంస్కారాల ఖర్చులు, నాణ్యమైన సెల్ ఫోన్ ఇవ్వాలని, జనాభా సంఖ్యకు తగ్గట్టుగా ఆశాల పోస్టులు పెంచాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఆశా వర్కర్లతో పెన్షన్ల పంపిణీ చేయించరాదని, ప్రమాదవశాత్తు, అనారోగ్యంతో చనిపోయిన ఆశాల స్థానంలో కుటుంబంలో అర్హులైన వారిని నియమించాలని డిమాండ్ చేశారు. కమిషనర్ స్పందిస్తూ.. సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, పెన్షన్లు పంపిణీ చేయాల్సిన అవసరం లేదన్నారని తెలిపారు.

ఐఎస్ఎ రాష్ట్ర అధ్యక్షునిగా అచ్యుత్ రామయ్య

- నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

అచ్యుత్ రామయ్య

ఇండియన్ సొసైటీ ఆఫ్ ఎనస్తేషియాలజీ (ఐఎస్ఎ) రాష్ట్ర కార్యవర్గం (2025) ఎన్నికైనట్లు చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ డాక్టర్ ఉప్పులేటి తారకప్రసాద్ తెలిపారు. అధ్యక్షుడిగా డాక్టర్ ఎర్రంశెట్టి అచ్యుత్ రామయ్య, ఉపాధ్యక్షుడుగా డాక్టర్ డి.వి.మహేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ అల్లు పద్మజ, డాక్టర్ డి.రాజశేఖర్, డాక్టర్ కె.అపరంజి, డాక్టర్ సిహెచ్.రాకేష్, డాక్టర్ పోడూరి అనిల్ కుమార్, డాక్టర్ కె.వినీలనాథ్, డాక్టర్ ఉదయ్ శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు డాక్టర్ తారక ప్రసాద్ తెలిపారు. నూతన కార్యవర్గాన్ని ఐఆర్‌సిఎఫ్ చైర్మన్ డాక్టర్ ఎస్ఎస్‌సి.చక్రారావు, ఐఎస్ఎ జాతీయ పూర్వ అధ్యక్షులు డాక్టర్ ఎ.కామేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ సూరిశెట్టి శ్రీనివాస్, డాక్టర్ మదన్‌మోహనరెడ్డి తదితరులు అభినందించారు.

అన్నవరం సమీపంలో అగ్నిప్రమాదం

- మూడు షాపులు దగ్ధం

ప్రజాశక్తి - శంఖవరం

అన్నవరంలోని రత్నగిరిపై శుక్రవారం తెల్లవారుజామున జరిగిన అగ్ని ప్రమాదంలో మూడు షాపులు దగ్ధమయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు రత్నగిరిపై పశ్చిమ రాజగోపురం సమీపంలో కొన్ని ప్రయివేటు షాపులున్నాయి. ఒక యజమాని ఈ షాపుల వెనుక అనధికారికంగా గొడౌన్‌ను నిర్వహిస్తున్నారు. అందులో ఫ్రిజ్, ఇతర ప్లాస్టిక్ వస్తువులను ఉంచారు. విద్యుత్ హెచ్చుతగ్గుల కారణంగా ఈ గొడౌన్‌లో శుక్రవారం తెల్లవారుజామున షార్ట్ సర్క్యూట్ సంభవించి మంటలు చెలరేగాయి. ప్రమాద ఘటన తెలిసిన వెంటనే దేవస్థానం ఆలయ అధికారులు, సెక్యూరిటీ వెంటనే అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేశారు.

శ్రీలంక జైలు నుంచి మత్స్యకారులు విడుదల

ప్రజాశక్తి - కాకినాడ

నాగేశ్వరరావు, కె.శ్రీనువెంకటేశ్వర్, బుర్రయ్య, పంతాడి బ్రహ్మానందం

శ్రీలంక జాఫ్నా జైలులో 52 రోజులపాటు నిర్బంధంలో ఉన్న కాకినాడకు చెందిన నలుగురు మత్స్యకారులు కె.శ్రీనువెంకటేశ్వర్, కర్రి నూకరాజు బుర్రయ్య, చందా నాగేశ్వరరావు, పంతాడి బ్రహ్మానందం... జైలు నుంచి విడుదలై స్వదేశానికి చేరుకోనున్నారు. వీరు ఫిషింగ్ ట్రాలర్ కొనుగోలు నిమిత్తం ఆగస్టులో తమిళనాడు రాష్ట్రం నాగపట్నం వెళ్లారు. బోటు కొనుగోలు చేసి ఆగష్టు 4న తిరిగి వస్తుండగా, నావిగేషన్ లోపం కారణంగా శ్రీలంక జలాల్లోకి ప్రవేశించారు. దీనితో శ్రీలంక నేవీ వారిని అదుపులోకి తీసుకొని జాఫ్నా జైలులో ఉంచింది. జాఫ్నాలోని కయిట్స్ సివిల్ కోర్టు సెప్టెంబర్ 12న వారి విడుదలకు ఆదేశాలు జారీ చేసి, పడవను కూడా తిరిగి ఇవ్వాలని ఆదేశించింది. అనుసంధాన లోపాలు, ప్రక్రియల ఆలస్యం కారణంగా వారి స్వదేశ ప్రవేశం ఈ నెల 25 వరకు వాయిదా పడింది. ఎంపి సానా సతీష్‌బాబు, ఎపి భవన్ కమిషనర్ డాక్టర్ అర్జా శ్రీకాంత్, శ్రీలంక కోస్ట్ గార్డ్ కమాండర్ దినేష్ జేతో మాట్లాడారు. దీంతో కోర్టు నుంచి మళ్లీ స్పష్టమైన అనుమతులు పొందిన అనంతరం, మత్స్యకారులను సెప్టెంబర్ 26 మధ్యాహ్నం 2 గంటలకు విడుదల చేస్తున్నట్టు తెలిపారు. శ్రీలంక నౌకాదళం అంతర్జాతీయ సముద్ర సరిహద్దు రేఖ వరకు తీసుకొచ్చి, భారత కోస్ట్ గార్డ్ అధికారులకు శుక్రవారం సాయంత్రం అప్పగించారని ఎంపి సానా సతీష్ తెలిపారు.

వెలువడినది



రాజకీయ పరిణామాలపై నివేదిక

2025 సెప్టెంబర్ 13-15 తేదీలలో న్యూఢిల్లీలో జరిగిన పార్టీ కేంద్ర కమిటీ సమావేశం ఆమోదించినది.

రూ. 10/-

ప్రతులకు
ప్రజాశక్తి బుక్‌హౌస్
డోరు నెం.27-1-54, కారల్‌మార్క్స్‌రోడ్, విజయవాడ - 2
ఫోన్ : 9490099061, 9490099057

బ్రాంచీలు
విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు

సంపాదకీయం

'సమున్నత' విద్య!

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) ప్రతిపాదించిన అభ్యాస ఫలితాల ఆధారిత పాఠ్య ప్రణాళిక ముసాయిదా (ఎల్‌ఒసిఎఫ్) విశ్వవిద్యాలయాల స్వయంప్రతిపత్తిలోకి చొరబడటమే తప్ప వేరేమీ కాదు. ప్రముఖ విద్యావేత్త, చరిత్రకారిణి రొమిలా థాపర్ వ్యాఖ్యానించినట్టు ఎల్‌ఒసిఎఫ్ విద్య నాణ్యతను పలుచన చేయడాన్ని సూచిస్తుంది. ఈ ముసాయిదా, ఉన్నత విద్యలో విద్యార్థులను ప్రశ్నలు – జవాబుల ఫార్మాట్లకే పరిమితం చేస్తుందని, విద్యార్థుల్లో క్లిష్టమైన ప్రశ్నలను లేవనెత్తడాన్ని ప్రోత్సహించడానికి బదులుగా బట్టీపట్టే విధానంగా మార్చే ప్రమాదం ఉందని ఆమె చేసిన హెచ్చరికను ప్రతి ఒక్కరూ సీరియస్ గా తీసుకోవాలి. ఏం బోధించాలి.. ఏం పరిశోధించాలి అనే నిర్ణయాలు ఆయా యూనివర్సిటీలదే తప్ప ప్రభుత్వమో లేదా మరేదైనా సంస్థ పైనుండి పెత్తనం చేస్తామనడం తగదు. ప్రతి విభాగంలోనూ ఏం బోధించాలి, ఎలా బోధించాలి అనేది ఆయా యూనివర్సిటీ సిలబస్, కరిక్యులమ్ వంటివాటిపై ఆధారపడి ఉంటుంది తప్ప ప్రభుత్వం నిర్దేశించకూడదు. అవి విద్యా రంగ నిపుణులు, అత్యాధునిక జ్ఞానం కలిగిన వారికి సంబంధించినవే కానీ పాలనా వ్యవహారాల్లో తలమునకలైవుండే రాజకీయ నేతలకు కాదు. అకడమీషియన్లు చేయాల్సిన పనులు బ్యురోక్రాట్లు లేదా పొలిటీషియన్లు చేయాలనుకోవడం మూర్ఖత్వమే అవుతుంది. ఇలాంటి సందర్భాల్లో ఎవరికైనా చిన్నప్పుడు చదువుకున్న 'కుక్క–గాడిద' కథ గుర్తుకొస్తుంది.

యుజిసి ముసాయిదా పత్రంలో, 'ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్'పై స్పష్టత లేకపోవడం, విద్యాపరమైన భాగం లేకపోవడం అభ్యంతరకరమైన విషయం. ఈ భావన ఏమిటో వివరించేందుకు సరైన నిర్వచనం లేదా విశ్లేషణాత్మక ఫ్రేమ్‌వర్క్ కూడా లేదని విద్యావేత్తలు చెబుతున్నారు. పైపెచ్చు 'ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్'ను హిందూ సహకార అంశం అన్న భావనను యుజిసి ముందుకు తేవడం దారుణం. ఇటువంటి అంశాలపై విధానపరమైన ముసాయిదాలను విశ్వవిద్యాలయాలకు పంపేటపుడు విద్యావిషయక ప్రాధాన్యతే కీలకమైనదిగా ఉండాలి. అలా కాకుండా ఒక భావజాలాన్ని బలవంతంగా రుద్దేందుకు యత్నించడం అధికార దుర్వినియోగమే అవుతుంది. సింధు లోయ నాగరికత సహా భారత దేశ చరిత్ర, రెండు శతాబ్దాలపాటు వలస పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్యం కోసం సాగిన మహెూద్యమం గురించిన అంశాలు ఎన్నో వున్నాయి. చరిత్ర, సంస్కృతి మాత్రమేగాక యావత్ విద్యావిషయక అంశాలపై శాస్త్రీయత ప్రాతిపదికగా పరిశోధనలు, విశ్లేషణలూ జరగాలి. అందుకు విశ్వవిద్యాలయాలు అత్యున్నత స్థాయి వేదికలు కావాలి. అక్కడ విశ్వవ్యాపితమైన లౌకిక భావనలు పరిఢవిల్లాలి తప్ప అవి సంకుచితత్వంతో కునారిల్లరాదు.

ఉన్నత విద్యా రంగంలో భారత్ ఎన్నో మైలురాళ్లను దాటింది. స్వాతంత్ర్యం సిద్ధించిన తొలినాళ్లలోనే అభివృద్ధి చేసిన ఐఐటిలు ప్రపంచ ఖ్యాతిని ఆర్జించాయి. వైద్య పరిశోధనలో ఎయిమ్స్ ప్రముఖమైన సంస్థ. నాటి ఆర్యభట్టు నుండి ఈనాటి ఇస్రో వరకు భారత ఖ్యాతి దిగంతాలు వ్యాపించినదే! వివిధ రాష్ట్రాలలోని అనేక విశ్వవిద్యాలయాలు పేరెన్నికగన్నాయి. విద్యా నైపుణ్యాలను వృద్ధిగావించడమే పరమావధిగా నడుస్తున్న ఉన్నత విద్యా రంగంలో జోక్యం చేసుకోవడానికి నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గవర్నర్ల ద్వారా సకల ప్రయత్నాలూ చేస్తోంది. వివిధ రాష్ట్ర విశ్వవిద్యాలయాల ఛాన్సెలర్ల హెూదాలో గవర్నర్లు అటువంటి కుట్రలకు పాల్పడడం జగమెరిగిన సత్యం. ఉన్నత విద్యారంగాన్ని మతతత్వ పూరితం చేయాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాల్లో భాగంగానే యుజిసి తాజాగా ఎల్‌ఒసిఎఫ్ ముసాయిదాను రాష్ట్రాలకు పంపింది. విశ్వవిద్యాలయాల స్వయంప్రతిపత్తిలోకి చొరబడే ప్రయత్నాలను విద్యార్థులు, అధ్యాపకులు, విద్యావేత్తలు, ఈ రంగంలోని వారంతా ఒక్కటై తిప్పికొట్టాలి. విశ్వవిద్యాలయాలను, ఉన్నత విద్యను సమున్నతంగా నిలపడమే లక్ష్యంగా ఈ ప్రక్రియ సాగాలి.

మహనీయుల మాట

నాగరికతకు నిజమైన పరీక్ష జనాభా లెక్కలు కాదు. నగరాల పరిమాణం కాదు. పంటలు కాదు. దేశం ఎలాంటి మనిషిని ఉత్పత్తి చేస్తుందనేది.

- రాజా రామ్‌మోహన్‌రాయ్, సంఘ సంస్కర్త.

వధ్యశిలపై సత్యం - ఊహించిన ప్రతీకారం

వ్యాఖ్య

భారత దేశంలో ఒకప్పుడు విడ్డూరంగా కనిపించిన పరిణామాలు ఇప్పుడు ఎంత మామూలు వ్యవహారాలుగా తయారైనాయంటే అవి ఇంకెంత మాత్రం ఒకప్పటిలా ప్రజలను దిగ్భ్రాంతికి గురి చేయడం లేదు. మన రిపబ్లిక్ రాజ్యాంగాన్ని ఆమోదించిన తర్వాత భావ ప్రకటనా స్వేచ్ఛకు రక్షణ కల్పించే 19వ అధికరణం సజీవంగా శక్తివంతంగా వుంది గనక ఇది మనకు కొట్టవచ్చినట్టు కనిపిస్తుంది. పౌరుల హక్కులు పొందుపర్చడంలో మన రాజ్యాంగం ప్రపంచంలోనే పేరు పొందింది. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమనే కితాబు కూడా పొందింది. అయితే ఈ రోజున ఆ పరిస్థితి ఇంకెంతమాత్రం లేదు. ఆర్‌ఎస్‌ఎస్ శూలంతో బిజెపి నాయకత్వంలో అధికారం చేపట్టిన తర్వాత ఆ పరిస్థితి సమూలంగా మారిపోయింది. ముఖ్యంగా మీడియా రంగంలో ఇది కనిపిస్తుంది.

రెండు మీడియా సంస్థలకూ అనేక యూ ట్యూబ్ చానళ్లకు ఇటీవలనే కేంద్ర సమాచార మంత్రిత్వశాఖ నోటీసులు పంపింది. 138 వీడియోలు, 83 ఇన్‌స్టాగ్రాం పోస్టులు తొలగించవలసిందిగా వాటిని ఆదేశించింది. ఇందులో అదానీ గ్రూపునకు సంబంధించిన విమర్శనాత్మక అంశాలు కూడా వుండటమే అప్రతిష్టాకరం. అదానీ సంస్థ దాఖలు చేసిన పరువు నష్టం పిటిషన్‌పై ఆగ్నేయ ఢిల్లీ జిల్లా కోర్టు ఇచ్చిన ఉత్తర్వును ఆ నోటీసు ఉటంకించింది. మానవ హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన కేసుల్లో ఎన్నడూ లేనంత వేగంగా ఈ విషయంలో ప్రభుత్వం స్పందించిందన్నమాట

అలా మొదలైంది...

ఈ ఏకపక్ష ఉత్తర్వు ఇచ్చే సమయంలో ఢిల్లీ కోర్టు క్షణమైనా ఆలోచించలేదు. ఈ విషయంలో జరిమానాకు గురైన జర్నలిస్టులు వారి వెబ్‌సైట్ల వైపు వాదనలు వినడానికే సిద్ధపడలేదు. ఈలోగా న్యాయ సంబంధమైన అధికారాలు కూడా గల సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజస్ బోర్డు (సెబీ) పెట్టుబడుల మార్కెట్ నిబంధనల ఉల్లంఘనపై వచ్చిన తీవ్ర ఆరోపణల విచారణకు వెనకడుగు వేసింది. వాటిపై నిజానికి చాలా వేగంగా దర్యాప్తు జరపాల్సి వుంటుంది. హిండెన్‌బర్గ్ నివేదిక అదానీ గ్రూపు తప్పులనే వాటిని బహిర్గతం చేసిన తర్వాత వాటిపై బాగా దృష్టి పెరిగింది. అయినా సరే సెబీ అదానీలు ఎలాంటి తప్పు చేయలేదని ప్రకటించేసింది.

> ఇవి చీకటి రోజులు. ఈ నయా ఫాసిస్టు కాలంలో వార్తలు, సత్యం, సహేతుకతలను వధ్యశిలపై తెగనరకడం జరిగిపోతున్నది. డోనాల్డ్ ట్రంప్ న్యూయార్క్‌టైమ్స్ (ఎన్.వై.టి) పై 150 కోట్లకు పరువు నష్టం దావా వేశారు. పత్రికా వ్యతిరేక దాడి వ్యూహంలో భాగంగా ట్రంప్ వేసిన ఈ కేసులకు తాము తలవంచబోమని ఎన్‌వైటి సిఇవో మెడ్రిత్ కోపిట్ లెవిన్ ప్రకటించడానికి కారణం అదే. అయితే ట్రంప్ ఇండియాలోని తన స్నేహితుడైన మోడీ అడుగుజాడలను అనుసరిస్తున్నాడని లెవిన్ వ్యాఖ్యానించడం ఇందులో కొసమెరుపు.అంతర్జాతీయంగా కూడా పత్రికలపై అణచివేత హింసాత్మక రూపం తీసుకున్నది.

కథనాలు ఉపసంహరించుకోవాలని నోటీసులు అందుకున్న వారిలో న్యూస్ లాండ్రీ, వైర్ సంస్థలతో పాటు జర్నలిస్టులు రవీష్ కుమార్, అజిత్ అంజుమ్, ధ్రువ్ రాఠీ, ఆకాశ్ బెనర్జీ (దేశ్‌భక్త్), పరంజయ్ గుహ ఠాకూర్తాలు వున్నారు. తన కంపెనీ తప్పులను బయటికి రాకుండా చేసుకోవడానికి మోడీ మిత్రుడైన గౌతం అదానీ పరువు నష్టం దావా వేయడమనేది ఏ మాత్రం ఆశ్చర్యం కలిగించదు. మతతత్వ కార్పొరేట్ కూటమి వ్యవహరించే తీరు అలాగే వుంటుంది. అయినా ఇందుకు గురైన మీడియా సంస్థలూ వ్యక్తులూ కూడా తము రాసిన దాన్ని సమర్థించుకున్నారు. ఏ ఆధారం లేకుండా పరిశోధన జరపకుండా రాశారనే అభియోగాన్ని వారు తిరస్కరించారు.

ఇది పూర్తిగా అర్థం కావాలంటే మనం ఇండియాలో మీడియా పరివర్తనకు నేపథ్యమేమిటో చూడాలి. అదానీ ఎన్‌డిటివి ని దాదాపు పూర్తిగా అదుపులోకి తెచ్చుకున్న 2022 డిసెంబరు 30వ తేదీ ఒక పెద్ద మలుపు లాంటిది. అందుకోసం ఆంతకు ముందు ఒక బాకీదారుతో ఆ సంస్థ చేసుకున్న రుణ ఒప్పందంతో ముడిపడిన ఒక క్లాజును వారు ఉపయోగించుకున్నారు. అంతకు ముందు కూడా అంటే 2019 నాటికే రిలయన్స్ దేశవ్యాపితంగా 72 మీడియా చానళ్లను అదుపు చేస్తున్నట్టు ఒక నివేదిక చెబుతున్నది. బహుళ చానళ్ల విశ్వరూపంతో వున్నట్టు వారు సగర్వంగా అడ్వర్టయిజ్‌మెంట్లలో ప్రకటించుకున్నారు. ఈ విధంగా కార్పొరేట్ నియంత్రణలోకి చానళ్లు వెళ్లడం, వార్తా కథనాలను రూపురేఖలను శాసించే శక్తి వారి చేతుల్లో సమకూరడం వైవిధ్యానికీ, మీడియా సంపాదక స్వాతంత్ర్యానికీ మరణశాసనంగా తయారైంది.

అసలు భయం అదే

189 భాషల్లో, మాండలికాల్లో ప్రచురితమయ్యే 22,000 వేల దినపత్రికలతో సహా 1,40,000 పైగా రిజిస్టర్డ్ వార్తాపత్రికలు నడిచే భారతదేశం ఈ రోజున ప్రపంచంలోనే మీడియాకు అతి పెద్ద మార్కెట్‌గా వుంది. 900 ఛానళ్లు వుండగా వాటిలో 350 24/7 వార్తాప్రసారం చేస్తున్నాయి. రేడియోలో వార్తా ప్రసారం అధికారం కేవలం ఆకాశవాణికే వున్నా 850 ఎఫ్.ఎం స్టేషన్లు పనిచేస్తున్నాయి. బ్రాండ్ బ్యాండ్ మెరుపు వేగంతో అందుబాటులోకి రావడం వల్ల డిజిటల్ వార్తా వేదికలు వెల్లువగా వచ్చేశాయి. వీటిలో అనేకం సంప్రదాయక మీడియా సంస్థలకు చెందినవి అయినప్పటికీ కేవలం డిజిటల్ మాత్రమే చేసేవి కూడా పెరిగిపోతూ దేశంలోని 82 కోట్ల మంది ఇంటర్నెట్ వినియోగదారులకు అందుబాటులోకి వచ్చాయి.

జిల్లా కోర్టు ప్రత్యర్థి పక్షంగా ఇచ్చిన ఉత్తర్వులోని ఏకపక్ష ధోరణిని, సమాచార శాఖ దాన్ని ఆఘమేఘాల మీద అమలు చేయడాన్ని అర్థం చేసుకోవాలంటే వేగంగా మారిపోతున్న మీడియా వరణాన్ని మనం అర్థం చేసుకోవాలి. గత కొంత కాలంగా ప్రభుత్వం డిజిటల్, సోషల్ మీడియా కంటెంటుపై పట్టు బిగించాలని అదే పనిగా ప్రయత్నిస్తున్నది. కార్పొరేట్ల యాజమాన్యంలోని మీడియా ప్రాబల్యం వహిస్తున్నప్పటికీ స్వతంత్ర వేదికల విస్తృతి, విశ్వసనీయత, పట్టుదల ప్రభుత్వానికి, కార్పొరేట్ దళారులకు కంపరం పుట్టిస్తున్నది.

అందువల్లనే రిలయన్స్ ఇండస్ట్రీస్, అదానీ గ్రూపు, బెన్నెట్ కాల్మన్, లివింగ్ మీడియా వంటివి అందరినీ కమ్మేసే స్థాయిలో ఉన్నా...మరెన్నిటినో హస్తగతం చేసుకోవడం కోసం పరుగులు పెడుతున్నా స్వతంత్రమైన గొంతు వినిపించేవారిపై నిరతం దాడి కొనసాగుతూనే వుంది. విదేశీ పెట్టుబడులు భారత మీడియా రంగాన్ని మరింతగా మార్చేస్తున్నాయి. ఆయా వ్యవస్థలలోకి ప్రపంచీకరణ ప్రభావాలను జతచేస్తున్నాయి. బహుముఖ యాజమాన్యాల పద్ధతి సర్వసాధారణంగా తయారైంది. భిన్నత్వాన్ని, సంపాదక స్వాతంత్ర్యాన్ని బలహీనపర్చే విధంగా ఆ యాజమాన్యం లోలోపలి పొరల్లోకి చొరబడుతున్నది. 2019లో అదానీ గ్రూపుపై వరుస కథనాల పరంపర ప్రచురించిన దైనిక్ భాస్కర్ హిందీ దినపత్రిక సంపాదకుడిని బలవంతంగా రాజీనామా చేయించారు. ఆ విధంగా పత్రికా స్వాతంత్ర్యంపై ప్రత్యక్ష దాడులతో పాటుగానే ఈ మార్పులు జరుగుతూ వస్తున్నాయి.

ఏకైక మార్గం

ఇవి చీకటి రోజులు. ఈ నయా ఫాసిస్టు కాలంలో వార్తలు, సత్యం, సహేతుకతలను వధ్యశిలపై తెగనరకడం జరిగిపోతున్నది. డోనాల్డ్ ట్రంప్ న్యూయార్క్ టైమ్స్ (ఎన్‌వైటి) పై 150 కోట్లకు పరువు నష్టం దావా వేశారు. పత్రికా వ్యతిరేక దాడి వ్యూహంలో భాగంగా ట్రంప్ వేసిన ఈ కేసులకు తాము తలవంచబోమని ఎన్‌వైటి సిఇవో మెడ్రిత్ కోపిట్ లెవిన్ ప్రకటించాడానికి కారణం అదే. అయితే ట్రంప్ ఇండియాలోని తన స్నేహితుడైన మోడీ అడుగుజాడలను అనుసరిస్తున్నాడని లెవిన్ వ్యాఖ్యానించడం ఇందులో కొసమెరుపు. అంతర్జాతీయంగా కూడా పత్రికలపై అణచివేత హింసాత్మక రూపం తీసుకున్నది. గాజాలో నెతన్యాహు ఐడిఎఫ్ యూదు జాత్యహంకార దళాలు కావాలనే మీడియా కార్యకర్తలను లక్ష్యంగా చేసుకున్నాయి. సత్యాన్ని సమాధి చేసేందుకు సాగిస్తున్న ఈ అంతులేని వలస రాజ్య వ్యూహంలో ఇప్పటికే 270 మంది జర్నలిస్టులు బలైపోయారు.

1988లో నోమ్ చోమ్‌స్కీ, ఎడ్వర్డ్ హెర్మన్‌లు సంచలనాత్మక రచన 'మాన్యుఫాక్చరింగ్ కన్సెంట్' (అంగీకార సృష్టి) వెలువడిన తర్వాత కాలం నుంచి మనం చాలా దూరం వచ్చేశాము. ఆధునిక మీడియాలో ప్రాబల్యం వహించే ప్రచార నమూనా ఏ విధంగా బుర్రలను, చైతన్యాన్ని ఖరాబు చేసే సైద్ధాంతిక సాధనంగా పని చేస్తుందో ఆ పుస్తకంలో విశ్లేషించి చూపారు. ఆ హెచ్చరికలు ఈ రోజున మరింత బిగ్గరగా కళ్లకు కట్టినంత స్పష్టంగా కనిపిస్తున్నాయి. భిన్న భావాల పీక నులమడం, యాజమాన్యం కేంద్రీకరణ, దేశంలో స్వతంత్ర జర్నలిజంపై దాడులు చూస్తుంటే ప్రభుత్వాన్ని దాని కార్పొరేట్ భాగస్వాములనూ ఎంత ఆందోళన, నిస్పృహ ఆవరించాయో తెలుస్తుంది. స్వతంత్ర జర్నలిస్టుల తరహాలోనే ఈ ధోరణులను ప్రతిఘటించడం మన ముందున్న ఏకైక మార్గం.

(సెప్టెంబరు 24 'పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

త్యాగానికి, ధైర్యానికి ప్రతీక భగత్ సింగ్

స్మృతి

భగత్ సింగ్! జ్వలించే నిప్పు కణిక. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల పాలిట సింహ స్వప్నం. అసమానతలపై ఎగసిపడ్డ విప్లవ పతాకం! ఆనాడు ఇంక్విలాబ్ జిందాబాద్ అని నినదిస్తూ దేశ స్వాతంత్ర్యం కోసం తెల్లదొరలపై భగత్ సింగ్ ప్రభృతులు చేసిన తిరుగుబాటు యావత్ దేశాన్ని ఆకర్షించింది. భారతమాత విముక్తి కోసం కేవలం 23 ఏళ్ల వయస్సులోనే నవ్వుతూ ఉరి కొయ్యను ముద్దాడారు. సామ్రాజ్యవాద, మతోన్మాద వ్యతిరేక పోరాటంలో భావి తరాలకు దిక్సూచిగా నిలిచారు.

భగత్ సింగ్ పంజాబ్ రాష్ట్రంలోని ఖత్కల్ ఖలీ అనే గ్రామంలో 1907 సెప్టెంబర్ 28న సర్దార్ కిషన్ సింగ్, విద్యావతి దంపతులకు జన్మించాడు. 1919లో జలియన్‌వాలా బాగ్ ఉదంతం జరిగినప్పుడు భగత్ సింగ్ వయస్సు సరిగ్గా పన్నెండేళ్లు. కుటుంబ సభ్యులతో కలిసి లాహోర్ నుండి అమృత్‌సర్ లోని జలియన్‌వాలా బాగ్‌లో భారతీయుల నెత్తురుతో తడిచిన నేలను సందర్శించి చలించిపోయాడు భగత్ సింగ్. చిన్న వయసులోనే దేశం పట్ల ప్రజల పట్ల మక్కువ పెంచుకున్నాడు.

జి. రామన్న

స్వాతంత్ర్య సంగ్రామంలోకి...

గాంధీ ఇచ్చిన సహాయ నిరాకరణ పిలుపుకు ఆకర్షితుడై భగత్ సింగ్ ఆ ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొన్నాడు. సహాయ నిరాకరణ ఉద్యమాన్ని అర్ధంతరంగా మధ్యలో నిలిపి వేయడంతో తీవ్ర అసంతృప్తి చెందాడు. 1926లో లాహోర్ కేంద్రంగా తన సహచరులైన చంద్రశేఖర్ ఆజాద్, భగవతి చరణ్, బటుకేశ్వరదత్, అష్ఫకుల్లాఖాన్, శివవర్మ లాంటి వారితో కలిసి విప్లవకారుల బహిరంగ వేదికను భగత్ సింగ్ నాయకత్వంలో ఏర్పాటు చేశారు. దాని పేరే నౌ జవాన్ భారత సభ. దీనికి భగత్ సింగ్ ప్రణాళిక రాస్తూ దేశంలో 90 శాతం జనాభా కోసం స్వరాజ్యం సాధించడం సభ లక్ష్యం. యువకులను, రైతులను, కార్మికులను చురుగ్గా రాజకీయాల్లోకి సమీకరించింది. మత రాజకీయాలకు అతీతంగా సోషలిజం పట్ల సంపూర్ణ విశ్వాసం ప్రకటించింది. తమ రాజకీయ కార్యక్రమంలో మత సామరస్యం ముఖ్యమైన అంశమని సభ ప్రకటించింది. విప్లవాన్ని కొనియాడుతూ ఇంక్విలాబ్ జిందాబాద్, హిందూస్థాన్ జిందాబాద్ అంటూ నినాదాలు ఇచ్చింది సభ.

నేడు భగత్‌సింగ్ జయంతి

స్వాతంత్ర్యం అంటే బ్రిటిష్ పాలకుల నుండి విముక్తి పొందడమే కాదు, సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించాలి. ప్రజలందరూ సామరస్యంతో మానసిక బానిసత్వం నుండి బయటపడిన రోజునే మనం సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించినట్లని భావించాడు భగత్ సింగ్. అంతేకాదు స్వాతంత్ర్యం అంటే అధికార మార్పిడి కాదని ఒక మనిషిని ఇంకో మనిషి, ఒక జాతిని ఇంకో జాతి దోపిడీ చేసే వ్యవస్థను పూర్తిగా రద్దు చేయడమేనన్నాడు.

గో బ్యాక్ సైమన్ కమిషన్

1928లో భారత రాజకీయ పరిస్థితులను పరిశీలించడానికి జాన్ సైమన్ ఆధ్వర్యంలో బ్రిటిష్ ప్రభుత్వం ఒక కమిషన్ నియమించింది. దీంట్లో ఒక్క భారతీయుడు కూడా లేకపోవడంతో ఇది అన్యాయమని కమిషన్‌కు వ్యతిరేకంగా లాలా లజపతి రాయ్ 'గో బ్యాక్ సైమన్ కమిషన్' అంటూ నిరసన తెలిపారు. నిరసన సమయంలో పోలీసుల చేతుల్లో తీవ్ర గాయాల పాలైన లాలా లజపతి రాయ్ నెల రోజుల్లో మరణించారు. దీనికి ప్రతీకారం తీర్చుకోవాలని భగత్‌సింగ్ బృందం నిర్ణయించింది. రాయ్ మరణానికి కారణమైన బ్రిటిష్ పోలీస్ అధికారి స్కాట్‌ను ఎలాగైనా చంపాలని నిర్ణయించారు. మిత్రుడు ఇచ్చిన పొరపాటు సమాచారంతో సాండర్స్ అనే ఒక పోలీస్ అధికారిని కాల్చిచంపి బ్రిటిష్ ప్రభుత్వానికి ఒక హెచ్చరిక పంపారు. సాండర్స్ కేసులో ప్రధాన నిందితులుగా చేర్చిన కోర్టు వారికి ఉరి శిక్ష విధించింది.

కులం, మతం పట్ల భగత్ సింగ్

విశ్వమానవ సౌభ్రాతృత్వం కోసం మనుషులంతా ఒక్కటే అనే భావన కోసం భగత్ సింగ్ గట్టిగా నిలబడ్డాడు. స్వాతంత్ర్య పోరాటానికి, దేశ ప్రగతికి కులతత్వం పెద్ద అవరోధం అన్నాడు. అంటరానివాడు అని కొంతమందిని చదువుకు, ఊరికి దూరంగా ఉంచడం అత్యంత హేయమైన చర్య అన్నాడు. మతోన్మాదం పట్ల యువత ఎంత అప్రమత్తంగా ఉండాలో చెప్పాడు. ఈ దేశం లౌకిక దేశంగా ఉండాలని ఆయన పదేపదే ప్రస్తావించాడు. వాస్తవానికి భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ లకు ఉరి వేయాల్సింది మార్చి 24న కానీ ఒక రోజు ముందు అది కూడా సూర్యాస్తమయం తర్వాత లాహోర్ సెంట్రల్ జైలులో ఉరి తీశారు.

యువత ఆలోచనలో మార్పు

ఈ వ్యవస్థలో తమకు పరిష్కారం దొరకదనే సత్యాన్ని యువత ఇప్పుడిప్పుడే గ్రహిస్తున్నది. కొత్త మార్గాలను అన్వేషిస్తున్నది. ఇటీవల కాలంలో అమెరికా, ఆస్ట్రేలియా, యూరప్ దేశాల్లో నిర్వహించిన అనేక సర్వేల్లో నూటికి అరవై శాతానికి పైగా యువత సోషలిజం, కమ్యూనిజం కావాలనే భావన వ్యక్తం చేశారు. ప్రస్తుత పాలనపై అసంతృప్తి రోజు రోజుకు పెరుగుతోంది. ఇప్పుడున్న వ్యవస్థను మార్చాలనే వారి సంఖ్య గణనీయంగా పెరుగుతున్నది. నిరుద్యోగం, ధరలు, అవినీతి, ఆర్థిక సంక్షోభం వంటి సమస్యలు ఒక వలయంగా ఒక దాని తర్వాత ఒకటి వరుసగా వస్తున్న నేపథ్యంలో దీనికి విరుగుడు గురించి ఆలోచన పెరిగింది. ఇప్పుడున్న పెట్టుబడిదారీ వ్యవస్థ నిరుద్యోగ సమస్యను పరిష్కరించకుండా మనుగడ లేదని భావిస్తున్న నేపథ్యంలో పాలకులు తిరోగామి శక్తులను ఆశ్రయిస్తున్నారు. కులం, మతం, రంగు, జాతి, జెండర్, ప్రాంతం, భాష పేరుతో విభజించి తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకుంటున్నారు. కానీ ఇది ఎంతోకాలం సాగదు. భగత్ సింగ్ కోరుకున్న సమసమాజం కోసం యువత పోరాడక మానరు. దోపిడీ పీడన లేని, అసమానతలు లేని సమాజాన్ని సోషలిజం మాత్రమే అందిస్తుందనే వాస్తవాన్ని తెలుసుకోక మానరు. భగత్ సింగ్ నిజమైన వారసులుగా సామ్రాజ్యవాద, మతోన్మాద వ్యతిరేక పోరాట వారసత్వాన్ని కొనసాగిద్దాం.

/వ్యాసకర్త డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి, సెల్ : 9177590726 /

ఆలోచన రేకెత్తించిన 'దసరా ఉత్సవాలు'

సమీక్ష

'దసరా సాంస్కృతిక ఉత్సవాల నిర్వహణ కమిటీ' ఇటీవల విజయవాడలో రెండు రోజుల పాటు నిర్వహించిన కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకోవడమేగాక ఆలోచింపచేశాయి. ప్రత్యామ్నాయ సంస్కృతి కోసం...సమాజ పురోగతిని ఆశించే నగరంలోని 11 అభ్యుదయ మహిళా సంస్థలు, ఎంబివికె, సేఫ్, తరుణీ తరంగాలు, ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ (మహిళ), స్పృహాప్తి, భారత మహిళా మండలి, ఇన్నర్‌వీల్ విజయవాడ సన్‌షైన్, ఇన్నర్‌వీల్ మిడ్‌టౌన్, జన శిక్షణా సంస్థాన్, వన్ ఎర్త్ వన్ లైఫ్, నిర్భయ క్రాంతి మహిళా మండలి సంయుక్తంగా ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నాయి.

2025 దసరా ఉత్సవాలలో 'హింసారహిత సమాజం–పర్యావరణ పరిరక్షణ' అనే థీమ్ ఆధారంగా మహిళా సాధికారత, హింస, సామాజిక సమస్యలు, మాదకద్రవ్యాలు, పోర్నోగ్రఫీ, అవినీతి, మత సామరస్యం, ట్రాఫికింగ్ మొదలైన అంశాలతో వివిధ రకాల సాంస్కృతిక పోటీలు నిర్వహించాం.

18వ తేదీన పీబి సిద్ధార్థ ఆడిటోరియంలో టీం సభ్యురాలు భారతీదేవి (స్పృహాప్తి) బృందం బాల్యం నుండి ముది వయసు వరకు సమాజంలో మహిళలు ఈనాటికీ ఎదుర్కొంటున్న సవాళ్లు మార్పులు విజయాలను ప్రతిబింబిస్తూ "క్లిప్ ఆర్ట్" పద్ధతిలో తయారుచేసిన బొమ్మల కొలువును ఏర్పాటు చేసింది. ఇన్నర్‌వీల్ సన్‌షైన్ బబితాజైన్ బృందం దాండియా నృత్యం, ఎంబివికె బృందం దాండియా నృత్యం, సిద్ధార్థ మహిళా కళాశాల విద్యార్థులు మాదకద్రవ్యాలపై 'హెచ్చరిక' నాటిక ప్రదర్శించారు. పోటీలలోనూ, ప్రదర్శనలోనూ హింస, మాదకద్రవ్యాలు, పర్యావరణ పరిరక్షణ, మహిళా సాధికారత అనే అంశాలను కేంద్రంగా చేసుకొని కళారూపాలు ప్రదర్శించారు.

కె. స్వరూపరాణి

19వ తేదీన మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో హైదరాబాద్ నుండి విచ్చేసిన కుమారి జి.హరిత భరతనాట్యంతో పోటీలు ప్రారంభమయ్యాయి. క్లాసికల్, వెస్ట్రన్, జానపద నృత్యాలు, దేశభక్తి, అభ్యుదయ, జానపద పాటలు, లఘు నాటికలు, రీల్స్, ఒక నిమిషం స్ఫూర్తిదాయక ప్రసంగం పోటీలు జరిగాయి. విజయ ఇన్‌స్టిట్యూట్ నర్సింగ్ కాలేజీ కేరళ బృందం తిరువైది నృత్యం (ఓనం), ఉత్సవాల నిర్వహణ కమిటీ సభ్యులు ప్రదర్శించిన మూఢనమ్మకాలు, సామాజిక సమస్యలపై బుర్రకథ, మహిళా సమస్యలపై లఘునాటిక ప్రదర్శనలు సందేశాత్మకంగా ఉన్నాయి. తొమ్మిది కాలేజీలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన తొమ్మిది మంది విశిష్ట మహిళల వేషధారణలు, ఏకపాత్రలు నవరాత్రుల ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సోఫియా ఖురేషి, సునీత విలియమ్స్, వందనా శివ, యూసఫ్ మలాలా, రుక్మాబాయి, రచయిత్రి మొల్ల, దువ్వూరు సుబ్బమ్మ, అయ్యల సోమయాజుల లలిత, శాంతా సిన్హా పాత్రలకు వారు జీవం పోశారు.

ఒక నిమిషం స్పీచ్ క్యాటగిరీలో పేర్కొన్న అంశాలు ఆలోచింపచేశాయి. ట్రాఫిక్ రూల్స్ పాటించడం ఎంత అవసరమో, పాటించకపోవడం వలన జరిగే ప్రమాదాల గురించి చేసిన చిరు ప్రసంగం ఆకట్టుకుంది. ప్రకృతి వైపరీత్యాలు, పంటకు గిట్టుబాటు లేక తీవ్రమైన ఇబ్బందులతో రైతు ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు వివరిస్తూ చేసిన ఒక నిముషం స్పీచ్ ఆలోచింపచేసింది. రైతు మనుగడ లేకపోతే మన సొసైటీ తీవ్ర నష్టాలను ఎదుర్కొంటుందంటూనే రైతు ఈతిబాధల గురించి వివరించారు. మహిళలకు రాజ్యాంగం కల్పించిన సమాన హక్కులు అమలు కావడంలేదని దీనివలన సమాజాభివృద్ధి కుంటుపడుతుందని మరో పార్టిసిపెంట్ పేర్కొన్నారు.

లఘు నాటికల క్యాటగిరీలో తల్లి చెప్తున్నా లెక్క చేయకుండా కాలేజీ విద్యార్థి హెల్మెట్ లేకుండా వెళ్లడం వలన జరిగిన ప్రమాదం, ట్రాఫిక్ రూల్స్ ఫాలో అవ్వాలనే దాన్ని చూపెట్టారు. మరో నాటికలో యాంగర్ మేనేజ్‌మెంట్ గురించి వివరిస్తూ విద్యార్థుల భవిష్యత్తుపై కోపం ఎలాంటి ప్రభావం చూపిస్తుందో కళ్ళకు కట్టినట్టు వివరించారు. చిన్నపిల్లల నుండి పెద్దవాళ్ల వరకు మొబైల్ అడిక్షన్ ఎలా మొదలవుతుంది? మొబైల్‌లో వస్తున్న గేమ్స్‌కు ఎడిక్ట్ అయిన యువత ఏ రకంగా పెడదారి పడుతుంది? లాభనష్టాలను, సమాజంలో వచ్చిన మార్పులను చూపించారు.

యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న తీవ్ర సమస్యగా మారుతున్న మాదక ద్రవ్యాలపై వీధి నాటికలు, లఘు నాటికలు తెలియచేశాయి. యువత ఏ రకంగా నష్టపోతున్నారో కళ్లకు కట్టినట్టు చూపించారు. సిద్ధార్థ మహిళా కళాశాల బృందం ప్రదర్శించిన 25 నిమిషాల ప్రదర్శన విశేషంగా ఆకర్షించింది. ప్లాస్టిక్ వాడటం వల్ల పర్యావరణంలో మార్పులు ఎలా వస్తున్నాయో అవి సమాజానికి ఏ రకంగా నష్టదాయకమో లఘు నాటికలో వివరించారు.

రెండు రోజుల దసరా ఉత్సవాలు జయప్రదం కావడానికి, ఇచ్చిన థీమ్ కనుగుణంగా కళారూపాల రూపకల్పనలో కాలేజీ ప్రిన్సిపాళ్లు, సాంస్కృతిక విభాగాల లెక్చరర్లు కీలకంగా నిలిచారు. దాదాపు 850 మంది కాలేజీ విద్యార్థులు, నివాస ప్రాంతాల నుండి 500 మంది మహిళలు పోటీల్లో పాల్గొన్నారు. మొత్తంమీద రెండు రోజుల ఉత్సవాల్లో 2000 మంది పాల్గొన్నారు.

సాంప్రదాయం, సామాజిక చైతన్యం, లింగ సమానత్వం, భిన్నత్వంలో ఏకత్వం కలిపిన ఈ దసరా సాంస్కృతిక ఉత్సవాలు ఈసారి వినోదమే కాక చైతన్యాన్ని పంచే వేదికగా ఉన్నాయి. థీమ్‌కు అనుగుణంగా ఉత్సాహపూరితంగా కళాప్రదర్శనలు చేశారు. కాలేజీ విద్యార్థులు, మహిళల సందడితో దసరా పండుగ ముందే వచ్చిందా అనిపించింది. చివరగా లయోలా కాలేజీ విద్యార్థుల డప్పు నృత్యాలతో ఉత్సవాలు ముగిశాయి. "హింసా రహిత సమాజం–పర్యావరణ పరిరక్షణ" థీమ్ ఫోకస్ అయ్యింది.

/ వ్యాసకర్త దసరా ఉత్సవాల నిర్వహణ కమిటి కన్వీనర్ /

మమ్మల్ని వెలి వేశారు..

- పెన్నాడ గ్రామానికి చెందిన 28 మంది ఆవేదన
- పంచాయతీ కార్యాలయం వద్ద ధర్నా

ప్రజాశక్తి - పాలకోడేరు

తమ కులానికి చెందిన పెద్దలు తమను వెలి వేశారంటూ పెన్నాడ గ్రామానికి చెందిన కొంతమంది పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. సుమారు 28 మందిని కులం నుంచి వెలి వేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై బాధితులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శెట్టిబలిజ పెద్దలు దొమ్మేటి వేణుగోపాలం, పంపన వెంకటేశ్వరరావు, పాల శేషు, గుత్తుల కొండలరావు, జక్కంశెట్టి బాలమురళీకృష్ణ, చింతపల్లి రామకృష్ణ మాట వినడం లేదంటూ మూడేళ్ల క్రితం కొంత మందిని, ఏడాది క్రితం మరి కొంతమందిని, ఏడు నెలల క్రితం కొంతమందిని మొత్తం 28 మందిని కులం నుంచి వెలి వేశారు. ప్రేమ పెళ్లి విషయంలోనూ, స్థలం అమ్మకం విషయంలోనూ, డ్రెయినేజీ నిర్మాణ విషయంలోనూ ఇలా మమ్మల్ని బహిష్కరించినట్లు దొంగ నాగలక్ష్మి, దొమ్మేటి వెంకటేశ్వరరావు, పి.సురేష్, గుత్తుల నాగరాజు, జక్కంశెట్టి సత్య నాగరాజు, సిహెచ్.సుబ్రహ్మణ్యం, చింతపల్లి శివప్రసాద్, గుత్తుల శ్రీనివాస్, చీరబోయిన శ్రీనివాసరావు, బొక్కా రమేష్, పంపన రవి తెలిపారు. అప్పటి నుంచి శుభకార్యాలకు పిలవడం లేదని, ఇళ్లకు వచ్చిన చుట్టాలను కూడా అవమానిస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ వద్ద ఆందోళన చేస్తున్నారన్న విషయాన్ని తెలుసుకున్న భీమవరం రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.శ్రీనివాస్, పాలకోడేరు ఎస్ఐ రవివర్మ, పంచాయతీ కార్యదర్శి కె.వెంకటరాజు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాఘవ రాజు, విఆర్ఒ సుబ్రహ్మణ్యం స్థానిక పంచాయతీ కార్యాలయంలో బాధితులను విచారించారు. అయితే అవతలి వారు అందుబాటులో లేకపోవడంతో విచారణ రేపటికి వాయిదా వేశారు.

నీటి తొట్టెలో పడి చిన్నారి మృతి

ప్రజాశక్తి - పరిగి

సత్యసాయి జిల్లా పరిగి మండలంలోని ఊటకూరు ఎస్‌సి కాలనీలో నీటి తొట్టెలో పడి మూడేళ్ల చిన్నారి మహేంద్రసింగ్ ధోని (3) మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఈశ్వరప్ప, శిల్ప అనే దంపతులు దిన కూలిపనులు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు. అయితే మధ్యాహ్న సమయంలో తల్లి శిల్ప ఇంట్లో పని చేసుకుంటుండగా ఇంటిముందున్న ప్లాస్టిక్ పేపర్‌తో కప్పబడిన నీటి తొట్టెలో మూడేళ్ల చిన్నారి పడిపోయాడు. కొద్దిసేపటి తర్వాత శిల్ప తన కుమారుడిని గమనించి చూడగా విగత జీవిగా నీటి తొట్టెలో కన్పించాడు..

పోక్సో కేసుల్లో నిందితుడికి 20 ఏళ్ల జైలు

ప్రజాశక్తి -కంటోన్మెంట్

పోక్సో కేసులో విజయనగరంలోని జమ్మునారాయణపురానికి చెందిన తరిని అప్పారావు(54)కు 20ఏళ్ల జైలు శిక్ష, రూ.ఐదువేలు జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి కె.నాగమణి శుక్రవారం తీర్పు చెప్పారు. జమ్ము నారాయణపట్నంలోని ఒక అపార్టుమెంటులో నివాసం ఉంటున్న నిందితుడు అప్పారావు అదే అపార్టుమెంటులో నివాసం ఉంటున్న బాలిక (7)పై గత ఏడాది నవంబర్ 13న లైంగిక దాడికి పాల్పడినట్లుగా బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదుపై మహిళా పోలీసు స్టేషను ఎస్ఐ ఎన్.పద్మావతి పోక్సో కేసు నమోదుచేశారు. అప్పటి డిఎస్‌పి ఎం.శ్రీనివాసరావు కేసు దర్యాప్తు చేపట్టి, నిందితుడిని అరెస్టు చేసి, రిమాండుకు తరలించారు. నేరం రుజువు కావడంతో జైలు శిక్ష విధించడంతో పాటు బాధితురాలికి పరిహారంగా రూ.మూడు లక్షలను మంజూరు చేస్తూ తీర్పును వెల్లడించారు. ఈ కేసులో పోలీసుల తరుపున పోక్సోకోర్టు ఇన్చార్జ్ పబ్లిక్ ప్రాసిక్యూటరు జి.సత్యం వాదనలు వినిపించారు.

గిరిజన శాస్త్రవేతకు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు

ప్రజాశక్తి-సాలూరు

పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు మండలంలోని కొమ్మువానివలస గ్రామానికి చెందిన గిరిజన శాస్త్రవేత్త సంగంరెడ్డి శ్యామ్‌కుమార్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ప్రతిష్టాత్మకమైన జాతీయ భూగోళశాస్త్ర లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు - 2024 అందుకున్నారు.

ఖనిజాల ఆవిష్కరణ, అన్వేషణ విభాగంలో ఆయన ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను ఈ అవార్డు లభించింది. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయనకు రాష్ట్రపతి ముర్ము అవార్డును ప్రదానం చేశారు. శ్యామ్‌కుమార్ ప్రస్తుతం విశాఖపట్నంలో సీనియర్ జియాలజిస్ట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. గిరిజన యువకుడు ఉన్నత శిఖరాలను అధిరోహించి, దేశస్థాయిలో గుర్తింపు పొందడం పట్ల స్వగ్రామమైన కొమ్మువానివలస ప్రజలు, గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అన్నదాతకు 'సుఖీభవ' కష్టాలు

- తెరుచుకోని గ్రీవెన్స్ మాడ్యుల్

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అన్నతదాత సుఖీభవ కష్టాలు తొలగడం లేదు. ఆగస్టు రెండవ తేది నుంచి రైతుల ఖాతాల్లో మొదటి విడత అన్నదాత సుఖీభవ డబ్బులు వేయడం ఆరంభించారు. అనంతపురం జిల్లాలో 2.74 లక్షల మందికి రూ.191.9 కోట్లు నిధులు మంజూరయ్యాయి. ఇప్పటి వరకు డబ్బులు పడని వారి సంఖ్య గణనీయంగా ఉండటం గమనార్హం. పడని వారు తిరిగి దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి డబ్బులు వేస్తామని ప్రభుత్వం చెబుతోంది. అందుకు సంబంధించిన గ్రీవెన్స్ మాడ్యూల్ క్లోజ్ అయ్యింది. దీంతో రాని వారు ఎవరికెళ్లి సంప్రదించాలో కూడా తెలియని పరిస్థితి ఉంది. వ్యవసాయ శాఖ కార్యాలయం వద్దకెళ్తే సచివాలయంలోనే అంటున్నారు. సచివాలయానికి వెళ్తే వ్యవసాయ శాఖ కార్యాలయం అని చెబుతున్నారు. రెండు దగ్గర్లకెళ్లినా ఫలితం ఉండటం లేదు.

అనంతపురం జిల్లాలో అన్నదాత సుఖీభవ కింద 2.74 లక్షల మంది లబ్ధిదారులున్నట్టు అధికారిక రికార్డులు చెబుతున్నాయి. ఇందులో చాలా మందికి పడినప్పటికీ పడని వారు కూడా అదే మోతాదులోనున్నట్టు తెలుస్తోంది. ఆన్‌లైన్ విధానంలో డబ్బులు పడే ఎన్‌పిసిఐ విధానంలో నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమవుతాయి. ఈ రకంగా ఎన్‌పిసిఐలో మంజూరై డబ్బులు పడని లబ్ధిదారులు నాలుగు వేల మంది వరకున్నట్టు సమాచారం. ఇక 20,946 మంది జిఎస్‌డబ్ల్యు సర్వే పూర్తయ్యి, హౌస్ మ్యాపింగ్ ముగిసింది. అయినా డబ్బులు మాత్రం పడలేదు. వీరే కాకుండా వివిధ కారణాలతో ఇంకా డబ్బులు జమకాని లబ్ధిదారులు లక్షకుపైగా ఉండటం గమనార్హం. అన్నదాత సుఖీభవకు సంబంధించి ఆగస్టు 20వ తేది నాటికే గ్రీవెన్స్ మాడ్యుల్ క్లోజ్ అయింది. లబ్ధిదారులకు అన్నదాత మంజూరులో సమస్య వస్తే వాటిని సరిచేసేందుకు వీల్లేకుండా ఉంది. కార్యాలయాల వద్దకెళుతున్నా వారు కూడా ఏమి చేయలేకపోతున్నారు. ప్రభుత్వం గ్రీవెన్స్ మాడ్యూల్‌ను ఓపెన్ చేస్తే అందులో లబ్ధిదారుల విజ్ఞాపనలను పెట్టి సరిచేయడానికి వీలుంటుంది. అది లేకపోవడంతో సమస్యలు ఎక్కడిక్కడే ఉంటున్నాయి. ఇటీవల జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలోనూ ఈ అంశం చర్చకు రావడం గమనార్హం.

అన్నదాత సుఖీభవ అందరికీ వర్తింపజేయాలి
చంద్రశేఖర్‌రెడ్డి, ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి.

అన్నదాత సుఖీభవను రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడత ఆగస్టు రెండవ తేదీన ఆరంభించింది. ఇప్పటికీ చాలా మంది రైతులకు డబ్బులు వారి ఖాతాల్లో జమవలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ చూసి సమస్యలున్న వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేకంగా గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేయాలి. లబ్ధిదారుల నుంచి అర్జీలు తీసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి.

మాట్లాడుతున్న రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ

పిల్లలకు బాధ్యతలు నేర్పాలి

- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ

ప్రజాశక్తి - కంటోన్మెంట్

ఆడ, మగ పిల్లలకు ఇంటి నుండే బాధ్యతలు నేర్పాలని, తల్లి దండ్రులే ముందు సంస్కారాన్ని నేర్పించి బయటకు పంపిస్తే చెడు పనులు చేయరని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ అన్నారు. ఆడ, మగ వివక్ష లేకుండా ఇద్దరినీ సమానంగా చూడాలని, ప్రస్తుతం పరిస్థితుల్లో ఇద్దరికీ స్వీయ రక్షణ అవసరం ఉందని అన్నారు. శుక్రవారం విజయనగరం కలెక్టరేట్‌లో ఆమె మాట్లాడుతూ... మహిళలు సురక్షితంగా ఉంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. మహిళలు పని చేసే చోట కళాశాలల్లో, కార్యాలయాల్లో , ప్రతి సంస్థల్లో మహిళా రక్షణ కమిటీలు తప్పక ఉండాలని తెలిపారు. మహిళలపై అఘాయిత్యాలు జరిపిన వారిపై శిక్షలు కఠినంగా ఉండాలని అప్పుడే నేరం చేయడానికి భయం కలుగుతుందని అన్నారు. మహిళల రక్షణకు, ఆరోగ్యానికి, అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉన్నాయని అన్నారు. సోషల్ మీడియా వలన మహిళలకు ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, అపరిచితులతో జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పల నాయుడు మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్య మంత్రి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేసి ఆ రవాణా ఖర్చులను మహిళల అవసరాలకు ఉపయోగ పడేలా చేశారన్నారు. న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో పనిచేసే మహిళలపై లైంగిక వేధింపులకు గురి చేస్తే చట్ట ప్రకారంగా చర్యలు తీసుకుంటామన్నారు.

మొక్కజొన్నపంటను నాశనం చేసిన ఏనుగులు

ప్రజాశక్తి-పార్వతీపురం

పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం మండలంలోని పెదమరికి పంచాయతీ పరిధిలోని చినమరికి గ్రామానికి చెందిన డొల్లు పారినాయుడి రెండు ఎకరాల మొక్కజొన్న పంటని గురువారం రాత్రి ఏనుగులు ధ్వంసం చేశాయి. కొద్ది రోజుల క్రితం కొమరాడ మండలంలో తిష్ట వేసిన ఏనుగులు పార్వతీపురం మండలంలోని పెదమరికి పంచాయతీలోకి ప్రవేశించాయి. పంట చేతికొచ్చే సమయంలో మొక్కజొన్న పంటని ఏనుగులు ధ్వంసం చేయడంతో రైతు పారినాయుడు తీవ్రంగా నష్టపోయారు. ఇంతవరకు జిల్లాలో వందలాది ఎకరాల్లో రైతుల పంటలను ఏనుగులు ధ్వంసం చేశాయి.

బ్రహ్మపూర్-సూరత్ మధ్య అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్

- నేటి మధ్యాహ్నం 3.40 గంటలకు విజయనగరం చేరిక

ప్రజాశక్తి-విజయనగరంకోట

బ్రహ్మపూర్-సూరత్ (ఉధ్నా) మధ్య నడిచే అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సేవలు ప్రారంభం కాబోతున్నాయని భారతీయ రైల్వే సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కె.పవన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రైలు ఒడిశా, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల ప్రధాన పట్టణాల గుండా ప్రయాణిస్తుందన్నారు. ఈ రైలు విజయనగరం స్టేషన్‌కు శనివారం మధ్యాహ్నం 3.40గంటలకు చేరుతుందని తెలిపారు.

ఇంటికొకరు..!

- విజృంభిస్తున్న విష జ్వరాలు
- డెంగీతో గోనెగండ్లలో బాలుడు మృతి

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ఉమ్మడి కర్నూలు జిల్లాలో విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. వాతావరణ మార్పులతో వైరల్ ఫీవర్స్‌తో ప్రతి ఒక్కరూ బాధపడుతున్నారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వారం రోజుల నుంచి ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు భారీగా కేసులు పెరుగుతున్నాయి. కర్నూలు, నంద్యాల, ఆదోని జీజీహెచ్‌ల్లో, ఎమ్మిగనూరు, బనగానపల్లె, ఆళ్లగడ్డ, డోన్, ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఒపి రోగుల సంఖ్య గణనీయంగా పెరిగాయి. ఈ ఒపి కేసుల్లో 60 శాతం వైరల్ ఫీవర్స్ నమోదవుతున్నాయి. జ్వరం, దగ్గు, జలుబు, ఒళ్లు నొప్పులకు, గొంతునొప్పి లక్షణాలతో ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తున్నారు. గత నెలతో పోలిస్తే వైరల్ ఫీవర్ కేసులు ఈనెల అధికంగా వస్తున్నాయి. ఇంట్లో ఒకరు తర్వాత మరొకరు విషజ్వరాలతో అల్లాడిపోతున్నారు. ప్లేట్‌లెట్స్ తగ్గిపోవడంతో నీరసించి ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో చేరుతున్నారు. జ్వరం తగ్గినా ఒళ్లు నొప్పులు, జలుబు, దగ్గు మాత్రమే తగ్గడం లేదని రోగులు మళ్లీ మళ్లీ ఆస్పత్రులకు క్యూ కడుతున్నారు. కర్నూలు, నంద్యాల, ఆదోని జీజీహెచ్‌లు, డోన్‌తో పాటు ఉమ్మడి జిల్లాలోని పీహెచ్‌సీ, సిహెచ్‌సిలు ప్రైవేటు ఆసుపత్రులు, రోగులతో కిటకిటలాడుతున్నాయి. కర్నూలు జీజీహెచ్‌లో ప్రతిరోజు ఒపికి 2700 మంది రోగులు వచ్చేవారు. పది రోజులుగా ఈ సంఖ్య పెరిగింది. ప్రతి రోజూ ఒపికి వచ్చే రోగుల సంఖ్య మూడు వేలు దాటుతోంది. వీరిలో ప్రతి రోజూ 200 మంది దాకా అడ్మిషన్ పొందుతున్నారు. ఇందులో 70 శాతం వైరల్ ఫీవర్ కేసులు ఉండటం కలవరపెడుతోంది. నంద్యాల జీజీహెచ్‌లో కూడా ఒపి రోగుల సంఖ్య 1300 నుంచి 1500 దాకా నమోదవుతున్నాయి. ఇక ఆదోని ఆసుపత్రిలో రోజు వారి ఒపి 800 దాటుతోంది. విషజ్వరాలు పెరగడంతో కర్నూలు జీజీహెచ్‌లో పరీక్షల కోసం వేచి చూస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన సదుపాయాలు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారిక లెక్కల ప్రకారం కర్నూలు జిల్లాలో 2024లో 225 డెంగీ కేసులు నమోదు కాగా ఈ ఏడాది ఇప్పటి వరకూ 203 కేసులు నమోదయ్యాయి. సస్పెక్టెడ్ కేసులు 2024లో 1285 కేసులు రాగా ఈ ఏడాది ఇప్పటి వరకూ 2224 కేసులు వచ్చాయి. మలేరియా కేసులు 2024లో 17 రాగా ఈ ఏడాది ఇప్పటి వరకూ తొమ్మిది కేసులు నమోదయ్యాయి. చికెన్ గున్యా కేసులు 2024లో 10 నమోదుకాగా ఈ ఏడాది ఇప్పటి వరకూ 11 కేసులు నమోదయ్యాయి. ఎలీసా టెస్టుల ద్వారా పాజిటివ్ వచ్చిన మాత్రమే అధికారులు డెంగీ కేసులుగా పరిగణిస్తున్నారు. అనధికారికంగా ఈ ఏడాది నమోదైన డెంగీ కేసులు వేలల్లో ఉన్నట్లు అంచనా. నంద్యాల జిల్లాలో 95 డెంగీ కేసులను గుర్తించారు. మలేరియా కేసులు 12గా గుర్తించారు. బేతంచెర్ల, నందికొట్కూరు, డోన్, నంద్యాల ప్రాంతాల్లో డెంగీ వ్యాధిగ్రస్థుల సంఖ్య అధికంగా ఉంది. గోనెగండ్ల ఎస్సీ కాలనీలో గత వారం రోజుల క్రితం డెంగీ బారిన పడిన నరహరి (2) కోలుకోలేక కర్నూలు ప్రభుత్వాస్పత్రిలో మృతి చెందాడు.

బన్నీ ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - హోళగుంద

దేవరగట్టు బన్ని ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో జరిగేలా గ్రామస్తులు సహకరించాలని, ప్రభుత్వం తరపున చేయాల్సిన ఏర్పాట్లన్నీ చేస్తున్నామని కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి తెలిపారు. శుక్రవారం దేవరగట్టు గ్రామంలో బన్నీ ఉత్సవాల నిర్వహణ, ఏర్పాట్లపై ఎస్‌పి విక్రాంత్ పాటిల్‌తో కలిసి అధికారులు, గ్రామ పెద్దలతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... దేవరగట్టు బన్నీ ఉత్సవాల్లో పాల్గొనేందుకు రెండు లక్షల మందికి పైగా జనం వచ్చే అవకాశం ఉన్నందున మౌలిక వసతుల ఏర్పాటు అత్యంత కీలకమని తెలిపారు. ఆయా ప్రభుత్వ శాఖలు అవసరమైన ఏర్పాట్లన్నీ ఉత్సవాలకు రెండు రోజులు ముందే పూర్తి చేయాలని ఆదేశించారు.

రోడ్లపై గుంతలు లేకుండా మరమ్మతులు చేయాలని తెలిపారు. గతేడాది కంటే అత్యధికంగా లైటింగ్ ఏర్పాటు చేయాలని, విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా నిరంతరంగా ఉండేలా చూడాలని చెప్పారు. విద్యుత్ సరఫరా సమయంలో ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భక్తుల ఆరోగ్య భద్రత దృష్ట్యా, సమీపంలోనే మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని, కాలిన గాయాలు, పాముకాటుతో పాటు అవసరమైన మందులు, వైద్య సిబ్బంది సిద్ధంగా ఉండాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల కోసం సకాలంలో స్పందించే విధంగా అంబులెన్స్‌లు సిగ్నల్ పాయింట్ల వద్ద మోహరించాలని సూచించారు. 104, 108 వాహనాలను సిద్ధంగా ఉంచుకోవాలని, హోళగుంద పిహెచ్‌సిలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని తెలిపారు. ఫిజియోథెరపిస్ట్ అందుబాటులో ఉంచాలని సూచించారు. తాగునీరు, పారిశుధ్య చర్యలు, ట్రాఫిక్ నిర్వహణ, భద్రత ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తెలిపారు.అనంతరం ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడారు. గతంలో బన్నీ ఉత్సవాల్లో చెట్టుపైకి అధిక సంఖ్యలో భక్తులు ఎక్కడంతో ప్రమాదవశాత్తుగా నలుగురు మరణించారని, ఈసారి ఇలాంటి దుర్ఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వంద సిసి కెమెరాలు ఏర్పాటు చేశామని, పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కమ్యూనికేషన్ బాగా ఉండేందుకు, నెట్‌వర్క్ సమస్యలు తలెత్తకుండా తాత్కాలిక మొబైల్ టవర్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. మద్యం వినియోగాన్ని కట్టడి చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ... దసరా పండగ రోజు రాత్రి బన్నీ ఉత్సవాలు జరుగుతాయని, ఇందులో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొంటారని తెలిపారు. పత్తికొండ ఆర్‌డిఒ భరత్ నాయక్, పత్తికొండ డిఎస్‌పి వెంకట్రామయ్య, ఆర్‌అండ్‌బి ఎస్ఇ మహేశ్వర్ రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ మనోహర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్ కుమార్, దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్ రెడ్డి, డిపిఒ భాస్కర్, డిఎంహెచ్ఒ డాక్టర్ శాంతికళ పాల్గొన్నారు.

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM

सत्यमेव जयते

OA: 759 OF 2025

Between: M/s Axis Bank Limited. Rep, by its Authorized Officer Mr.Chokkakula varun prajnavardha, Office at No - 43-9-141,4th Floor,Sri Gayatri Towers, Srikanya Main Road, Dondaparthy530016

*** APPLICANT BANK

And

M/S. Ruthvik Traders, rep by its Proprietor Ayyappa Srikanth Dasari, and others

***DEFENDANTS

SUBSTITUTED SERVICE OF SUMMONS TO THE DEFENDANTS No. D. 1 & D. 2 BY WAY OF PAPER PUBLICATION

D. 1. M/S. RUTHVIK TRADERS, Rep. by its Proprietor: Ayyappa Srikanth Dasari, D.No. 1-70, Mahalakshmi Manu Centre, Main Road, Vadlamanadu, Gudlavalleru Mandal, Krishna District, Andhra Pradesh - 521331.

D. 2. Mr. Ayyappa Srikanth Dasari, S/o. Appalaraju Dasari, D.No. 49-2-58/A, Ramakrishna Nagar, Near Thondam Vinayaka Temple Visakhapatnam -530018.

1. WHEREAS the Applicant Bank has instituted an application U/S 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act 1993 against you for the recovery of sum mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 or at such time immediately thereafter according to the convenience of Tribunal on **21/10/2025**. you are directed to collect the copy of the application and annexure on your appearance before the Tribunal.

2. If you intend to file any documents, you may file the same with a list along with the written statement.

3. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader /Advocate duly instructed.

4. Take notice that, in default of your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

Given under my hand and the seal of this Tribunal on this the 20th day of Sep, 2025

Sd/- Registrar,
Debts Recovery Tribunal, Visakhapatnam

Chola
Enter a better life

చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: "చోలా క్రెస్ట్", 3వ అంతస్తు, సి54 మరియు సి55, సూపర్ బి-4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్స్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002, సెక్షన్ 13 (2) కింద డిమాండ్ నోటీసు

కింద పేర్కొన్న రుణగ్రహీత / తనఖాదారు అయిన మీకు కంపెనీ మీపై సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 కింద చర్యలు ప్రారంభించిందని మరియు చట్టంలోని 13 (2) కింద నోటీసును రిజిస్టర్డ్ పోస్ట్ అక్నాలెడ్జ్‌మెంటు ద్వారా మీకు పంపినట్లు ఇందుమూలంగా తెలియజేస్తున్నాము. రుణగ్రహీత చెల్లించాల్సిన బకాయిలు బట్వాడా కాకుండా తిరిగి ఇవ్వబడ్డాయి. కాబట్టి, మీరు ఇందుమూలంగా నోటీసు తీసుకొని, ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపు పేర్కొన్న ఖాతాలో పేర్కొన్న బకాయి రుణ మొత్తాన్ని వడ్డీతో చెల్లించాలని కోరుతున్నాము. అలా చెల్లించకపోతే, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) కింద దిగువ పేర్కొన్న సెక్యూరిటీని ఉపయోగించి వడ్డీలు మరియు ఖర్చులతో సహా దాని బకాయిలను వసూలు చేసుకునే హక్కును కంపెనీ వినియోగించుకొని మీపై చర్యతీసుకుంటుంది. కంపెనీకి అందుబాటులో ఉన్న ఏ ఇతర పరిష్కారానికి భంగం కలగకుండా ఈ నోటీసు మీకు పంపబడిందని పేర్కొనడం అవసరం.

క్ర. సం.	రుణ ఖాతా నెం. మరియు రుణగ్రహీత/ సహరుణగ్రహీతలు పేరు మరియు చిరునామా	రుణం మొత్తం	డిమాండ్ నోటీసు తేది మరియు బకాయి మొత్తం
1.	రుణ ఖాతా నెం. 1402/TL/2022-23/PR00040185 1. మెసర్స్.విజయదుర్గా టింబర్ మరియు సా మిల్, (రుణగ్రహీత) సర్వే నం.65/ఎ, 76/4/1, హైదరాబాద్ రోడ్డు, భీమవరం,విజయవాడ-520012. 2.శ్రీ. బర్మా చంద్రశేఖర రావు, (సహ రుణగ్రహీత) 3. శ్రీమతి.బర్మా వాణి, (సహ రుణగ్రహీత) 4. శ్రీమతి. బర్మా కోటేశ్వరమ్మ, (సహ రుణగ్రహీత) క్ర.సం.2 నుండి 4 వద్ద నివాసం: నం.76-4-9/1ఎ, సుఫల్ భవనం రోడ్డు, భవానీపురం, కామకోటినగర్, కృష్ణా, విజయవాడ-520012.	Rs. 66,00,000/-	15.09.2025 మరియు 15.09.2025 నాటికి రూ.59,72,373/- ఆపై వడ్డీతో ఎన్‌పిఎ తేది: 05.09.2025

ఆస్తి షెడ్యూల్ : ఆస్తి యొక్క ఆ ముక్క మరియు పార్శిల్ విస్తీర్ణత 338.2/9 చ.గ.లు లేదా 281.912 చ.మీ.ల రెసిడెన్షియల్ సైటు ఎసిసి రూఫ్ షెడ్ తో పాటు అక్కడ వున్న అన్ని సౌలభ్య హక్కులతో భవానీపురం యొక్క ఆర్.ఎస్.నం.65/ఎ2, పాత మునిసిపల్ వార్డు నం.1, ప్రస్తుత వార్డు నం.4, పాత మూల్యాంకనం నం.30774, ప్రస్తుత మూల్యాంకనం నం.91802, బేరింగ్ డోర్ నం.76-3-13ఎ, ప్రస్తుత డోర్ నం.76-3-13(1), భవానీపురం గ్రామంలో వున్న, విజయవాడ టౌన్, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ ప్రాంతం, విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా రిజిస్ట్రార్, కృష్ణా జిల్లా లో ఉంది. తూర్పు: పిళ్ళ (ప్రస్తుతం అన్నబతిన మాధవి రావు) ఆస్తి, దక్షిణం: మునిసిపల్ రోడ్డు, పడమర: ఆశ్రమం వీధిగా పిలువబడే మునిసిపల్ రోడ్డు, ఉత్తరం: మోహన రావు ఆస్తి.

తేది: 27.09.2025
ప్రదేశం: చెన్నై

సం/- అధీకృత అధికారి
మెసెర్స్ చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరుపున

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు

ICICI Bank

శాఖా కార్యాలయం : ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్. 4/10, మైత్రీ టవర్, బొమ్మనహల్లి హోసూర్ మెయిన్ రోడ్డు, బెంగళూరు - 560068.

దిగువసంతకందారు ఐసిఐసిఐ బ్యాంకు అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపల దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్తి దిగువ సంతకందారుడు స్వాధీనపరుచుకొన్నాడు. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరిండమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను.
రుణగ్రహీత జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.

క్ర. సం.	రుణగ్రహీత / సహ రుణగ్రహీత పేరు/లోను ఖాతా సంఖ్య	ఆస్తి వివరణ/స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	మేరీ సుచరితా తెనాలి/ పుల్లారావు లంకా/ LBVJW00004276497	ఆస్తి షెడ్యూలు : 3 వఅంతస్తు లో వున్న ఫ్లాట్ నం.402 "వెంకట సాయి నిలయం" ఆర్.ఎస్.నం.58/1 లో వున్న, ప్లాట్ 14 కృష్ణా జిల్లా, విజయవాడ రిజిస్ట్రార్ ప్రాంతం, విజయవాడ మండలం, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ ప్రాంతం, ఇందిరా నాయక్ నగర్ వద్ద వుంది. తూర్పు: ప్లాట్ నం.13 ఆస్తి. దక్షిణం: "33" అడుగుల రోడ్డు.పడమర: ఇతరుల ఆస్తి. ఉత్తరం: ఇతరుల ఆస్తి. ప్లింత్ ఏరియాతో ఒక కామన ఏరియా మరియు కార్ పార్కింగ్ తో పాటు 1044 చ.అ.లు కలిగి విభజింపబడని వాటా తో పాటు 325 చ.గ.లకు గానూ 40 చ.గ.లు మరియు సరిహద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై దక్షిణం: ఓపెన్ టు స్కై పడమర: ఓపెన్ టు స్కై ఉత్తరం: కామన్ కారిడార్, మెట్లు/ లాంఛనాప్రాయ స్వాధీనత /22/09/2025న.	09.04.2025 Rs. 3149,307.24/-	విజయవాడ

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా రూల్స్ 8 మరియు 9 ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద నిబంధనల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరినాక తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది : 26 సెప్టెంబరు, 2025
ప్రదేశం : విజయవాడ

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంకు లిమిటెడ్ తరుపున

SMFG Grihashakti
Nayi Asha. Naya Vishwas.

ఎస్ఎంఎఫ్‌జి ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీసు: 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్రాకుర్ల కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్), ముంబయి-400051.
రిజిస్టర్డు ఆఫీసు: కమర్జోన్ ఐటి పార్క్, టవర్ బి, 1వ అంతస్తు, నెం.111, మౌంట్ పూనమల్లి రోడ్, పోరూర్, చెన్నై-600116, టి.ఎన్.

స్థిరాస్తి కొరకు స్వాధీనతా ప్రకటన ((అనుబంధం-4) రూల్ 8(1))

ఏదైతే, క్రింది సంతకందారు **ఎస్ఎంఎఫ్‌జి ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** ఒక హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ (నేషనల్ హౌసింగ్ బ్యాంక్ (ఆర్‌బిఐ ద్వారా పూర్తిగా స్వంతమైనది)యొక్క **అధీకృత అధికారిగా,** (ఇందు తదుపరి "SMHFC"గా పేర్కొనబడును) అనునది, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, దిగువ పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీచేసి, సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద సదరు నోటీసు స్వీకరణ తేది నుండి **60 రోజుల్లోగా** సదరు నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను మరియు దానిపై వడ్డీతోసహా తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను కోరబడుచున్నది. ఇందు దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా ఇందు దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలకు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద నాకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని **స్వాధీనం లోకి తీసుకున్నారు.** ప్రత్యేకించి ఇందు పై పేర్కొన్న రుణగ్రహీతలును మరియు సర్వజనులను హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో లావాదేవీలు జరుపుట అనునది, ఇందు దిగువ పేర్కొన్నట్లుగా మొత్తాలను మరియు దానిపై వడ్డీని **"ఎస్ఎంహెచ్ఎఫ్‌సి"** వారికి చెల్లించుటకులోబడి ఉంటుంది.

క్ర. సం.	రుణగ్రహీతల/ హామీదారు పేరు & LAN	సెక్యూర్డ్ అసెట్ (స్థిరాస్తి) వివరణ	డిమాండ్ నోటీసు తేది & మొత్తాలు	స్వాధీనతా తేది
1.	LAN :- 613439211825976 1) జొన్నలగడ్డ కిరణ్ కుమార్, తండ్రి శ్రీవత్సలం 2) లోకం ఎలిజబెతు రాణి	గుంటూరు జిల్లా, గుంటూరు రిజిస్ట్రేషన్ ఉప జిల్లా, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ లిమిట్స్‌లోపు, 4వ లైన్, 12వ క్రాస్ రోడ్ బ్రోడీపేట్, గుంటూరు నగరం, పాత వార్డు నెం.2., కొత్త వార్డ్ నెం.3, బ్లాక్ నెం.4, టి.ఎస్ నెం.183 విస్తీర్ణం 4862 చ.అ.లు మరియు టి.ఎస్ నెం.182, గుంటూరు నగరం, మున్సిపల్ డోర్ నెం.5-47-22లో 66 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న గోపాల కృష్ణ అపార్ట్‌మెంట్ల విస్తీర్ణం 551చ.గ.ల విస్తీర్ణపు ఆస్తి మొత్తం భాగం. **సరిహద్దులుగా: తూర్పు:** కాంపౌండ్ వాల్ 55 అ.లు మునిసిపల్ రోడ్డు తర్వాత ఉన్నప్రదేశానికి సంబంధించినది, **దక్షిణం:** రెండు అంతస్తుల బిల్డింగ్ ఉన్న స్థలం 85అ.లు ఎగ్జిక్యూటెంట్లకు సంబంధించినది, **పడమర:** కాంపౌండ్ వాల్ 61 అ.లు వాడ రేవుల వారు ఇంటి తర్వాత ఉన్న ప్రదేశానికి సంబంధించినది, **ఉత్తరం:** కాంపౌండ్ వాల్ 86 అ.లు చైల్లార వారు ఇంటి తర్వాత ఉన్న ప్రదేశానికి సంబంధించినది. ఈ సరిహద్దులలో 551 చదరపు గజాలు లేదా 460.70 చదరపు మీటర్ల స్థలం మరియు సాధారణ మరియు ఉమ్మడి హక్కులతో పాటు, దానిలోని ఈజ్‌మెంట్స్ అనుబంధ హక్కులతో సహా మొదలైనవి, **షెడ్యూల్-బి:** 863 చ.అ.ల (సెల్లార్ ఫ్లోర్‌లో సాధారణ ప్రాంతాలు మరియు టు వీలర్ పార్కింగ్ ప్రాంతాలతో సహా) ప్లింత్ ఏరియాతో గోపాల కృష్ణ అపార్ట్‌మెంట్స్ యొక్క రెండవ అంతస్తులో ఉన్న ఒక ఫ్లాట్ నెం.9 తో పాటుగా మరియు సైట్ యొక్క 551 చ.గ.లు లేదా 460-70 చ.మీ.ల పూర్తి విస్తీర్ణంలోని 36-73 చ.గ.లు లేదా 30-71 చ.మీ.ల విస్తీర్ణంలో ఉన్న ఆస్తి యొక్క విభజించబడని పేర్కొనబడని మరియు విభజించబడని వాటా మొత్తం, పైన పేర్కొన్న సైట్ వాటా కోసం నిర్మిస్తున్నది మరియు ఆ ఫ్లాట్‌కు **సరిహద్దులుగా: (ఎలక్ట్రిసిటి కనెక్షన్ నెం.1111400061002 మరియు మున్సిపల్ అసిస్ట్‌నెం.1021023826) తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఈ ఫ్లాట్ మరియు ఫ్లాట్ నెం.10 మధ్య ఉమ్మడి గోడ, **పడమర:** ఉమ్మడి కారిడార్, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై. ఈ సరిహద్దుల లోపు ఫ్లాట్ ఫ్లాట్ నెం.9, రెండవ అంతస్తు అనగా సదరు గోపాల కృష్ణ అపార్ట్‌మెంట్స్ యొక్క సెల్లార్, గ్రౌండ్ మొదటి, రెండవ & మూడవ అంతస్తులు మరియు సెల్లార్‌లో సాధారణ పార్కింగ్ ప్రాంతం కేటాయింపుతో సహా ఈస్‌మెంట్స్ మరియు ఉపకరణాల యొక్క అన్ని హక్కులతో పాటు.	14.07.2025 Rs. 25,68,269/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల అరవై నిమిది వేల రెండు వందల అరవై తొమ్మిది మాత్రమే)	23.09.2025
2.	LAN :- 605739511351321 1) యలవర్తి శ్రీనివాస రావు, తండ్రి యలవర్తి పాండురంగారావు 2) యలవర్తి నాగ రత్నం	వలివర్తి పాడు గ్రామం, గుడివాడ మున్సిపల్ కార్పొరేషన్, గుడివాడ సబ్-రిజిస్ట్రార్, కృష్ణా జిల్లా పరిధిలోని ఆర్ఎస్ నెం.230/1, గుడివాడ మున్సిపల్ వార్డు నెం.11, అసెస్‌మెంట్ నెం.1068019 335 కలిగిన అందులోని గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి బిల్డింగ్‌తో పాటుగా సైట్ యొక్క 116.7/9 చ.గ.ల విస్తీర్ణపు సైట్ మొత్తం భాగం మరియు 11/112-29 ద్వారా సరిహద్దు 1వ ఐటం షెడ్యూల్ సైట్ **సరిహద్దులు: తూర్పు:** బైరెడ్డి ఫిలోమన్ మిల్క్‌వే ఆస్తి 22.0 అ.లు, **దక్షిణం:** ఆంజనేయులు ఆస్తి 47.8 అ.లు, **పడమర:** అల్లాడ పృథ్వీ సింగ్ ఆస్తి 22.0 అ.లు, **ఉత్తరం:** ఈ ఆస్తి మరియు యలవర్త యోగేష్ ఆస్తి మధ్య ఉమ్మడి ఇంటి గోడ 47.8 అ.లు. పైన పేర్కొన్న ఆస్తికి సంబంధించిన ఉత్తరం వైపు 9 అడుగుల వెడల్పు మార్గం హక్కులు చేర్చబడ్డాయి.	14.07.2025 Rs. 12,54,676.78/- (రూపాయలు పన్నెండు లక్షల యాభై నాలుగు వేల ఆరు వందల డెబ్బైఆరు & డెబ్బై ఎనిమిది పైసలు మాత్రమే)	23.09.2025

ప్రదేశం: గంటూరు/ క్రిష్ణా, ఆంధ్రప్రదేశ్
తేది: 23-09-2025

సం/- అధీకృత అధికారి,
ఎస్ఎంఎఫ్‌జి ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

స్టీల్‌ప్లాంట్‌లో ప్రమాదం

- ఆరుగురి మృతి

రాయ్‌పూర్: ఛత్తీస్‌గఢ్ రాయ్‌పుర్‌లోని ఓ ప్రైవేట్ స్టీల్ కంపెనీలో నిర్మాణం ఒక్కసారిగా కుప్పకూలడంతో ఆరుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయపడినట్లు సమాచారం. నగర శివారు సిల్తారా ప్రాంతంలోని గోదావరి ఇస్పాత్ లిమిటెడ్ ప్లాంట్‌లో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు అధికారులు తెలిపారు. శిథిలాల కింద చిక్కుకున్న ఐదుగురిని రక్షించి.. సమీప ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదం గురించి రాయ్‌పూర్ సీనియర్ పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్‌ఎస్‌పి) లాల్ ఉమేద్ సింగ్ మీడియాతో మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌లోని ఒక నిర్మాణం పైకప్పు కూలిపోవడంతో కార్మికులు కింద చిక్కుకున్నారు. పోలీసు బృందాన్ని సంఘటనాస్థలానికి పంపాం. సహాయక చర్యలు ప్రారంభించాం. శిథిలాల కింద మరికొందరు కార్మికులు ఉన్నారేమో అనే అనుమానంతో సహాయక చర్యలను కొనసాగిస్తున్నాం' అని తెలిపారు.

'ఓటుకు నోటు' కేసులో..

- రేవంత్‌రెడ్డి, సండ్ర పిటిషన్లపై విచారణ వాయిదా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

'ఓటుకు నోటు' కేసులో తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, సండ్ర వెంకట వీరయ్య పిటిషన్లపై విచారణను సుప్రీంకోర్టు వచ్చే నెల 14కు వాయిదా వేసింది. అవినీతి నిరోధక చట్టం కింద కాకుండా ఎన్నికల చట్టాల నియామావళి కింద విచారణ చేపట్టాలని 2021 జూలై 22న రేవంత్ రెడ్డి, ఈ కేసులో తన పేరు తొలగించాలని సండ్ర వెంకట వీరయ్య ఏప్రిల్ 13, 2021లో సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లను శుక్రవారం జస్టిస్ జెకె మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయి ద్విసభ్య ధర్మాసనం విచారించింది.

ట్రంప్‌తో పాక్ ప్రధాని భేటీ

- గొప్ప నేతలతో సమావేశమంటూ అమెరికా అధ్యక్షుడి పొగడ్తలు

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ గురువారం భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పాక్ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్, అమెరికా విదేశాంగ మంత్రి మార్క్ రూబియో కూడా పాల్గొన్నారు. ఈరోజు గొప్ప నాయకులు వస్తున్నారు, వారితో ఇక్కడే సమావేశం జరుగుతుందంటూ సమావేశానికి ముందు ట్రంప్ విలేకర్లతో వ్యాఖ్యానించారు. ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మంగళవారమే ట్రంప్, షరీఫ్ సమావేశమయ్యారు. అమెరికా, పాకిస్తాన్‌ల మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరిన నేపథ్యంలో దాదాపు గంటా 20 నిముషాలు పాటు ఈ సమావేశం సాగింది. ఓవల్ ఆఫీసులో జరిగిన ఈ సమావేశానికి మీడియాను దూరంగా వుంచారు. అమెరికా అధ్యక్షుడితో షరీఫ్ మొదటి సమావేశం ఇదే. 2019లో ఇమ్రాన్ ఖాన్ తర్వాత ఇంతవరకు పాక్ ప్రధాని ఎవరూ ఓవల్ ఆఫీసులో అడుగుపెట్టలేదు. ద్వైపాక్షిక సంబంధాలు, వాణిజ్యం, ప్రాంతీయ భద్రత, అంతర్జాతీయంగా ఎదురవుతున్న సవాళ్లతో పాటు పలు ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై వారు చర్చించినట్లు తెలుస్తోంది.

రాజస్తాన్‌లో పశువ్యాపారిపై మూక దాడి

- చికిత్స పొందుతూ మృతి
- తీవ్రంగా ఖండించిన ఎఐకెఎస్
- దోషుల్ని అరెస్టు చేసి, కఠిన శిక్ష విధించాలని డిమాండ్

న్యూఢిల్లీ : రాజస్తాన్‌లో మరో దారుణం జరిగింది. భిల్వారా జిల్లాలో మధ్యప్రదేశ్‌కు చెందిన పశువ్యాపారి ఆసిఫ్ బాబు ముల్తానీ అలియాస్ షెరు సుసాదియాపై ఈ నెల 16వ తేదీ తెల్లవారుజామున గోగూండాల గుంపు మూక దాడి చేయడంతో చికిత్స పొందుతూ ఈ నెల 20న మృతి చెందాడు. భిల్వారా పట్టణానికి సమీపంలోని లాంబియా రైలా పశువుల మార్కెట్ నుంచి కొనుగోలు చేసిన పశువులను మధ్యప్రదేశ్‌లోని మాండ్‌సువార్‌లోని తన స్వగ్రామానికి తరలిస్తుండగా ఈ దాడి జరిగింది. తీవ్రంగా గాయపడిన ఆసిఫ్ బాబు ముల్తానీని జైపూర్‌లోని సవాయి మాన్‌సింగ్ మెడికల్ కాలెజీ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ మరణించారు. ఆసిఫ్ బాబు సోదరుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన భిల్వారా పోలీసులు ఐదుగుర్ని అరెస్టు చేసి, ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. బాధితులపై కూడా ఆవుల అక్రమ రవాణా కేసు సమాంతరంగా నమోదు చేశారు. దీనిపై బాధితుడి సోదరుడు ఆవేదన వ్యక్తం చేశారు. దాడి చేసిన గుంపులో అనేక మంది స్వేచ్ఛగా తిరుగుతున్నారని తెలిపారు.

మూకదాడులపై చట్టం ఎప్పుడు చేస్తారు? : ప్రశ్నించిన ఎఐకెఎస్

ఈ ఘటనను ఎఐకెఎస్ తీవ్రంగా ఖండించింది. 2014లో కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పట్నుంచి దేశవ్యాప్తంగా ముస్లింపై గోగూండాల దాడులు ఎక్కువయ్యాయని పేర్కొంది. మూక హత్యలకు వ్యతిరేకంగా చట్టం చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించి ఏడేళ్లు గడిచినా కేంద్రం ఇంకా చట్టం చేయలేదని విమర్శించింది. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని నేషనల్ క్రైమ్స్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) మూక హత్య సమాచారాన్ని కూడా సేకరించడం మానివేసిందని తెలిపింది. రాజస్తాన్ ఘటనలో నిందితులందర్నీ వెంటనే అరెస్టు చేయాలని, విచారణ కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి కఠినమైన శిక్ష విధించాలని డిమాండ్ చేసింది. మృతుడి కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం, ఒక ఉద్యోగం కల్పించాలని కోరింది.

పూర్తిగా నిరాధారం

- నాటో సెక్రటరీ జనరల్ ఆరోపణలను ఖండించిన భారత్

న్యూఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోన్ ద్వారా రష్యా అధ్యక్షులు పుతిన్‌తో సంభాషించారని, ఉక్రెయిన్‌పై వ్యూహాన్ని వివరించాలని అడిగారని నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రూట్టే చేసిన ఆరోపణలను భారత్ ఖండించింది. ఈ ఆరోపణలు 'నిజంగా తప్పు, పూర్తిగా నిరాధారం' అని పేర్కొంది. ముఖ్యమైన సంస్థ అయిన నాటోకు నాయకత్వం వహిస్తున్న వారు మరింత బాధ్యత, బహిరంగ ప్రకటనల్లో ఖచ్చితత్వం ప్రదర్శిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపింది. ఇటీవల జరిగిన ఐరాస జనరల్ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా రూట్టే మీడియాతో మాట్లాడుతూ 'భారత్‌పై అమెరికా సుంకాలు పెంచిన తరువాత ప్రధాని మోడీ పుతిన్‌తో మాట్లాడారు. రష్యాకు భారత్ మద్దతు ఇస్తుంది కాబట్టే తమపై సుంకాలను విధించారని,. అందువలన ఉక్రెయిన్‌పై రష్యా వ్యూహాన్ని వివరించమని అడిగారు' అని తెలిపారు. దీనిపై కేంద్ర విదేశాంగ శాఖ తీవ్రంగా స్పందించింది. రూట్టే చేసిన వ్యాఖ్యలు తమ దృష్టికి వచ్చాయని, ప్రధాని మోడీ ఎప్పుడూ పుతిన్‌తో ఆ విధంగా మాట్లాడలేదని స్పష్టం చేసింది. ప్రధానమంత్రి వ్యాఖ్యలను తప్పుగా సూచించడం, జరగని చర్చలను జరిగినట్లుగా సూచించే ఊహాజనిత, బాధ్యతలేని వ్యాఖ్యలు ఆమోదయోగ్యం కాదని విదేశాంగ శాఖ పేర్కొంది. 'ఇప్పటికే చెప్పినట్లుగా.. దేశ ఇంధన దిగుమతులు భారత వినియోగదారునికి సరసమైన ఇంధన ఖర్చులను నిర్ధారించడానికి ఉద్దేశించినవి. భారత్ తన జాతీయ ప్రయోజనాలను, ఆర్థిక భద్రతను రక్షించుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుంది' అని విదేశాంగ శాఖ తెలిపింది.

బ్లాక్ లిస్ట్‌లో 68 కంపెనీలు

- మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడుతున్నందుకు ఐరాస చర్య

న్యూయార్క్ : గాజాలో సెటిల్‌మెంట్లు ఏర్పాటు చేసుకుంటూ పాలస్తీనాలో కొత్త ఆవాసాలను ఏర్పాటు చేసేందుకు ఇజ్రాయిల్‌కు సహకరిస్తున్న కంపెనీలను ఐక్యరాజ్య సమితి బ్లాక్‌లిస్ట్‌లో పెట్టింది. ఇజ్రాయిలీ సెటిల్‌మెంట్లలో మానవ హక్కుల ఉల్లంఘనలు జరుగుతున్నాయని పేర్కొంటూ 11 దేశాలకు చెందిన 68 కంపెనీలను ఈ జాబితాలో పేర్కొంది. ఆధునీకరించిన జాబితాను శుక్రవారం విడుదల చేశారు. ఈ జాబితాలో మొత్తంగా 158 కంపెనీలు వున్నాయి. ఈ కంపెనీల వాణిజ్య కార్యకలాపాలు పాలస్తీనా హక్కులను ఉల్లంఘిస్తున్నాయని పేర్కొంది. వీటిల్లో ఎక్కువగా ఇజ్రాయిల్ కంపెనీలే వున్నాయి. అవి కాకుండా అమెరికా, కెనడా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ సహా ఇతర దేశాల కంపెనీలు కూడా వున్నాయి. ఇజ్రాయిల్ సెటిల్‌మెంట్లకు చెందిన కంపెనీలను గుర్తించేందుకు పదేళ్ల క్రితమే ఒక డేటాబేస్‌ను ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల మండలి ఏర్పాటు చేసింది. అంతర్జాతీయ చట్టాల ప్రకారం ఈ సెటిల్‌మెంట్లు చట్టవిరుద్ధమైనవి. నిర్మాణ సామాగ్రిని, పరికరాలను, యంత్రాలను అందజేయడం, భద్రత లేదా నిఘాను అందచేయడం, ఆర్థిక సేవలు, సెటిల్‌మెంట్లలో ప్రయాణ, వసతికి సదుపాయాలు కల్పించడం వంటి కార్యకలాపాలు అందులో వున్నాయి. వెస్ట్ బ్యాంక్‌లో మరిన్ని ప్రాంతాలను ఆక్రమించుకోవడానికి, వేలాదిగా కొత్త ఆవాసాలను నెలకొల్పడానికి ఇజ్రాయిల్ ఆమోదించిన వేళ ఈ కొత్త జాబితా వెలువడింది. ఈ ఆవాసాల వల్ల రెండు దేశాల ఏర్పాటు పరిష్కారానికి గల అవకాశాలు దెబ్బతింటాయని ఐక్యరాజ్య సమితి పేర్కొంది.

ధర్మస్థలలో అదృశ్యమైన యువతుల చిత్రాలను ప్రదర్శిస్తూ కన్నీరుపెట్టుకుంటున్న మృతుల బంధువులను ఓదార్చుతున్న సుభాషిణి అలీ

'ధర్మస్థల'పై సమగ్ర విచారణ చేపట్టాల్సిందే

- బెంగళూరులో భారీ నిరసన

బెంగళూరు : దక్షిణ కన్నడ జిల్లాలోని ధర్మస్థలలో మహిళల హత్యలు, అత్యాచారాలు, భూ కబ్జాలతో సహా ఇతర ఆరోపణలపై సమగ్ర విచారణ చేయాలని, బాధితులకు న్యాయం చేయాలని బెంగళూరులో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం ఫ్రీడం పార్క్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భారీ స్థాయిలో ప్రజలు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం సీనియర్ నాయకురాలు సుభాషిణి అలీ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ప్రకాశ్ ప్రసంగించారు.

మిగ్-21 యుద్ధ విమానానికి ఐఎఎఫ్ వీడ్కోలు

రాయ్‌పూర్ : రష్యాకు చెందిన మిగ్ 21 ఫేర్‌వెల్ కార్యక్రమం చండీగఢ్‌లోని చండీగఢ్ వైమానిక దళ స్టేషన్‌లో శుక్రవారం జరిగింది. 1960 ప్రారంభంలో వాటిని భారత వైమానికదళం (ఐఎఎఫ్) లోకి ప్రవేశపెట్టారు. ఆరుదశాబ్దాల పాటు విశిష్ట సేవలందించిన ఈ యుద్ధ విమానాలకు చండీగఢ్‌లో వీడ్కోలు కార్యక్రమం జరగనుంది. 'పాంథర్స్' అని కూడా పిలుచుకునే 23వ నెంబర్ స్క్వాడ్రాన్‌కు చెందిన మిగ్-21 జెట్‌లలో చివరి యుద్ధవిమానానికి చండీగఢ్ వైమానికదళం స్టేషన్‌లో వీడ్కోలు పలకనున్నారు. ఆరుదశాబ్దాల సేవ, లెక్కలేనన్ని విజయగాథలు, ఒక దేశ ప్రతిష్టను ఆకాశానికి తీసుకువెళ్లిన యుద్ధ సైనికులుగా మిగ్ 21పై ఐఎఎఫ్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. ఈ కార్యక్రమంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, మాజీ ఐఎఎఫ్ చీఫ్‌లు ఎస్.పి.త్యాగి, బి.ఎస్.ధనోవాలు పాల్గొననున్నారు. ఐఎఎఫ్ గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా కూడా పాల్గొననున్నారు.

బ్లాక్ లిస్ట్‌లో 68 కంపెనీలు

- మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడుతున్నందుకు ఐరాస చర్య

న్యూయార్క్ : గాజాలో సెటిల్‌మెంట్లు ఏర్పాటు చేసుకుంటూ పాలస్తీనాలో కొత్త ఆవాసాలను ఏర్పాటు చేసేందుకు ఇజ్రాయిల్‌కు సహకరిస్తున్న కంపెనీలను ఐక్యరాజ్య సమితి బ్లాక్‌లిస్ట్‌లో పెట్టింది. ఇజ్రాయిలీ సెటిల్‌మెంట్లలో మానవ హక్కుల ఉల్లంఘనలు జరుగుతున్నాయని పేర్కొంటూ 11 దేశాలకు చెందిన 68 కంపెనీలను ఈ జాబితాలో పేర్కొంది. ఆధునీకరించిన జాబితాను శుక్రవారం విడుదల చేశారు. ఈ జాబితాలో మొత్తంగా 158 కంపెనీలు వున్నాయి. ఈ కంపెనీల వాణిజ్య కార్యకలాపాలు పాలస్తీనా హక్కులను ఉల్లంఘిస్తున్నాయని పేర్కొంది. వీటిల్లో ఎక్కువగా ఇజ్రాయిల్ కంపెనీలే వున్నాయి. అవి కాకుండా అమెరికా, కెనడా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ సహా ఇతర దేశాల కంపెనీలు కూడా వున్నాయి. ఇజ్రాయిల్ సెటిల్‌మెంట్లకు చెందిన కంపెనీలను గుర్తించేందుకు పదేళ్ల క్రితమే ఒక డేటాబేస్‌ను ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల మండలి ఏర్పాటు చేసింది. అంతర్జాతీయ చట్టాల ప్రకారం ఈ సెటిల్‌మెంట్లు చట్టవిరుద్ధమైనవి. నిర్మాణ సామాగ్రిని, పరికరాలను, యంత్రాలను అందజేయడం, భద్రత లేదా నిఘాను అందచేయడం, ఆర్థిక సేవలు, సెటిల్‌మెంట్లలో ప్రయాణ, వసతికి సదుపాయాలు కల్పించడం వంటి కార్యకలాపాలు అందులో వున్నాయి. వెస్ట్ బ్యాంక్‌లో మరిన్ని ప్రాంతాలను ఆక్రమించుకోవడానికి, వేలాదిగా కొత్త ఆవాసాలను నెలకొల్పడానికి ఇజ్రాయిల్ ఆమోదించిన వేళ ఈ కొత్త జాబితా వెలువడింది. ఈ ఆవాసాల వల్ల రెండు దేశాల ఏర్పాటు పరిష్కారానికి గల అవకాశాలు దెబ్బతింటాయని ఐక్యరాజ్య సమితి పేర్కొంది.

ఎన్నికల వేళ.. బీహార్‌లో సిఎం రోజ్‌గార్ యోజన ప్రారంభం

న్యూఢిల్లీ : త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్న బీహార్‌లో మహిళా ఓటర్లను ఆకర్షించేందుకు కేంద్రం, రాష్ట్రంలోని డబుల్ ఇంజన్ ప్రభుత్వాలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. శుక్రవారం బీహార్ మహిళల కోసం 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన' పథకాన్ని ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ పథకం కింద బీహార్‌లోని 75 లక్షల మంది మహిళల బ్యాంక్ అకౌంట్లలో రూ.10 వేల చొప్పున నగదు నేరుగా జమ చేశారు. ఈ పథకం కోసం కేంద్రం రూ.7,500 కోట్లను ఖర్చు చేసింది. ఈ పథకం ద్వారా ప్రతి లబ్దిదారునికి ప్రారంభ గ్రాంట్‌గా పదివేలు అకౌంట్స్‌లో జమ అవుతాయి. తదుపరి దశల్లో రెండు లక్షల రూపాయల వరకు అదనపు ఆర్థిక సహాయం లభించే అవకాశం ఉంది. ఈ పథకం ద్వారా అందిన డబ్బుతో వ్యవసాయం, పశు పోషణ, హస్తకళలు, టైలరింగ్, చేనేత, ఇతర చిన్న తరహా సంస్థలు వంటి వారు ఎంచుకున్న రంగాల్లో మహిళలు ఆ డబ్బును ఉపయోగించుకోవచ్చు. వారి ఆర్థిక లబ్ధి కోసం ఈ డబ్బును ఉపయోగించుకోవచ్చు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ లబ్దిదారులతో సంభాషించారు.

సూర్యకుమార్‌కు మ్యాచ్ ఫీజులో కోత

దుబాయ్: టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌కు అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) మందలించడంతోపాటు జరిమానా విధించింది. పాకిస్తాన్‌తో గ్రూప్ లీగ్ మ్యాచ్ సందర్భంగా రాజకీయ వ్యాఖ్యలు చేసినందుకు ఐసిసి సూర్యను మందలించడంతోపాటు మ్యాచ్ ఫీజులో 30శాతం కోత విధిస్తున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. సూర్యకుమార్ వ్యాఖ్యలపై పాకిస్తాన్ క్రికెట్ బోర్డు(పిసిబి) ఐసిసికి ఫిర్యాదు చేసింది.

ఆటగాళ్లు క్రీడలవరకే పరిమితం కావాలని, టాస్ సందర్భంగా సూర్యకుమార్ యాదవ్ సైనిక ఘర్షణ కారణంగా పాక్ ఆటగాళ్లతో షేక్‌హ్యాండ్ ఇచ్చేందుకు భారత ఆటగాళ్లు నిరాకరిస్తున్నారనే విషయాన్ని ఆ సందర్భంగా ఐసిసి ప్రతినిధులకు తెలియజేశాడని, దీంతో అతనిపై ఈ చర్యలకు ఉపక్రమిస్తున్నట్లు ఐసిసి తాజా ప్రకటనలో తెలిపింది.

పాలస్తీనాకు అండగా రోమ్

రోమ్‌లో పాలస్తీనియన్లకు సంఘీభావం తెలుపుతూ మహా ప్రదర్శన నిర్వహించారు. ఇజ్రాయిల్ సాగిస్తున్న దారుణాలపై ఆగ్రహం వ్యక్తంచేశారు. గాజా ప్రజలపై మారణకాండను ఆపేలా ప్రపంచదేశాలు జోక్యం చేసుకోవాలని నినదించారు.

ఈక్వెడార్‌లో 17 మంది ఖైదీలు మృతి

క్విటో : ఈక్వెడార్‌లో ఎస్మెరాల్డాస్ ప్రావిన్స్‌లోని జైలులో లాస్ టిగ్యురోన్స్ అనే క్రిమినల్ ముఠా మరొక గ్రూపుపై జరిగిన ఘర్షణల కారణంగా 17 మంది ఖైదీలు మృతి చెందారు. ఈ ఘటన శుక్రవారం జరిగింది. లాస్ టిగ్యురోన్స్ అనే ముఠా.. లాస్ టోబోస్, లాస్ చోనెరోస్ అనే గ్రూపు సభ్యులు జైళ్లలో లేకుండా చేయడానికే ఆ గ్రూపు ఖైదీలు మిగతా ఖైదీలపై ఘర్షణలకు దిగారు. ఈ ఘర్షణల్లో 17 మంది దారుణగా హత్యకు గురయ్యారు. ఈ ఘటనతో ఈక్వెడార్ ఆర్మీ, భద్రతా బలగాలు రంగంలోకి దిగి పరిస్థితి అదుపులోకి తెచ్చాయి.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate A Government of India Undertaking
ఎఆర్ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మి అవెన్యూ, రింగ్ రోడ్డు, విజయవాడ-520008.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
1) M/s **రామ మోహన ఫ్లై యాష్ బ్రిక్స్ మరియు కాంక్రీట్ వర్క్స్, ప్రొప్రయిటర్ : మట్టా అజయ్, తండ్రి : రామమోహన రావు,** ఆర్ ఎస్ నెం.296, గంటాలమ్మ దేవాలయం దగ్గర, దేశాయిపేట, విన్నకోట వారి వీధి, జలాల్ పేట్, మచిలీపట్నం, కృష్ణా-521001.
2) **శ్రీ మట్టా అజయ్, తండ్రి : రామమోహన రావు,** ఆర్ ఎస్ నెం.296, గంటాలమ్మ దేవాలయం దగ్గర, దేశాయిపేట, విన్నకోట వారి వీధి, జలాల్ పేట్, మచిలీపట్నం, కృష్ణా-521001.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్స్, 2002 (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి నోటీసు.

కెనరా బ్యాంక్, ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత/సంస్థ M/s **రామ మోహన ఫ్లై యాష్ బ్రిక్స్ మరియు కాంక్రీట్ వర్క్స్, ప్రొప్రయిటర్ : మట్టా అజయ్,** తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి **రూ. 28,26,207/- (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల ఇరవై ఆరు వేల రెండు వందల ఏడు రూపాయలు మాత్రమే)** మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ సెక్యూర్డ్ క్రెడిటార్ **చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 27.10.2017 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **తేదీ. 18.09.2018** న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక **స్వాధీనం తీసుకున్నారు** మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును రెండు ప్రముఖ వార్తాపత్రికలు **ఈనాడు (తెలుగు) & ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) తేది.25.09.2018** న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలసిన బకాయి **తేది 17.06.2025 నాటికి రూ.60,95,085.33 (అక్షరాల అరవై లక్షల తొంభై ఐదు వేల ఎనభై ఐదు రూపాయల ముప్పై మూడు పైసలు మాత్రమే)** + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసీ చట్టం, 2002 నందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు చట్టప్రకారం దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటి. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం తనఖా ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు. చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తనఖా పెట్టిన స్థిరాస్తి వివరములు

కృష్ణా జిల్లా, మచిలీపట్నం, దేశాయిపేట వద్ద ఆర్ ఎస్ నెం.296 నందు 675.59 చ॥మీ॥లు లేదా 807.99 చ॥గ॥లు లేదా 16.69 సెంట్లలోని డోర్ నెం. 2/409 గల ఆస్తి. డీడ్ ప్రకారం హద్దులు. **తనఖాదారు/టైటిల్ హోల్డర్ పేరు: శ్రీ మట్టా రామ్ మోహన్ రావు (మరణించినారు), లేటు మట్టా రామ్ మోహనరావు యొక్క చట్టపరమైన వారసులు : 1. శ్రీ మట్టా అజయ్, 2. శ్రీ మట్టా అశోక్, 3. శ్రీమతి కుంపటి ప్రియదర్శిని ఇందిర, 4. శ్రీమతి జూనపూడి భాను.**

తేది: 22.09.2025, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంకు లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంకు లిమిటెడ్‌తో కలిసినది)
IDFC FIRST Bank
సిఐఎన్ : L65110TN2014PLC097792
నమోదిత కార్యాలయం : కెఆర్ఎమ్ టవర్స్, 8వ అంతస్తు, హారింగ్‌టన్ రోడ్డు, చేట్‌పేట్, చెన్నై - 600031. టెలి : +91 44 4564 4000, ఫ్యాక్స్ : +91 44 45 64 4022

అనుబంధం IV (రూల్ 8(1))
స్వాధీనత నోటీసు (స్థిరాస్తి కొరకు)

ఎవరైతే దిగువసంతకందారు అయిన **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంకు లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంకు లిమిటెడ్‌తో కలిసినది)** యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ ఆసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం, 2002 క్రింద సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క (రూల్ 3) తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద అతనికి అందించిన అధికారాలను వినియోగించుకుంటూ రుణగ్రహీత, సహ రుణగ్రహీతలు మరియు హామీదారులను పిలుస్తూ డిమాండ్ ప్రకటన జారీచేయడమైనది. తేది **16.11.2024** పేర్కొన్న డిమాండ్ ప్రకటన పంపించిన తేదీ నుండి 60 రోజుల లోపు ప్రకటనలో పేర్కొనబడిన **రూ.21,28,967.58/- (ఇరవై ఒక్క లక్షల ఇరవై ఎనిమిది వేల తొమ్మిది వందల అరవై ఏడు రూపాయల యాభై ఎనిమిది పైసలు మాత్రమే) 14.11.2024** నాటికి **1. మొహమ్మద్ అబ్దుల్ కలాం, 2. మొహమ్మద్ సైరా బాను,** మొత్తాన్ని తిరిగి చెల్లింసవలసినదిగా కోరడమైనది.

రుణగ్రహీత/సహ రుణగ్రహీత/హామీదారులు తిరిగి చెల్లించడంలో విఫలం చెందినందున, రుణగ్రహీత/సహ రుణగ్రహీత/హామీదారులకు మరియు సాధారణ ప్రజలకు ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8తో చదువుతూ చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (4) క్రింద అతను/ఆమెకు సంక్రమించిన అధికారాలతో దిగువ వివరించిన ఆస్తిని **22 వ రోజున సెప్టెంబరు 2025** న దిగువసంతకందారు స్వాధీనపరుచుకున్నారు.

ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాము మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు **ఐడిఎఫ్‌సి బ్యాంకు లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంకు లిమిటెడ్‌తో కలిసినది)** ఛార్జీకి లోబడి ఉంటాయి. దానిపై వున్న అసలు మరియు వడ్డీ **రూ. 21,28,967.58/- (ఇరవై ఒక్క లక్షల ఇరవై ఎనిమిది వేల తొమ్మిది వందల అరవై ఏడు రూపాయల యాభై ఎనిమిది పైసలు మాత్రమే).**

సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలపై రుణగ్రహీతల దృష్టిని ఆకర్షించడమైనది.

స్థిరాస్తి యొక్క వివరణ

ఫ్లాట్ యొక్క ఆ ముక్క మరియు పార్శిల్ మూడవ అంతస్తులో వున్న గ్రూప్ హౌస్ పేరు గల ఎస్.ఆర్. టవర్స్, మూడవ అంతస్తు, ఆర్.ఎస్.నం.219/3ఎ, డోర్ నం.12-85, మూల్యాంకనం.నం.5945, పాత మూల్యాంకనం.నం.2562 పన్ను ప్రకారముగా వున్న డోర్ నం.12-54/6, పాత డోర్ నం.12-32, కృష్ణా జిల్లా, విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా, పటమట ఉప-జిల్లా, పెనమలూరు మండలం, కానూరు గ్రామం, ఆంధ్రప్రదేశ్-520007లో వుంది. మరియు **సరిహద్దులు : 3వ అంతస్తులోని ఫ్లాట్ యొక్క సరిహద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: కామన్ పాసేజ్, దక్షిణం: ఓపెన్ టు స్కై.** మూడవ అంతస్తులో వున్న ఎస్.ఆర్.టవర్స్ యొక్క ఫ్లాట్ ప్లింత్ ఏరియా 600 చ.అ.లతో ఈ సరిహద్దులలో వుంది. 20 చ.అ.ల ప్లింత్ ఏరియాలో స్కూటర్ పార్కింగ్ తో పాటు., అన్ని ఫిక్చర్లు మరియు ఫిట్టింగులు ఆపై పేర్కొన్న అపార్టుమెంటు జాయింట్ హక్కులు కలిగి అనగా., మెట్లు, మురికి కాలువ, నీటి కనెక్షన్, పాసేజ్ మార్గము, సాధారణ ప్రాంతము, మరియు సాధారణ సౌకర్యాలతో పేర్కొనబడని జాయింట్ హక్కులు, అన్నీ సౌలభ్య హక్కులతో. భూమి యొక్క పూర్తి **సరిహద్దులు:- తూర్పు: షేక్ సర్దార్ మరియు ఇతరుల ఆస్తి, 74'-03", పడమర: షేక్ మక్బుల్ ఇతరులకు అమ్మిన ఆస్తి, 74'-03", ఉత్తరం: పంచాయితీ రోడ్డు, 27'-00", దక్షిణం: వెంకటేశ్వర రైస్ మరియు దాల్ మిల్ ఆస్తి, 27'-00".** ఈ సరిహద్దులలోని విభజింపబడని పేర్కొనబడని పైన పేర్కొన్న వాటికి గానూ 222-68 చ.గ.లు.,=186-18 చ.మీ.లు, విస్తీర్ణత 20 చ.గ.లు., 16-72 చ.మీ.లు.

తేదీ : 22-09-2025
ప్రదేశం : ఆంధ్రప్రదేశ్
లోన్ ఖాతా నం: 35849848

సం/- అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంకు లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంకు లిమిటెడ్‌తో కలిసినది)

SMFG IndiaCredit Pragati Ki Nayi Pehchaan
ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీస్: 10వ అంతస్తు, ఆఫీస్ నెం.101, 102 &103, 2 నార్త్ అవెన్యూ, మేకర్ మాక్సిటి, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా(ఇ), ముంబయి-400051

డిమాండ్ నోటీసు
ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("ది యాక్ట్") మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("ది రూల్స్") యొక్క నియమాల క్రింద

క్రింది సంతకందారు **ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్** (ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్) యొక్క అధీకృత అధికారిగా, చట్టం క్రింద మరియు రూల్ 3తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు(లు) జారీచేసి, సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా సదరు నోటీసు(లు)ల్లో పేర్కొనబడిన బకాయి మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా దిగువ రుణగ్రహీత(లు)ను ఆహ్వానించారు. క్రింది సంతకందారు భావించునది ఏమనగా, రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసులను తీసుకొనుటలో తప్పించుకుంటున్నారని భావించబడి, అందుకు రూల్స్ ప్రకారం ఆవరణలో అతికించుట మరియు దినపత్రికలో ప్రచురించుట జరిగింది. డిమాండ్ నోటీసుల్లోని విషయాలు ఇందు దిగువ వివరించబడినవి:

రుణగ్రహీత పేరు & రుణ ఖాతా నెంబరు	డిమాండ్ నోటీసు తేది / మొత్తం
1) టీ హౌస్ మరియు బేకరీ 2) బొల్లెపల్లె సతీష్ 3) బొల్లెపల్లె రాజ్యలక్ష్మి LAN – 212120911427975	18 సెప్టెంబర్, 2025 12 సెప్టెంబర్, 2025 నాటికి రూ.36,51,674/- (రూపాయలు ముప్పై ఆరు లక్షల యాభైఒకవేల ఆరు వందల డెబ్బై నాలుగు మాత్రమే)

తనఖాపెట్టిన స్థిరాస్తి వివరణ ఆస్తి యజమాని - బొల్లెపల్లె సతీష్
ఆస్తి వివరణ : గుంటూరు జిల్లా - ఫిరంగిపురం ఎస్ఆర్ఓ-నుదురుపాడు గ్రామం, డి.నెం.203-2, డోర్ నెం.7-218 ఈ పరిధిలోపు ఆర్‌సిసి బిల్డింగ్ యొక్క 786 చ.అ.లతో పాటుగా ఆస్తి యొక్క 290.4 చ.గ.ల విస్తీర్ణం మొత్తం భాగం. సరిహద్దులు: తూర్పు: పంచాయితీ బజార్; పడమర: పంచాయతీ బజార్; ఉత్తరం: కొల్లి సంజీవరెడ్డి ఆస్తి, దక్షిణం: ముక్కాముల వరలక్ష్మి ఆస్తి.

రుణగ్రహీతలను ఇందుమూలంగా సలహా ఇవ్వబడునది ఏమనగా, డిమాండ్ నోటీసులను స్వీకరించవలసిందిగా మరియు అందు డిమాండ్‌చేసిన మొత్తాలను చెల్లించు తేది వరకు వర్తించబడు వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ చార్జీలు, ఖర్చులు మరియు వ్యయాలతోపాటు ఈ ప్రచురణ తేది నుండి 60 రోజుల్లోగా ఇందు పై పేర్కొనబడిన చెల్లించగలరు. రుణగ్రహీత గమనించవలసింది ఏమనగా, ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్స్, సెక్యూర్డ్ క్రెడిటర్ మరియు రుణగ్రహీతల ద్వారా సెక్యూర్డ్ అసెట్స్‌ను తాకట్టుపెట్టుట ద్వారా స్థిరాస్తి/ఆస్తుల పై రుణగ్రహీత సెక్యూర్డ్ డెట్ ద్వారా రుణ సదుపాయాన్ని పొందియున్నారు. నిర్ణీత సమయంలోగా వారి బకాయిలను చెల్లించుటలో రుణగ్రహీత విఫలం చెందినప్పటికీ, ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్స్ రియలైజ్ చెల్లింపు తేది వరకు మరియు దాని క్రింద చట్టం మరియు రూల్స్ క్రింద అందుబాటులోని ఏదైనా ఇతర నివారణను ప్రారంభించడం ద్వారా లేదా అమ్మకం రూపంలో దాని బదిలీకి పరిమితి లేకుండా సెక్యూర్డ్ అసెట్స్‌ను చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అన్ని హక్కులను వినియోగిస్తుంది. ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్స్ సెక్యూర్డ్ అసెట్స్ అటాచ్ మరియు/లేదా సీలు స్వాధీనం అమ్మకం లేదా బదిలీ హక్కులతో స్వాధీనం చేసుకుంది. సెక్యూర్డ్ అసెట్స్ అమ్మకం, తాకట్టుపెట్టిన ఆస్తుల విలువ ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్స్‌కు చెల్లించాల్సిన బకాయితో కవరుకాని పక్షంలో, ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్స్ మిగతా బకాయిల రికవరీకి విడిగా చట్టబద్ధ ప్రక్రియలు ప్రారంభించుటకు కూడా హక్కులు కలిగియుంది. ఏదేని ఇతర చట్టం క్రింద ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్స్‌కు అందుబాటులోగల అన్ని ఇతర రెమిటీస్ యొక్క అదనం మరియు ఇండిపెండెంట్‌లోకి ఈ రెమిడీ వుంటుంది.

సెక్యూర్డ్ అసెట్స్ విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13(8) పై రుణగ్రహీత(లు) శ్రద్ధ వహించవలసిందిగా కోరబడుచున్నది మరియు తదుపరి చట్టంలోని సెక్షన్ 13(13)కు, ఏదైతే రుణగ్రహీత ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్స్ వారి ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా ఏవేని సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా ఇతర రూపాల (వ్యాపారం యొక్క సాధారణ కోర్సులో ఇతరత్రా) రూపంలో బదిలీచేయు లేదా సెక్యూర్డ్ అసెట్‌తో డిస్పోసింగ్ లేదా లావాదేవీలు నుండి నిషేదింపబడినారు మరియు పై విధంగా పాటించని పక్షంలో సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షకు గురికాగలరు. డిమాండ్ నోటీసు యొక్క ఒక కాపీని పొందకోరు రుణగ్రహీత దిగువ సంతకందారు నుండి ఏదేని పని రోజుల్లో పనివేళల్లో పొందవచ్చును.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్
తేది: 27-09-2025

సం/- అధీకృత అధికారి
ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్

'ఓటుకు నోటు' కేసులో మత్తయ్య కు ఊరట

- క్వాష్ ఉత్తర్వులను రద్దు చేయాలనే ప్రభుత్వ పిటిషన్ కొట్టివేత

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

'ఓటుకు నోటు' కేసులో ఎ4గా ఉన్న జెరూసలెం మత్తయ్యకు సుప్రీంకోర్టులో ఊరట దక్కింది. ఈ కేసులో మత్తయ్యపై దాఖలైన ఎఫ్ఐఆర్‌ను రాష్ట్ర హైకోర్టు క్వాష్ చేయడాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది. క్వాష్ ఉత్తర్వులను రద్దు చేయాలని తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న జెరూసలేం మత్తయ్యపై 2016లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను తెలంగాణ హైకోర్టు క్వాష్ చేసింది. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ తెలంగాణ అవినీతి నిరోధక శాఖ అదే ఏడాది జూలై 6వ తేదిన సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఇదే సందర్భంలో ఈ కేసులో కీలక సాక్షిగా ఉన్న ఎల్విస్ స్టీఫెన్ సన్ సైతం సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్లపై గత వారం సిజెఐ జస్టిస్ బిఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్ లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ ముగించింది. ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది మెనకా గురుస్వామి, మత్తయ్య తరపున ప్రియాంక ప్రకాశ్, ఇతర న్యాయవాదులు వాదనలు వినిపించారు. ఈ కేసులో ఎ2గా బిషప్ హ్యారి సెబాస్టియన్, ఏ4 మత్తయ్యలు దాదాపు 20 సార్లు ఫోన్‌లో మాట్లాడుకున్నట్లు కాల్ డేటా చెబుతోందని మెనకా గురుస్వామి వాదనలు వినిపించారు. ఈ కేసు చాలా కీలకమైందని, ఎ4ను విచారించేందుకు అనుమతివ్వాలని తొమ్మిదేళ్లగా సుప్రీంకోర్టును కోరుతున్నట్లు అభ్యర్థించారు. ఈ కేసు క్రైం సీన్‌లోనే మత్తయ్య లేరని, అక్రమంగా ఇరికిస్తున్నారని ఆయన తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. ఈ వాదనలను పరిగణలోకి తీసుకొన్న ధర్మాసనం విచారణ ముగిస్తూ... తీర్పు రిజర్వ్ చేసింది. శుక్రవారం తీర్పు వెలువరించారు.

లేహ్ ఉద్యమ నాయకుడు వాంగ్‌చుక్ అరెస్ట్

కొనసాగుతున్న కర్ఫ్యూ

న్యూఢిల్లీ : లడఖ్‌కు రాష్ట్ర హోదా కల్పించాలని, రాజ్యాంగంలోని ఆరోషెడ్యూల్‌లో లడఖ్‌ను చేర్చాలని డిమాండ్ చేస్తూ ఉద్యమిస్తున్న పర్యావరణ కార్యకర్త, లేహ్ ఉద్యమ నాయకుడు సోనమ్ వాంగ్‌చుక్‌ను స్థానిక పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. లడఖ్‌లో పోలీసు కాల్పుల్లో నలుగురు మరణించగా, నిరసనల్లో 90మందికి పైగా గాయాలపాలైన సంగతి తెలిసిందే. లడఖ్ డిజిపి ఎస్‌డి జామ్వాల్ నాయకత్వంలోని బృందం లేహ్‌లో వాంగ్‌చుక్‌ను అరెస్టు చేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల తరువాత ఆయన మీడియాతో మాట్లాడాల్సి ఉండగా, అందుకు పోలీసులు అనుమతి నిరాకరించారు.

లడఖ్‌లో ఉద్రిక్త పరిస్థితులు

లడఖ్‌లో పరిస్థితి ఇంకా ఉద్రిక్తంగానే ఉంది. వరుసగా మూడోరోజు కూడా చాలా ప్రాంతాల్లో కర్ఫ్యూ కొనసాగుతోంది. లేహ్ జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాలతో శుక్రవారం అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, ఇతర విద్యా సంస్థలను, అంగన్‌వాడీ కేంద్రాలు మూతపడ్డాయి. శనివారం కూడా వాటికి సెలవు ప్రకటించారు. రాజధాని లేహ్‌లో దుకాణాలు మూసివేశారు. కీలక ప్రాంతాల్లో అదనపు బలగాలు పహారా కాస్తున్నాయి. శాంతి భద్రతలపై లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ కవీందర్ గుప్తా గురువారం సమీక్ష నిర్వహించారు. దుకాణాలు మూసివేతతో నిత్యావసర వస్తువులు దొరక్క ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలు, రవాణా సేవలను నిలిపివేశారు. తినడానికి ఆహారం కూడా దొరక్కట్లేదని స్థానికులు వాపోతున్నారు. ప్రభుత్వ రేషన్ దుకాణాలు మూసివేశారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కేంద్ర ప్రభుత్వ ప్రత్యక్ష పాలనను అక్కడి ప్రజలు మూడేళ్లుగా నిరసిస్తున్నారు. తమ భూమి, సంస్కృతి, వనరుల పరిరక్షణ కోసం రాజ్యాంగ భద్రత ఉండాలని కోరుతున్నారు. లడఖ్‌కు రాష్ట్ర హోదా కల్పించాలని, ఆరో షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేస్తూ రెండు వారాలుగా చేసిన దీక్షలను... హింసాత్మక ఘటనల నేపథ్యంలో వాంగ్‌చుక్ విరమించడంతోపాటు శాంతికి పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. కేంద్రం హోం మంత్రిత్వశాఖ (ఎంహెచ్‌ఎ), లడఖ్ ప్రతినిధుల మధ్య చర్చలు తిరిగి ప్రారంభించాలని ఒత్తిడి చేసేందుకే ఆయన నిరాహార దీక్ష చేపట్టిన సంగతి తెలిసిందే. లేహ్ అపెక్స్ బాడీ (ఎల్ఎబి), కార్గిల్ డెమోక్రటిక్ అలయన్స్ (కెడిఎ)లతో కలిసి వాంగ్‌చుక్ ఈ దీక్షలు నిర్వహించారు. హింస చెలరేగడానికి వాంగ్‌చుక్ కారణమంటూ కేంద్రహోంశాఖ బుధవారం ప్రకటన విడుదల చేయగా, తనను బలిపశువును చేసేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని ఆయన ప్రకటించిన సంగతి తెలిసిందే. కఠినమైన ప్రజా భద్రతా చట్టం (పిఎస్ఎ) కింద కేసు నమోదు చేసి, తనను రెండేళ్ల పాటు జైల్లో పెట్టేందుకు కేంద్రం చూస్తోందని వాంగ్ చుక్ వ్యాఖ్యానించారు. అసలు సమస్యకు మూలాన్ని పరిష్కరించకుండా, బలిపశువును చేయడం కోసం కేంద్రప్రభుత్వం వెతుక్కుంటోందని అన్నారు. ఆయనకు చెందిన స్వచ్ఛంద సంస్థ 'ది స్టూడెంట్స్ ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ మూమెంట్ ఆఫ్ లడఖ్'ను ఆర్థిక అక్రమాలు, విదేశీ నిధుల నియంత్రణ చట్టం నిబంధనల ఉల్లంఘన వంటి కారణాలతో లైసెన్స్ రద్దు చేసిన సంగతి తెలిసిందే.

వాంగ్‌చుక్ అరెస్టు సరికాదు ప్రతిపక్షాల ఖండన

వాంగ్‌చుక్ అరెస్టును పలు పార్టీలు, నాయకులు ఖండించారు. వాంగ్‌చుక్ అరెస్టు దురదృష్టకరమని జమ్ము కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. కేంద్రం తన వాగ్దానాలను అమలు చేయడంలో ఎందుకు విఫలమైందో అర్థం చేసుకోవడం కష్టమని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పరిస్థితిని మరింత తీవ్రతరం చేస్తుంది : జాన్ బ్రిట్టాస్

వాంగ్‌చుక్ అరెస్టును సిపిఎం ఎంపి జాన్ బ్రిట్టాస్ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేశారు. 'సోనం వాంగ్‌చుక్ అరెస్టును, లడఖ్ ప్రజలపై జరిగిన క్రూరత్వాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. నలుగురు ప్రాణాలు కోల్పోవడం, అనేకమంది గాయపడ్డం విషాదకరం. ఇటువంటి అణచివేత చర్యలు పరిస్థితిని మరింత తీవ్రతరం చేస్తాయి. అశాంతిని మరింత పెంచుతాయి. ఈ హింసను తక్షణమే ముగించాలని, లడఖ్ నాయకులతో నిజాయితీగా చర్చలు జరపాలని, శోకంతో ఉన్న కుటుంబాలకు పరిహారం అందించడంతోపాటు న్యాయం చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నాను' అని బ్రిట్టాస్ పేర్కొన్నారు.

శాంతియుతంగా ఆందోళన నిర్వహించిన వాంగ్‌చుక్ అరెస్టును ఖండిస్తున్నట్లు లడఖ్ ఎంపి హాజీ హనీఫా తెలిపారు. గాంధీవాద పద్ధతిలో ఆందోళన చేసిన కార్యకర్తను అరెస్టు చేయాల్సిన అవసరం ఏముందని కాంగ్రెస్ నాయకుడు జిఎ మీర్ ప్రశ్నించారు.

రెడ్ సెల్యూట్ మావో

- మసోలియం సందర్శన పుస్తకంలో సిపిఎం ప్రధాన కార్యదర్శి బేబీ సంతకం

బీజింగ్ : చైనా కమ్యూనిస్టు పార్టీ (సిపిసి) అంతర్జాతీయ విభాగ ఆహ్వానం మేరకు సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ నేతృత్వంలోని ప్రతినిధి బృందం చైనాలో పర్యటిస్తోంది. వారం రోజుల సందర్శనలో భాగంగా అక్కడి సిపిసి నేతలతో భేటీలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా.. సిపిఎం ప్రతినిధి బృందం మావో జెడాంగ్ సమాధి వద్ద నివాళులర్పించింది. సిపిఎం ప్రధాన కార్యదర్శి బేబీ మ్యూజియంలో ఉన్న సందర్శకుల పుస్తకంలో సంతకం చేశారు. ఈ సందర్భంగా మావో జెడాంగ్ కమ్యూనిస్టు ఉద్యమానికి చేసిన సేవలను ప్రశంసించారు.

మావోయిస్టు రామచంద్రారెడ్డి మృతదేహాన్ని భద్రపరచండి

- ఛత్తీస్‌గఢ్ పోలీసులకు సుప్రీం ఆదేశాలు

న్యూఢిల్లీ : పోలీసుల ఎన్‌కౌంటర్‌లో మరణించిన మావోయిస్టు అగ్ర నేత కట్టా రామచంద్రారెడ్డి పార్థివ దేహాన్ని భద్రపరచాలని సుప్రీంకోర్టు శుక్రవారం ఛత్తీస్‌గఢ్ పోలీసులను ఆదేశించింది. నారాయణ్‌పూర్ జిల్లాలో సోమవారం ఉదయం చోటుచేసుకున్న ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కట్టా రామచంద్రా రెడ్డి అలియాస్ రాజు, కడారి సత్యనారాయణ రెడ్డి అలియాస్ కోసాలు మరణించిన సంగతి తెలిసిందే. అది బూటకపు ఎన్‌కౌంటరా లేక హింస, వేధింపులకు పాల్పడ్డారా? అన్న విషయంపై హైకోర్టు నిర్ణయం తీసుకునే వరకు మృతదేహాన్ని ఖననం చేయరాదని లేదా దహనం చేయరాదని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఎజి మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం ఆదేశించింది.

దుర్గాపూజ సెలవుల అనంతరం పిటిషన్‌పై తిరిగి విచారణ చేపట్టాలని హైకోర్టును అభ్యర్థించినందున మృతదేహాన్ని దహనం చేయకూడదు లేక ఖననం చేయకూడదు అని ధర్మాసనం ఆదేశించింది. ఈ కేసులోని అన్ని వాదనలపై ఎలాంటి నిర్ణయాలను లేదా వైఖరులను తెలియపరచడం లేదని, వాటి అర్హతపై కూడా ఎలాంటి అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం లేదని ధర్మాసనం పేర్కొంది. తన తండ్రిని హింసించి బూటకపు ఎన్‌కౌంటర్‌లో చంపారని, మృతదేహాన్ని ఖననం చేయడానికి పోలీసులు ప్రయత్నిస్తున్నారని పిటిషనర్ రాజా చంద్ర పేర్కొన్నారు. పిటిషన్‌దారు రాజాచంద్ర హైదరాబాద్‌లోని ఎన్ఎఎల్ఎస్ఎఆర్ లా యూనివర్శిటీలో రీసెర్చర్‌గా పనిచేస్తున్నారు. ఛత్తీస్‌గఢ్ అధికారులతో కాకుండా సిబిఐ నేతృత్వంలోని స్వతంత్ర సంస్థ ఆధ్వర్యంలో బూటకపు ఎన్‌కౌంటర్‌పై విచారణ చేపట్టాలని, మరోసారి పోస్ట్‌మార్టం నిర్వహించాలని పిటిషనర్ అభ్యర్థించినట్లు ధర్మాసనం తెలిపింది. పిటిషనర్ హైకోర్టును ఆశ్రయించారని, ఈ అంశాన్ని అత్యవసరంగా విచారించలేమని అనడంతో పిటిషనర్ సుప్రీంకోర్టుకు వచ్చారని పేర్కొంది.

సెటానిక్ వర్సెస్‌పై పిటిషన్‌ను తోసిపుచ్చిన సుప్రీం

న్యూఢిల్లీ : ప్రముఖ నవలా రచయిత సల్మాన్ రష్దీ రాసిన వివాదాస్పద నవల 'ది సెటానిక్ వర్సెస్'ను నిషేధిస్తూ ఆదేశాలు జారీ చేయాలని కోరుతున్న పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీంకోర్టు శుక్రవారం తిరస్కరించింది. గతేడాది నవంబరులో ఢిల్లీ హైకోర్టు జారీ చేసిన ఆదేశాలను పిటిషనర్లు ఈ సందర్భంగా తమ పిటిషన్‌లో ప్రస్తావించారు. శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకుని సెటానిక్ వర్సెస్‌ను దిగుమతి చేసుకోవడాన్ని నిషేధించాలని 1988లో రాజీవ్‌గాంధీ ప్రభుత్వం నిర్ణయించింది. ఆ రద్దుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను కోర్టు ముందు వుంచడంలో అధికారులు విఫలమైనందున ఇక దీనిపై విచారణను ఆపేస్తున్నట్లు ఢిల్లీ హైకోర్టు తెలిపింది. ఆ నిషేధపు నోటిఫికేషన్ ఉనికిలో లేదనే భావించాలని వ్యాఖ్యానించింది. ఢిల్లీ హైకోర్టు ఆదేశాలను ప్రాతిపదికగా చేసుకునే పిటిషనర్లు తాజాగా సుప్రీంను ఆశ్రయించారు. హైకోర్టు ఆదేశాలతో ఆ పుస్తకం అందుబాటులో వుందని వారు పేర్కొన్నారు. హైకోర్టు ఆదేశాలను సవాలు చేసేందుకు ఇది సరైన మార్గం కాదంటూ సుప్రీం బెంచ్ ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది.

ప్రయివేటీకరణతో పేదలకు అందని విద్య

(మొదటి పేజీ తరువాయి)

బాలికలు, యువత విద్యకు దూరమవుతున్నారని తెలిపారు. డ్రగ్స్, మత్తు పదార్థాలను నియంత్రిచడంతో పాలకులు ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. రమాదేవి మాట్లాడుతూ.. సమాజంలో స్త్రీ, పురుష బేధాలు నేటికీ కొనసాగుతుండటం అత్యంత బాధాకరమని, సమానత్వం కోసం పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. నేటికీ మహిళలకు రక్షణ లేకుండాపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలను కించపరిచే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నేతలు వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. రానున్న రోజుల్లో ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని కోరారు. సిహెచ్.పావని మాట్లాడుతూ.. రాష్ట్రంలో అనేకమంది విద్యార్థినులపై హత్యలు, లైంగిక దాడులు, వేధింపులు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు పి.రామ్మోహన్, రాష్ట్ర కార్యదర్శి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ... ప్రభుత్వం నూతన విద్యా విధానాన్ని తీసుకొచ్చి విద్యార్థులకు తీరని ద్రోహం చేసిందన్నారు. మహిళా మల్లయోధుల పట్ల బిజెపి ఎంపి అసభ్యకరంగా ప్రవర్తించిన ఆ పార్టీ అధిష్టానం పట్టించుకోలేదన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో కేసు నమోదు చేసి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా కమిటీ సభ్యురాలు పల్లవి, రాష్ట్ర గర్ల్స్ కమిటీ కో కన్వీనర్లు లలిత, పి.పవిత్ర, జ్యోతి, అమూల్య, నవిత, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.గణేష్, టి.ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యుపిలో రైతు నాయకుల గృహ నిర్బంధం

- ఖండించిన సిపిఎం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉత్తరప్రదేశ్ పర్యటన సందర్భంగా నిరసనలు వెల్లువెత్తే అవకాశముందని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం భయపడింది. ముందుజాగ్రత్తగా రాష్ట్రంలోని రైతు సంఘాల నాయకులను గృహ నిర్బంధం చేసింది. అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శనను ప్రారంభించడానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ గురువారం ఉదయం గ్రేటర్ నోయిడాకు వచ్చినప్పుడు కలెక్టరేట్ ముందు భారీ నిరసన నిర్వహించాలని రైతు సంఘాలు నిర్ణయించాయి. ఈ చర్యను నివారించడానికి, యుపి పోలీసులు ఆల్ ఇండియా కిసాన్ సభ (ఎఐకెఎస్) జిల్లా అధ్యక్షుడు రూపేష్ వర్మ, కిసాన్ ఏక్తా సంఘ్ జాతీయ అధ్యక్షుడు సురాన్ ప్రధాన్, భారతీయ కిసాన్ పరిషత్ జాతీయ అధ్యక్షుడు సుఖ్‌బీర్ ఖలీఫా వంటి నాయకులను ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు గృహ నిర్బంధంలో ఉంచారు. రైతులపై ఉన్న కేసులను ఉపసంహరించుకోవడం, కొత్త వ్యవసాయ చట్టాల ఆలోచన విరమించుకోవాలని, భూసేకరణకు తగిన పరిహారం ఇవ్వాలని వంటి డిమాండ్లను లేవనెత్తుతూ శుక్రవారం ఉదయం కలెక్టరేట్ ముందు భారీ నిరసనను నిర్వహించాలని రైతు సంఘాలు నిర్వహించాయి. యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం రైతు నాయకులను గృహ నిర్బంధంలో ఉంచింది.

బిజెపి ప్రభుత్వ పిరికిపంద చర్య : సిపిఎం

నిరసనలకు భయపడి రైతు నాయకులను నిర్బంధించడం యుపిలోని బిజెపి ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ పిరికితనానికి నిదర్శనమని సిపిఎం విమర్శించింది. మోడీ పాలనలో రైతులు ఇబ్బందులు పడుతుండగా, కార్పొరేట్లు, పారిశ్రామికవేత్తలకు ఎర్ర తివాచీ పరుస్తున్నారని పేర్కొంది. రైతు నేతల అక్రమ గృహ నిర్బంధాన్ని సిపిఎం ఖండించింది.

బాణసంచా పూర్తిగా నిషేధిస్తే మాఫియా చేతుల్లోకి

- సమతూకంతో కూడిన వైఖరి అవసరం : సుప్రీం వ్యాఖ్య

న్యూఢిల్లీ : బాణసంచాపై పూర్తిగా నిషేధం విధించడం వల్ల ఆ పరిశ్రమ మాఫియా చేతుల్లోకి వెళుతుందని సుప్రీంకోర్టు శుక్రవారం వ్యాఖ్యానించింది. తద్వారా ఆ బాణసంచాను మోసపూరితంగా ప్రజలకు విక్రయించేందుకు అవకాశం ఏర్పడుతుందని పేర్కొంది. బాణసంచాపై పూర్తి నిషేధం వల్ల ఉపయోగం లేదని, దీనిపై సమతూకంతో కూడిన వైఖరి అవసరమని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. బీహార్‌లో మైనింగ్‌పై పూర్తి నిషేధం విధించడం వల్ల అందులోకి మాఫియా ప్రవేశించడానికి దారితీసిన పరిస్థితులను సిజెఐ జస్టిస్ బిఆర్ గవాయ్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. బాణసంచా పరిశ్రమలో జీవనోపాధి పొందే హక్కు, వాయు కాలుష్యం కారణంగా ఇబ్బంది పడకుండా పరిశుద్ధమైన వాతావరణాన్ని కల్పించే హక్కు ఉండేలా సమతూకంతో కూడిన విధానం చేపట్టాలని సుప్రీం సూచించింది. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని ఒక పరిష్కారాన్ని కనుగొనాలని పర్యావరణ మంత్రిత్వ శాఖను ధర్మాసనం ఆదేశించింది. బాణసంచా తయారీదారులు, విక్రయదారులు సహా అన్ని పక్షాల వాదనలను వినాలని కోరింది. గ్రీన్‌క్రాకర్స్‌ను ఉత్పత్తి చేసే ఎన్ఇఇఆర్ఐ, పిఇఎస్ఒ వంటి సంస్థలు తమ కార్యకలాపాలను కొనసాగించేందుకు కోర్టు అనుమతించింది. తదుపరి ఆదేశాలు వచ్చేంత వరకు నిషేధిత ప్రాంతాల్లో తమ ఉత్పత్తులను విక్రయించబోమని హామీ ఇవ్వాలని కోర్టు వారిని ఆదేశించింది.

రాష్ట్రంలో లాజిస్టిక్స్ యూనివర్సిటీ

(మొదటి పేజీ తరువాయిలు)

లైఫ్ సైన్సెస్ రంగాలపై దృష్టి పెట్టినట్లు ఆయన తెలిపారు. 2026 నాటికి భోగాపురం ఎయిర్‌పోర్టు ఆపరేషనల్ ఎయిర్‌పోర్టుగా మారుతుందన్నారు. రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో 14,966 కిలోమీటర్ల రహదారులను రూ.4,500 కోట్లతో త్వరలో చేపట్టనున్నట్లు చెప్పారు. హైదరాబాద్, అమరావతి, చెన్నై, బెంగళూరు నగరాలను కలుపుతూ ఎలివేటెడ్ హైస్పీడ్ కారిడార్ (బుల్లెట్ ట్రైన్) ప్రాజెక్టు కూడా వస్తుందన్నారు. నియోజకవర్గాల్లో జరిగే జాతీయ రహదారులు, రైల్వే స్టేషన్ల ప్రాజెక్టులపై స్థానిక ప్రజా ప్రతినిధులు శ్రద్ధపెట్టాలని, అవి మనవి కావనే అభిప్రాయంతో ఆయా పనులపై అశ్రద్ధ చేయొద్దని ఎమ్మెల్యేలు, మంత్రులకు సిఎం సూచించారు. రైల్వేల్లో హైస్పీడ్ ఎలివేటెడ్ కారిడార్లపై చర్చలు జరుగుతున్నాయన్నారు.

డిఎస్‌సిపై అభ్యంతరాలు

తెలిపారు. ఫైనల్ అప్పీలేట్ అథారిటీదే తుది నిర్ణయమని పేర్కొన్నారు. అక్టోబర్ 25వ తేదీలోపు వచ్చిన ఫిర్యాదులు, అభ్యంతరాలను 30 రోజుల్లో పరిష్కరిస్తామని వెల్లడించారు. ఫిర్యాదులు, అభ్యంతరాల కోసం జోనల్ స్థాయిలో mdscgrievaces.z1@apschooledu.in, mdscgrievaces.z2@apschooledu.in, mdscgrievaces.z3@apschooledu.in, mdscgrievaces.z4@apschooledu.in మెయిళ్లకు, రాష్ట్రస్థాయి కమిటీ mdscgrievaces.state@apschooledu.in, మెయిల్‌కు తుది అప్పీల్ కోసం mdscappellateauthority@apschooledu.in మెయిల్‌కు పంపించాలని తెలిపారు.

నెతన్యాహుకు శృంగభంగం

- యుఎన్‌లో ప్రసంగాన్ని బహిష్కరించిన బ్రిటన్, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా సహా పలు దేశాలు
- స్పందించకుండా సభలోనే భారత్
- హమాస్ పని పూర్తిచేస్తామంటూ ఇజ్రాయిల్ అధ్యక్షుడి హూంకరింపు

యుఎన్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న నెతన్యాహు (ఇన్‌సెట్‌లో), పాలస్తీనా సహా పలు దేశాలు బహిష్కరించడంతో ఖాళీగా ఉన్న కుర్చీలు

న్యూయార్క్ : ఐక్య రాజ్య సమితి (యుఎన్) సర్వసభ్య సమావేశంలో ఇజ్రాయిల్ అధ్యక్షుడు బెంజమిన్ నెతన్యాహు ప్రసంగాన్ని అమెరికా మిత్రపక్షాలుసహ పలు దేశాలు బహిష్కరించాయి. ఆయన మాట్లాడ టం ప్రారంభించగానే పాలస్తీనాకు మద్దతుగా బ్రిటన్, ఫ్రాన్స్, కెనడా, బెల్జియం, ఆస్ట్రేలియాతో సహా పలు అరబ్, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలు నినాదాలు చేసుకుంటూ వాకౌట్ చేశాయి. సభలో అమెరికా రాయ బారులు, హంగేరి, చెక్ రిపబ్లిక్‌లు ఉన్నాయి. వాటితోపాటు భారత్ వాకౌట్ చేయకుండా, స్పందించకుండా సభలోనే ఉండటం గమనార్హం. సభలో నెతన్యాహూ మాట్లాడుతూ జాతీయ భద్రత కోసం అంటూ గాజాలో మారణహోమాన్ని సమర్థించుకున్నారు. గాజాలో హమాస్ పని పూర్తి చేస్తామని అన్నారు. హంతకులు, అత్యాచారాలు చేసేవారు, చిన్నపిల్లలను చంపేవారికి మీరు మద్దతు ఇస్తున్నారా అంటూ పాలస్తీనాకు మద్దతు ఇస్తున్న దేశాలపై నిందలు వేశారు. ఇజ్రాయిల్ భూభాగంలో పాలస్తీనాకు చోటు లేదంటూ నిస్సిగ్గుగా ప్రకటించారు. తమకు అండగా నిలిచిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను పలుమార్లు పొగిడారు. ఐక్యరాజ్య సమితి కమిషన్, అంతర్జాతీయ న్యాయస్థానం, అనేక దేశాలు చేస్తున్న ఆరోపణలను ఖండిం చారు. ఇరాన్, ఖతార్‌లపై దాడులతో శత్రువుల ఆస్తులను ధ్వంసం చేశామని, గాజాలో తాము అనుకున్నది సాధిస్తామని సమావేశంలో చెప్పుకొచ్చారు. మరోవైపు నెతన్యాహు కార్యాలయం ఇజ్రాయిల్ సరిహద్దు వైపు ట్రక్కులపై లౌడ్‌స్పీకర్లు ఏర్పాటు చేయాలని, అందరూ అధ్యక్షుడి మాటలను వినేలా ఏర్పాట్లు చేయాలని సైన్యాన్ని ఆదేశించింది.

ప్రపంచ దేశాలు సహాయం చేయాలి : అబ్బాస్

మరోవైపు గురువారం పాలస్తీనా నాయకుడు మహమ్మద్ అబ్బాస్ సర్వసభ్య సమావేశంలో ఆన్‌లైన్‌లో ప్రసంగం చేశారు. అమెరికా వీసా నిరాకరించడంతో ఆయన ఆన్‌లైన్‌లో ప్రసంగించారు.. పాలస్తీనాను గుర్తిస్తున్నామని అనేక దేశాలు ప్రకటించడాన్ని స్వాగతించారు. దేశాన్ని సాధించడానికి మరింత సహాయం చేయాలని కోరారు. పాలస్తీనా ప్రజలకు న్యాయం చేయడానికి అంతర్జాతీయ సమాజాని ఇదే సమయమని, ఆక్రమణ నుంచి విముక్తి పొందడానికి, చట్టబద్ధ హక్కులను సాధించడానికి ప్రపంచ దేశాలు సహాయం చేయాలి అబ్బాస్ కోరారు.

తక్షణం శాంతిని నెలకొల్పండి : ప్రతినిధుల డిమాండ్

ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో అనేక దేశాల ప్రతినిధులు గాజాలో తక్షణ శాంతి నెలకొనాలని, సాయం పంపాలని డిమాండ్ చేశారు. గాజాలో 65 వేల మందికి పైగా పాలస్తీనియన్లను ఇజ్రాయిల్ సైన్యం చంపిందని, 90% జనాభాను నిరాశ్రయులను చేసిందని, ఆకలి బాధలు పెరుగుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. 150కు పైగా దేశాలు పాలస్తీనాను గుర్తించాయి. అమెరికాలో పాలస్తీనా అనుకూల ప్రదర్శనలు జరుగుతున్నా ట్రంప్ ప్రభుత్వం గుర్తించలేదు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం వాషింగ్టన్‌లో మీడియాతో మాట్లాడుతూ వెస్ట్ బ్యాంక్‌ను ఇజ్రాయిల్ స్వాధీనం చేసుకోవడానికి అనుమతించబోమన్నారు.

ఆశను, సంఘీభావాన్ని అందిస్తాం

- గ్రెటా థన్‌బెర్గ్ వ్యాఖ్యలు
- గాజా దిశగా పయనిస్తున్న ఎయిడ్ ఫ్లోటిల్లా బృందం

గ్రీస్ నుండి గాజా దిశగా ప్రయాణాన్ని ప్రారంభించిన గ్రెటా థన్ బెర్గ్ బృందం

ఏథెన్స్ : ఇజ్రాయిల్ ఆంక్షలు, దాడులతో అతలాకుతలమవుతున్న గాజా ప్రజానీకానికి మానవతా సాయం అందించే లక్ష్యంతో బయలుదేరిన అంతర్జాతీయ బృందం గ్లోబల్ సుముద్ ఫ్లోటిల్లా శుక్రవారం గ్రీస్ నుండి గాజా దిశగా ప్రయాణాన్ని ఆరంభించింది. ఆ బోట్లను గాజా చేరనిచ్చేది లేదంటూ ఇజ్రాయిల్ పదే పదే హెచ్చరిస్తోంది. అయినా వాటిని లక్ష్య పెట్టకుండా ఈ నౌకల బృందం తన ప్రయాణాన్ని సాగిస్తోంది. స్వీడిష్ పర్యావరణ, సామాజిక కార్యకర్త గ్రెటా థన్‌బెర్గ్ సహా పలువురు సామాజిక, మానవ హక్కుల కార్యకర్తలు ఈ బోట్లలో ప్రయాణిస్తున్నారు. దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్న గాజా ప్రజలకు సంఘీభావం తెలియజేస్తూ, వారిలో ఆశలను సజీవంగా వుంచేందుకు తమ ఈ పర్యటన ఉద్దేశించబడిందని చెప్పారు. ఈ బోట్లలో అనేకమంది లాయర్లు, పార్లమెంటేరియన్లు కూడా వున్నారు. ఈ వారం ప్రారంభంలో డ్రోన్ల దాడులు జరగడంతో కొంత ఆందోళన నెలకొంది. పైగా మధ్యధరా సముద్రంలో సాగుతున్న ఈ ప్రయాణంతో అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు కూడా నెలకొన్నాయి. తాజా పరిణామాల నేపథ్యంలో ఇటలీ, స్పెయిన్ ఆ బృందానికి సాయంగా తమ నౌకలను పంపించాయి. వచ్చే వారం ప్రారంభంలో బోట్లు గాజా చేరుకుంటాయని భావిస్తున్నారు. గాజాకు సాయం చేరనివ్వబోమని ఇజ్రాయిల్ తేల్చి చెబుతున్న నేపథ్యంలో ఈ సాయాన్ని జెరూసలేంలోని కేథలిక్ చర్చికి అందజేస్తామని, అక్కడ నుండి వారు గాజాకు పంపుకోవాలని ఇటలీ ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదన తమకు ఆమోదయోగ్యమేనని ఇజ్రాఇయల్ తెలిపింది. గాజా ఎయిడ్ ఫ్లోటిల్లా దీన్ని తిరస్కరించింది. 'కేవలం మానవతా సాయాన్ని అందించడమొక్కటే లక్ష్యం కాదని, వారికి ఆశ, సంఘీభావాలను కూడా అందజేయాలని ప్రయత్నిస్తున్నామని గ్రెటా థన్‌బెర్గ్ వ్యాఖ్యానించారు. యావత్ ప్రపంచం పాలస్తీనా వైపు నిలబడిందని ఆమె స్పష్టం చేశారు.

హక్కుల కోసం గళమెత్తిన కార్మికులు

- పనిదినాలు, వేతనాలు పెంచాలని డిమాండ్
- దక్షిణ కొరియాలో భారీ ప్రదర్శన



సియోల్ : అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కార్మికులు గళమెత్తారు. దక్షిణ కొరియాలోని సెంట్రల్ సియోల్‌లో భారీ ప్రదర్శన నిర్వహించారు. పనిదినాలు, వేతనాలతో పాటు పలు అంశాలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. స్థానిక మీడియా నివేదికల ప్రకారం కార్మికులకు 5 శాతం వేతన పెంపు, వారానికి నాలుగున్నర రోజుల పని విధానాన్ని అమలు చేయాలని కోరుతూ.. టీ-షర్టులు ధరించిన కార్మికులు నినదించారు. సియోల్‌లోని చారిత్రాత్మక పౌర ప్లాజా అయిన గ్వాంగ్‌వామున్ స్క్వేర్ గుండా బ్యానర్లు, ప్లకార్డులను పట్టుకుని కవాతు చేశారు. తక్కువ పని వారాన్ని డిమాండ్ చేస్తూ పాడిన పాటలు మార్మోగాయి. చాలా మంది నిరసనకారులు 'జనరల్ స్ట్రైక్' అనే పదంతో ఎర్రటి హెడ్‌బ్యాండ్ లను ధరించి ప్రదర్శనలో కదం తొక్కారు.

పడిపోతున్న జనన రేటును తిరిగి గాడిలో పెట్టడానికి తక్కువ పని దినాలు చాలా కీలకంగా మారతాయని యూనియన్ నాయకులు వాదిస్తున్నారు. దక్షిణ కొరియాలో స్త్రీల సంతానోత్పత్తి రేటు 0.75తో ప్రపంచంలోనే అత్యల్పంగా ఉంది. ప్రస్తుత పోకడలు కొనసాగితే 2072 నాటికి జనాభా దాదాపు మూడింట ఒక వంతు తగ్గుతుందని అంచనా.దక్షిణ కొరియా ఉత్పాదకత యుఎస్, జర్మనీ, నెదర్లాండ్స్ కంటే వెనుకబడి ఉంది. ఒఇసిడి డేటా ప్రకారం 2023లో కొరియన్ కార్మికులు గంటకు జిడిపిలో 54.64 డాలర్ల మేర ఉత్పత్తి చేశారు, ఇది ఒఇసిడి దేశాల్లో 10వ అత్యల్పం. యూఎస్‌లో 97.05 డాలర్లు, జర్మనీలో డాలర్లు 93.72 ఉన్నది. రికార్డు స్థాయిలో తక్కువ జనన రేటుతో ఇబ్బంది పడుతున్న జపాన్, పని ప్రదేశాల సౌలభ్యాన్ని కొంతమేర ప్రవేశపెట్టింది. స్థానిక మీడియా ప్రకారం, కొన్ని స్థానిక జపాన్ ప్రభుత్వాలు, ప్రయివేట్ కంపెనీలు ప్రస్తుతం ఉద్యోగులు పని, కుటుంబాన్ని సమతుల్యం చేసుకోవడంలో సహాయపడటానికి నాలుగు రోజుల పనిదినాలు, ఇతర ప్రోత్సాహకాలు అందిస్తున్నాయి.

కార్పొరేట్ కొరియా అంతటా పెరుగుతున్న కార్మికుల వ్యతిరేకతను ప్రతిబింబించే డిమాండ్లతో ఉద్యోగ సంఘాలు పదవీ విరమణ వయసు పొడిగింపును కూడా ఒత్తిడి చేస్తున్నాయి. ఇటీవల కొన్ని యూనియన్లతో వేతన ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఉత్పత్తికి అంతరాయం కలిగించే వివాదాలను పరిష్కరించుకున్నాయి. కార్మిక మంత్రిత్వ శాఖ ఈ ఏడాది చివర్లో తక్కువ పని వారానికి కుదించే బిల్లును ప్రతిపాదించాలని యోచిస్తున్నట్టు సమాచారం. గతంలో కార్మిక సంఘాలకు ప్రభుత్వం హామీలిచ్చినా.. సమస్యలు పరిష్కారం కాలేదని కార్మికసంఘాలు పేర్కొంటున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం చర్యలు తీసుకోని.. యాజమాన్యాలపై తగినరీతిలో ఒత్తిడి తేవాలని డిమాండ్ చేస్తున్నాయి.

చెవి కోసుకోవడం

సౌమ్య, రత్నాకర్ దంపతుల గారాల బిడ్డ రుద్రాంశ్. అల్లరి చేయడంలో వాడికి వాడే సాటి. ఇంట్లో వాడి అల్లరి భరించలేక, వాడిని వీధి చివర ఉన్న ఆటల బడిలో చేర్పించారు. మొదట్లో, కొత్త వాతావరణానికి అలవాటు పడలేక 'నేను బడికి వెళ్ళను' అని రుద్రాంశ్ చాలా మారాం చేశాడు. సౌమ్య రోజూ వాడితో పాటే బడికి వెళ్ళి వాడి పక్కనే కూర్చునేది. కొన్నాళ్ళకు తోటి పిల్లలతో ఆడుకోవడం, కలిసి ఉండటం వాడికి బాగా అలవాటయ్యింది. బడిలో కొత్త కొత్త ఆటలు, పాటలు నేర్చుకోవడంతో వాడికి బడి అంటే ఇష్టం పెరిగింది. ఒక రోజు, రుద్రాంశ్ బడి నుంచి వచ్చాక 'ఆకలేస్తోందా? అన్నం పెట్టనా?' అని అడిగింది సౌమ్య. 'సరే' అన్నాడు రుద్రాంశ్. 'వెళ్లి కాళ్ళు, చేతులు కడుక్కొని రా' అని చెప్పి, పంపించి వేడి వేడి పప్పన్నంలో, కమ్మని నెయ్యి కలిపి తెచ్చింది సౌమ్య.

'కథ చెప్తేనే నేను అన్నం తింటా!' అని పేచీ పెట్టాడు రుద్రాంశ్. 'నావల్ల కాదు. నేను చెప్పలేను' అంది సౌమ్య. అది విన్న మునిమామ్మ గారు 'కథలు చెప్పను అనడం సరికాదు. పిల్లలకు కథలు చెప్పడం వల్ల ఎన్నో లాభాలున్నాయి. మనం కథలు చెప్పేటప్పుడు పిల్లల ధ్యాసంతా కేవలం ఆ కథల పైనే ఉంచుతారు కాబట్టి రోజూ కథలు వినడం వల్ల పిల్లల్లో ఏకాగ్రత పెరుగుతుంది. కొత్త పదాలు నేర్చుకుంటారు. ఊహాశక్తి, సృజనాత్మకత మెరుగుపడతాయి. లోకజ్ఞానం తెలుస్తుంది. అందుకే పిల్లలు కథలంటే చెవి కోసుకుంటారు' అని చెప్పారు.

ఆ మాట విన్న సౌమ్య వెంటనే, 'వాడు చెవి కోసుకోలేదు అమ్మమ్మ గారు' అంది అమాయకంగా. అప్పుడు మునిమామ్మగారు ప్రేమగా నవ్వుతూ, 'అది అచ్చ తెలుగు జాతీయం అమ్మా. 'చెవి కోసుకుంటారు' అంటే చాలా ఇష్టపడతారు లేదా ఆసక్తిగా వింటారు' అని అర్థం. వీడికి కథలంటే ఇష్టం, నాకు పాత పాటలంటే ఎంతో ఇష్టం' అని చెప్పారు మునిమామ్మ. 'అర్థమయ్యింది అమ్మమ్మగారు' అంది సౌమ్య. 'నేను సంగీతమంటే చెవికోసుకుంటాను' అన్నాడు అక్కడే ఉన్న సౌమ్య భర్త రత్నాకర్ నవ్వుతూ.

- కాశీ విశ్వనాథం పట్రాయుడు, 94945 24445.

బొమ్మ గీయండి

లెక్క చేయండి

పిల్లలూ, ఇక్కడ ఉన్న బొమ్మలను అంకెలుగా గణించి సమాధానాలు ఇచ్చాం. క్లూ ఆధారంగా చివరి వరుస సమాధానం మీరు రాబట్టండి.



నేను గీసిన బొమ్మ

కె.వ్యోమకేశి 9వ తరగతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, విస్సన్నపేట, విస్సన్నపేట మండలం, ఎన్టీఆర్ జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

విజ్ఞానదాయకం
కొత్త ప్రదేశాల వీక్షణం

దసరా సెలవులు మొదలయ్యాయి. కొంతమంది పట్టణాల నుంచి సొంత ఊళ్ళకు వెళుతూ, మరికొంతమంది గ్రామాల నుంచి పట్టణాలకు వెళుతూ కొత్త ప్రదేశాలు చూడటానికి ప్రణాళిక వేసుకుంటున్నారు. బడ్జెట్‌ని బట్టి, ఆసక్తులను బట్టి టూరును ప్లాన్ చేసే చాలా ప్యాకేజీలను వివిధ సంస్థలు పరిచయం చేస్తున్నాయి. చాలా పర్యాటక క్షేత్రాలు సందర్శకులతో కళకళలాడుతున్నాయి. పర్యటనలు కొత్త అనుభవాన్ని ఇస్తాయి. ఆనందాన్ని, విజ్ఞానాన్ని అందిస్తాయి.

మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని అర్థం చేసుకోవాలంటే ఆయా ప్రదేశాలను ఒక్కసారైనా కుటుంబ సమేతంగా చూసి ఆస్వాదిస్తే.. అందులో కలిగే ఆనందం జీవితాంతం గుర్తుండిపోయే తీపి జ్ఞాపకంగా నిలిచిపోతుందనడంలో సందేహం లేదు. దేశమంతా ప్రస్తుతం దసరా సందడి నెలకొంది. పిల్లలంతా సెలవుల్లో సరదాగా గడపాలని అనుకుంటున్నారు. పెద్దలకు కూడా కాస్త తీరుబాటు చేసుకుంటే ఇంకేముంది. అంతా సరదానే. ఉద్యోగాలు, వృత్తి, వ్యాపారాల్లో మునిగి తేలుతున్నా పిల్లల కోసం కాస్త తీరుబాటు చేసుకుంటే ఎంచక్కా విహారయాత్రలకు వెళ్లొచ్చు. ప్రయాణాన్ని సులభతరం చేస్తూ కోరుకున్న సేవల్ని అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పర్యాటక శాఖలు, కొన్ని ప్రయివేటు సంస్థలు కొన్ని ప్యాకేజీలు అమలు చేస్తున్నాయి. మన బడ్జెట్, చూడాలనుకున్న ప్రాంతాన్ని బట్టి ప్యాకేజీని ఎంచుకోవాలి అంతే. ప్రయాణం దగ్గర నుంచి వసతి, బస, భోజనం, వాహన సదుపాయం ఇలా అన్ని సేవలు అందించే సంస్థలు సైతం ఉన్నాయి. ఇలా ముందస్తుగానే అన్ని విషయాలు తెలుసుకుని ప్రణాళికా బద్ధంగా రాకపోకలు, వసతులు, ప్రయాణాలు అన్ని ఏర్పాట్లు సమయానుకూలంగా చేసుకుంటే ట్రిప్‌ను ఓ మధుర జ్ఞాపకంగా మారుస్తాయి. ఒకప్పటితో పోలిస్తే ఇప్పుడు ఈ ప్యాకేజీలన్నీ పర్యాటకుల అభిరుచినీ, ఆసక్తినీ పరిగణించి ఆ ప్రకారం కోరుకున్నట్లుగా అందుబాటులోకి వచ్చాయి.



నవ దంపతులకు హనీమూన్ ప్యాకేజీ, కుటుంబ సభ్యులతో కలిసి వెళ్తుంటే ఫ్యామిలీ ప్యాకేజీ, పర్యాటక, చారిత్రక, ఆధ్యాత్మిక ప్రదేశాల యాత్రలకు వెళ్లేవారికి డివోషనల్ ప్యాకేజీ అలా వచ్చినవే. ఇంకా ట్రెక్కింగ్, వైల్డ్‌లైఫ్ సఫారీ, నేచర్‌వాక్స్ వంటివాటిని ఇష్టపడే సాహసికులకు అడ్వెంచర్ టూర్ ప్యాకేజీలూ, బీచ్ ప్రాంతాలను కోరుకునేవారికి బీచ్ ప్యాకేజీలూ, సోలో ట్రిప్స్.ఇలా చెప్పుకుంటూ పోతే ఈ జాబితాలో చాలానే ఉన్నాయి.

కొన్ని సేవల గురించి తెలుసుకుందాం..

ఇండియన్ రైల్వే టూరిజం కార్పొరేషన్ (ఐఆర్‌సిటిసి) సౌకర్యంగా ఉంటుంది, పిల్లల నుంచీ పెద్దల వరకూ అందరికీ నచ్చుతుంది. కానీ ఆ తరువాత ఉండాల్సిన హోటల్, చూడాల్సిన ప్రాంతాలను ప్లాన్ చేసుకోవడమే పెద్ద పని అనుకునేవారికి 'ఐఆర్‌సీటీసీ' ప్రత్యేక టూరిజం ప్యాకేజీలను తీసుకొచ్చింది. ఐదు రాత్రులు - ఆరు పగళ్లు చొప్పున ఉంటాయి. ఇవేకాకుండా కొన్ని ప్రత్యేక రోజుల్లోనూ ప్రారంభించి 15 నుంచి 20 వరకూ కొనసాగే ట్రిప్స్ కూడా ఉన్నాయి. ఈ ప్యాకేజీల్లో పర్యాటక, చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాంతాలతో పాటుగా హిల్‌స్టేషన్లు, అడ్వెంచర్లు, వైల్డ్‌లైఫ్, ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇచ్చేవారికోసం వెల్‌నెస్...ఇలా కోరుకున్నట్లుగా ఉంటాయి. ఇవి కాకుండా కేరళ, గోవా, తమిళనాడు, కర్ణాటక అంటూ ఒక్క ప్రాంతాన్ని మాత్రమే చూడాలనుకునేవారికీ ప్యాకేజీలున్నాయి. అంటే... అన్నిచోట్లకూ రైల్లోనే తిప్పుతారేమో అనే సందేహం అక్కర్లేదు. కొంతదూరం రైలు, అవసరాన్ని బట్టి బస్సులు, కార్లు... ఆ తరువాత ఉండేందుకు హోటళ్లు, భోజన ఏర్పాట్లు... ఇలా అన్ని రకాల బుకింగ్‌లనూ ఐఆర్‌సీటీసీనే చూసుకుంటుంది. 'మేక్ మై ట్రిప్' కూడా ఫ్లైట్, రైలు, బస్సు, కారు బుకింగ్‌లతో పాటుగా వివిధ ప్రాంతాల్లో హోమ్‌స్టేలు, హాలిడే ప్యాకేజీలు.. వంటి సేవలెన్నింటినో అందిస్తుంది. ఇక, 'యాత్రా.కామ్', 'థామస్ కుక్ ఇండియా', 'ఎస్‌ఓటీసీ', 'టూర్ రాడార్', 'ట్రావెల్ ట్రయాంగిల్'... ఇలా ఎన్నో సంస్థల నుంచి కోరుకున్న ప్యాకేజీలను ఎంచుకోవచ్చు.

ఉచిత బస్సు ప్రయాణంతో పెరిగిన రద్దీ

ఆంధ్ర, తెలంగాణా, కర్నాటక రాష్ట్రాల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ఉంది. మంచి సర్వీసులు కూడా ఉండటంతో కుటుంబాలతోపాటుగా పర్యాటక ప్రదేశాలకు వెళ్లటానికి మహిళా ప్రయాణీకులు సైతం కాస్త ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. ఆంధ్రాలో ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు వర్తిస్తోంది. అప్పటి నుంచి ప్రతిరోజూ బస్సులన్నీ రద్దీగానే కన్పిస్తున్నాయి. అప్పటివరకూ కొన్ని ప్రయివేటు బస్సు ట్రావెల్ సంస్థలు షిర్డీ, తిరుపతి, శ్రీశైలం, అరకు అంటూ యాత్రికుల కోసం నాలుగైదు రోజుల టూర్లు ఏర్పాట్లు చేసేవి. టూరిజం బస్సులు కూడా కొన్ని నడుస్తున్నాయి. ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల రోడ్డు రవాణా సంస్థలూ అలాంటి ప్యాకేజీలను తీసుకొచ్చాయి. ఈ ప్యాకేజీల్లో వేములవాడ, కొండగట్టు, యాదగిరిగుట్ట, కాళేశ్వరం వంటి ఆలయాలతోపాటు హైదరాబాద్ సిటీటూర్లూ ఉంటాయి. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో తిరుమల, భద్రాచలం, అన్నవరం, ఒంటిమిట్ట, తదితర ప్రముఖ ఆలయాలతోపాటు అరకు, పాపికొండలు, హార్సిలీహిల్స్, భవానీ ఐలాండ్, హోప్ ఐలాండ్, కొండవీటి బురుజు, కొండవీటి కోట, కొండపల్లి ఖిల్లా, హంసలదీవి వంటివెన్నో చూడొచ్చు.

జాగ్రత్తలు పాటించాలి

- కొత్త ప్రదేశాలకు వెళ్లినప్పుడు పిల్లలు దూరంగా వెళ్లకుండా చూసుకోవాలి
- రద్దీ వాతావరణంలో వృద్ధులను జాగ్రత్తగా గమనిస్తుండాలి
- వెళ్లే వాహనాలు కండిషన్‌లో ఉన్నాయో లేదో చూసుకోవాలి
- సరిపడా మంచినీరు, ఆహార పదార్థాలను తీసుకెళ్లాలి.
- ప్రయాణంలో నిదానంగా వెళ్లటం మంచిది
- వెళ్లిన ప్రదేశానికే పరిమితమైతేనే మంచిది
- మరీ దూరంగా వెళ్తే ప్రమాదాలకు గురయ్యే ప్రమాదం ఉంది

యాత్రికులకు ఆకర్షించేలా ప్రత్యేక ప్యాకేజీలు

రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలన్నింటినీ అభివృద్ధి చేయటం పర్యాటక రంగాన్ని మరింత బలోపేతం చేస్తాం. ప్రత్యేక ప్యాకేజీల ద్వారా యాత్రికులకు వసతులు అందుబాటులో ఉండేలా చూస్తాం. రాష్ట్రానికి వచ్చే పర్యాటకులు 'ఏపీ హ్యాపీ' అనుకునేలా అన్ని సదుపాయాలు ఉండేలా కృషిచేస్తున్నాం. విశాఖ, అమరావతి, తిరుపతి శిల్పారామాల్లో నిరంతర, రాష్ట్ర, జిల్లా, ప్రాంతీయ స్థాయిల్లో కల్చరల్ ఈవెంట్స్‌కు ప్రాధాన్యత ఇస్తున్నాం. గండికోట, కడప దర్గా, ఒంటిమిట్ట రామాలయం, సోమశిల ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నాం. తిరుపతి, విశాఖలో జూ పార్కులు, విశాఖ, రాజమండ్రి, అమరావతి, శ్రీశైలం, తిరుపతిని పర్యాటకంలో యాంకర్ హబ్‌లుగానూ, కోనసీమలో హౌస్‌బోట్స్ ప్రవేశపెట్టడంతో పాటు విశాఖ బీచ్‌ను మరింత అభివృద్ధి చేస్తాం. గండికోట, సూర్యలంక, లంబసింగిని టెంట్ సిటీలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మంత్రి కందుల దుర్గేష్ ఉన్నారు.

- నూకసాని బాలాజీ యాదవ్, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్

మట్టి రేసింగ్‌తో జాకీ

'వినూత్నమైన కథతో తెరకెక్కుతున్న 'జాకీ' చిత్రంలో గోట్స్ ఫైట్ ఆసక్తికరంగా ఉంటాయి. మధురైలో సాంప్రదాయంగా కొనసాగుతున్న ఈ గోట్‌ఫైట్ చుట్టూ అల్లుకున్న కథతో దీన్ని తెరకెక్కించాం. కేవలం ఫైట్స్ మాత్రమే కాదు. అద్భుతమైన భావోద్వేగాలతో ప్రేక్షకులను కట్టిపడేసేలా ఈ సినిమా ఉంటుంది. రియల్ లోకేషన్స్‌లో చిత్రీకరించడమే కాకుండా 2022 నుంచి అక్కడి సంస్కృతీ సాంప్రదాయాలను అర్థం చేసుకోవడానికి అదే ప్రాంతంలో ఉన్నాను. సహజ సిద్ధంగా చిత్రీకరించేందుకు అక్కడి ప్రజలతో మమేకమై, ప్రతీదీ తెలుసుకొని జాగ్రత్తగా షఉట్ చేశాం' అని దర్శకుడు ప్రగభల్ చెప్పారు.

యువన్‌కృష్ణ, రిధాన్ కృష్ణన్, అమ్ము అభిరామి, మధుసూధనరావు తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి రచన-దర్శకత్వం డాక్టర్ ప్రగభల్, నిర్మాత ప్రేమ కృష్ణదాస్, సి.దేవదాస్, సినిమాటోగ్రఫీ ఉదయకుమార్, సంగీతం సక్తి బాలాజీ, ఆర్ట్ డైరెక్షన్ సి.ఉదయకుమార్, సౌండ్ రాజా కృష్ణన్, ఫైట్ మాస్టర్ జాకీ ప్రభు. భారతీయ సినిమాలో తొలిసారిగా మట్టి రేసింగ్ నేపథ్యంలో రూపొందిన 'మడ్డీ' చిత్రం ఘన విజయం సాధించింది. అదే విజయోత్సాహంతో మరింత ఆసక్తికరమైన కథాంశంతో, ప్రేక్షకులకు థ్రిల్‌ను పంచడానికి డాక్టర్ ప్రగభల్ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'జాకీ'. పీకే7 స్టూడియోస్ సమర్పణలో డైరెక్టర్ ప్రగభల్ తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా చిత్రమిది. ఈ మూవీకి సంబంధించిన ఫస్ట్‌లుక్ ఆసక్తికరంగా ఉంది.

ఆకట్టుకునేలా 'అనగనగా ఒక రాజు' ప్రోమో

జాతిరత్నాలు ఫేమ్ నవీన్ పోలిశెట్టి తాజాగా నటిస్తోన్న చిత్రం 'అనగనగా ఒక రాజు'. మీనాక్షి చౌదరి కథానాయిక. వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో ఈ సినిమా నిలవనుంది. మారి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా టీజర్ ఇప్పటికే విడుదలయ్యింది. విడుదలకు మూడు నెలల సమయంపైగా ఉన్నా మేకర్స్ ముందుగానే ప్రమోషన్స్ ప్రారంభించారు. ఈ నేపథ్యంలోనే సంక్రాంతి ప్రోమోను రిలీజ్ చేశారు. ఇందులో కథానాయకుడు, కథానాయికల మధ్య చాలా సరదాగా నవ్వులు పండించారు. సినిమా ప్రమోషన్‌లో 24 క్యారెట్స్ గోల్డ్ అంటూ ఫన్నీగా ప్రోమోలో చూపించారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ మూవీకి మిక్కీ జె మేయర్ సంగీతమందిస్తున్నారు.

బాలకృష్ణ బహిరంగ క్షమాపణ చెప్పాలి

'ఏపి అసెంబ్లీ సాక్షిగా మెగాస్టార్ చిరంజీవిని ఉద్దేశించి వ్యంగ్యంగా మాట్లాడిన నందమూరి బాలకృష్ణ వెంటనే బహిరంగంగా క్షమాపణ చెప్పాలి. తనను తాను అతీత శక్తిగా భావించుకుంటూ నందమూరి బాలకృష్ణ మెగా కుటుంబంపై గతంలో కూడా అనేక సార్లు అవమానకరంగా మాట్లాడారు. వివాదాలకు దూరంగా ఉండే చిరంజీవి ఎప్పుడూ వాటిపై స్పందించ లేదు. అభిమానులుగా మేము కూడా ఆయన మనసెరిగి సంయమనం పాటించాం. బాలకృష్ణ కుటుంబం తీవ్ర వేధింపులకు గురై, జైలు పాలైనప్పుడు అండగా నిలుచుందీ, ఆయన కుటుంబం అధికారంలోకి రావడానికి అహర్నిశలూ కృషి చేసింది మెగా కుటుంబమే. ఆ విజ్ఞత మరిచి, అధికార మదం తలకెక్కించుకున్న బాలకృష్ణ చట్టసభల్లో సైతం చిరంజీవి ప్రతిష్టను దిగజార్చేవిధంగా మాట్లాడేందుకు తెగించారు' అని అఖిల భారత చిరంజీవి యువత అధ్యక్షుడు రవణం స్వామి నాయుడు ఒక ప్రకటనలో విమర్శించారు.

దర్శకుడు వీర శంకర్‌కు సత్కారం

ప్రముఖ సినీ రచయిత, నిర్మాత, దర్శకుడు వీరశంకర్ అమరావతిలోని రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ కార్యాలయానికి వచ్చారు. పలువురు సినీ ప్రముఖులను వీరశంకర్ కలిసి మాట్లాడారు. హిందీ ప్రచారసభ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎస్..గైబువల్లి, ఎపి సొసైటీ ఫర్ సోషల్ ఆడిట్ అకౌంట్‌బిలిటి, ట్రాన్స్‌పెరెన్సీ మేనేజింగ్ డైరక్టర్ జి.శ్రీకాంత్, ఎడుక్‌లో వ్యవస్థాపక సిఇఒ శ్రీనివాస ముద్దలాపురం, హిందీ ప్రతినిధులు శివ, ఇంతియాజ్‌లు కలిసి అభినందించారు. తెలుగు సినిమాలన్నీ హిందీలో డబ్బింగ్ చేయించటం ద్వారా దక్షిణాదితోపాటుగా బాలీవుడ్ సినిమాల బరిలో నిలిచే అవకాశం ఉందనీ, ఇక్కడి కళాకారులకు మరిన్ని సినీరంగంలో అవకాశాలు వస్తాయని ప్రతినిధులు వివరించారు. ఆ దిశగా కృషి చేస్తామని వీరశంకర్ తెలిపారు.

సమాజానికి మంచి సందేశం : వినయ్‌తేజ్

"సమాజంలో అందరూ సమానమే. ఒకరు ఎక్కువ కాదు. మరొకరు తక్కువా కాదు. మనిషితత్వం, మానవీయ విలువలు, మనిషిని మనిషిగా గుర్తించే స్వభావం ప్రతి ఒక్కరిలోనూ ఉండాలి. అలా లేకపోతే జంతువులకు, మనషులకు మధ్య తేడా ఉండదు. సమాజంలోని అంతరాలకు అద్దంపట్టేలా మా 'చౌదరి గారి అమ్మాయి' సినిమా ఉంటుంది. ఖచ్చితంగా సమాజానికి మంచి సందేశం ఇచ్చే సినిమా ఉంటుందని నమ్ముతున్నాం' అని కథా నాయకుడు వినయ్‌తేజ్ అన్నారు. ఎల్లో టకోమా ప్రొడక్షన్ బ్యానర్‌లో ఎడ్‌కాన్ ప్లస్ సంస్థ నిర్మించిన సినిమా 'చౌదరి గారి అమ్మాయి'. రిషిత కథానాయిక. సిద్ధార్థ వర్మ కాకాని దర్శకత్వంలో తెరకెక్కింది. ప్రీపొడక్షన్‌లో ఈ సినిమా పనులు కొనసాగుతున్నాయి.

ఆ చేదు జ్ఞాపకాలు చెరిపేస్తాం

- **ట్రోఫీ ఆవిష్కరణలో టీమిండియా కెప్టెన్ హర్మన్**
- **30నుంచి ఐసిసి మహిళల వన్డే ప్రపంచకప్**

బెంగళూరు: టీమిండియా మహిళలకు అందని ద్రాక్షలా ఉన్న ఐసిసి మహిళల వన్డే ప్రపంచకప్ కలను నెరవేరుస్తామని, పాత జ్ఞాపకాలను చెరిపేస్తామని కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ తెలిపారు. బెంగళూరులో ట్రోఫీ ఆవిష్కరణ సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హర్మన్‌ప్రీత్ కౌర్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. టైటిల్ ఫేవరేట్ జట్లలో టీమిండియా ఒకటని, ట్రోఫీ సాధించాలంటే ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, న్యూజిలాండ్‌ల నుంచి గట్టి పోటీ ఎదురుకానుందన్నారు. ఆస్ట్రేలియా మహిళలతో తాజాగా జరిగిన వన్డే సిరీస్‌లో వైస్ కెప్టెన్ స్మృతి మంధాన సెంచరీలతో రాణించడం శుభ పరిణామమని, అదే ఫామ్‌ను ఐసిసి టోర్నీలోనూ కొనసాగిస్తే టైటిల్‌ను చేజిక్కించుకోవడం ఖాయమని పేర్కొన్నారు. వన్డే ప్రపంచకప్‌కు ముందు ఆసీస్ మహిళలపై మంధాన 125, 117, 58పరుగులతో రాణించిన విషయాన్ని కెప్టెన్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. స్వదేశంలో ఐసిసి మెగా టోర్నీ జరగనుండడంతో తమపై తీవ్ర ఒత్తిడి ఉన్నమాట వాస్తవమేనని, అయినా ట్రోఫీ సాధించేందుకు చివరి వరకు పోరాడతామని పేర్కొంది. 2017లో టీమిండియా మహిళలజట్టు ఫైనల్‌కు చేరి ఇంగ్లండ్ చేతిలో అనూహ్యంగా ఓటమిపాలైన సంగతి తెలిసిందే.

ప్రపంచకప్ ట్రోఫీ ఆవిష్కరణ..

వన్డేప్రపంచకప్ ట్రోఫీని ఐసిసి ఆవిష్కరించింది. ఈ టోర్నీలో ఆడే 8జట్ల కెప్టెన్లు, ట్రోఫీతో ఐసిసి శుక్రవారం ప్రి షూట్‌ను ఏర్పాటు చేసింది. పాకిస్తాన్ ఆడే మ్యాచ్‌లన్నీ కొలంబోలో జరుగుతున్న క్రమంలో నలుగురు కెప్టెన్లు కొలంబో నుంచి ఆన్‌లైన్‌లో పాల్గొనగా.. మిగిలిన జట్ల కెప్టెన్లు, ట్రోఫీ ఆవిష్కరణ బెంగళూరులో అట్టహాసంగా నిర్వహించింది.

టీమిండియా సూపర్ గెలుపు

- **నిస్సంక సెంచరీ వృధా**
- **శ్రీలంకపై ఐదు వికెట్ల తేడాతో విజయం**
- **29న ఫైనల్లో భారత్ × పాకిస్తాన్ ఢీ**

దుబాయ్: ఆసియా కప్ క్రికెట్ టోర్నీ ఒక మ్యాచ్ సూపర్ ఓవర్‌కు దారితీసింది. భారత్-శ్రీలంక జట్ల మధ్య జరిగిన చివరి సూపర్-4 మ్యాచ్‌లో ఇరుజట్లు 20 ఓవర్లు ముగిసేసరికి 202 పరుగులకే పరిమితమయ్యాయి. దీంతో మ్యాచ్ టై అయ్యింది. సూపర్ ఓవర్‌లో శ్రీలంక 2 పరుగులకే రెండు వికెట్లు కోల్పోగా.. టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ తొలి బంతికే 3పరుగులు చేసి మ్యాచ్‌ను గెలిపించాడు.

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు అభిషేక్ శర్మ మరోసారి అదిరే ఆరంభాన్నిచ్చాడు. శ్రీలంకతో శుక్రవారం జరిగిన చివరి సూపర్-4 మ్యాచ్‌లో అభిషేక్ కేవలం 31బంతుల్లోనే 8ఫోర్లు, 2సిక్సర్లతో 61పరుగులతో మెరిసాడు. తిలక్ వర్మ(49నాటౌట్), సంజు శాంసన్(39) కూడా బ్యాటింగ్‌లో రాణించడంతో భారతజట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 202 పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు శుభారంభం దక్కలేదు. వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్(4) నిరాశపరిచాడు. దీంతో 15పరుగుల వద్ద టీమిండియా తొలి వికెట్‌ను కోల్పోయింది. ఆ తర్వాత సూర్యకుమార్(12) నిరాశపరిచినా.. అభిషేక్ ధనా ధన్ బ్యాటింగ్‌తో అలరించాడు. వీరిద్దరికి తోడు సంజు, తిలక్ వర్మ కూడా చెలరేగి బ్యాటింగ్ చేశారు. దీంతో శ్రీలంకతో జరిగిన నామమాత్రపు లీగ్ మ్యాచ్‌లో భారతజట్టు 202 పరుగుల భారీస్కోర్ చేసింది. శ్రీలంక బౌలర్లు తీక్షణ, ఛమీర, హసరంగ, శనక, అసలంకకు ఒక్కో వికెట్ దక్కాయి. భారీ ఛేదనలో శ్రీలంక ఓపెనర్ నిస్సంక(107) సెంచరీకి తోడు కుశాల్ పెరీరా(58) అర్ధసెంచరీలతో రాణించారు. చివర్లో శనక(22నాటౌట్) ధాటిగా ఆడి మ్యాచ్‌ను టై చేశాడు. భారత బౌలర్లు హార్దిక్, అర్ష్‌దీప్, హర్షిత్, కుల్దీప్, వరుణ్ చక్రవర్తికి ఒక్కో వికెట్ దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ నిస్సంకకు లభించగా.. ఆదివారం భారత్-పాకిస్తాన్ జట్ల మధ్య 41ఏళ్ల తర్వాత మరో ఐసిసి టోర్నీ ఫైనల్ జరగనుంది.

బుమ్రా, దూబేకు విశ్రాంతి

ఆసియా కప్ ఫైనల్ చేరిన భారత జట్టు శ్రీలంకతో జరుగుతున్న నామమాత్రమైన మ్యాచ్‌లో రెండు ప్రయోగాలకు తెరలేపింది. స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాతోపాటు, ఆల్‌రౌండర్ దూబేలకు విశ్రాంతినిచ్చింది. వారి స్థానంలో అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రానాలను తీసుకున్నట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. గత మ్యాచ్‌లో పాక్, బంగ్లాపై పలు క్యాచ్‌లు నేలపాలు చేసిన భారత ఆటగాళ్లు ఈసారి ఫీల్డింగ్ పొరపాట్లపై దృష్టి సారించనున్నారు. ఈ ఫార్మాట్‌లో లంకపై భారత్‌దే ఆధిక్యం. ఇప్పటివరకూ ఇరుజట్లు 31సార్లు ముఖాముఖి తలపడగా.. టీమిండియా 22 మ్యాచుల్లో విజయాలను నమోదు చేసుకుంది.

స్కోర్‌బోర్డు...

ఇండియా ఇన్నింగ్స్: అభిషేక్ శర్మ (సి)కమిందు మెండీస్ (బి)అసలంక 61, శుభ్‌మన్ (సి అండ్ బి)తీక్షణ 4, సూర్యకుమార్ (ఎల్‌బి)హసరంగ 12, తిలక్ వర్మ (నాటౌట్) 49, సంజు శాంసన్ (సి)అసలంక (బి)శనక 39, హార్దిక్ పాండ్యా (సి అండ్ బి)ఛమీర 2, అక్షర్ (నాటౌట్) 21, అదనం 14. (20 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి) 202 పరుగులు. **వికెట్ల పతనం:** 1/15, 2/74, 3/92, 4/158చ 5/162 **బౌలింగ్:** తుషార 4-0-43-0, తీక్షణ 4-0-36-1, హసరంగ 4-0-40-1, హసరంగ 4-0-37-1, శనక 2-0-23-1, అసలంక 2-0-18-1.

శ్రీలంక ఇన్నింగ్స్: నిస్సంక (సి)వరుణ్ చక్రవర్తి (బి)హర్షిత్ రాణా 107, కుశాల్ మెండీస్ (సి)శుభ్‌మన్ (బి)హార్దిక్ 0, కుశాల్ పెరీరా (స్టంప్)సంజు (బి)వరుణ్ చక్రవర్తి 58, అసలకం (సి)గిల్ (బి)కుల్దీప్ 5, కమిందు మెండీస్ (సి)అక్షర్ (బి)అర్ష్‌దీప్ 3, దసున్ శనక (నాటౌట్) 22, లియనాగే (నాటౌట్) 2, అదనం 5. (20 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 202 పరుగులు. **వికెట్ల పతనం:** 1/7, 2/134, 3/157, 4/163, 5/191 **బౌలింగ్:** హార్దిక్ 1-0-7-1, అర్ష్‌దీప్ 4-0-46-1, హర్షిత్ రాణా 4-0-54-1, అక్షర్ పటేల్ 3-0-32-0, కుల్దీప్ 4-0-31-1, వరుణ్ చక్రవర్తి 4-0-31-1.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68